
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
4-12-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 304, పేజీలు : 10+4 వెల : 8.00



ఛత్తీస్‌గఢ్‌లో 76%కి చేరిన రిజర్వేషన్లు
మమత పార్టీ నేత ఇంట్లో పేలుడు.. ముగ్గురు మృతి
5లో



శనివారం సిఒఇ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం మంత్రి కెటిఆర్, డిజిపి తదితరులు

# సైబర్ నేరాలపై ఉక్కుపాదం

## సైబరాబాద్ కమీషనరేట్‌లో సిఒఇ సెంటర్ ప్రారంభించిన మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 3 ప్రభాతవార్త:** పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సైబర్ నేరాలు సైతం పెరుగుతున్నాయని, సైబర్ నేరాలను అరికట్టేందుకు ఎప్పటికప్పుడు కొత్త పద్ధతులను అవలంభించాల్సిన అవసరం ఏర్పడుతుందని ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కెటి.రామారావు అన్నారు. సైబరాబాద్ కమీషనరేట్ ఆవరణలో సైబరాబాద్ పోలీసులు, సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్(ఎస్‌సిఎస్‌సి)ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ పోలీస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సిఓఈ) ఫర్ సైబర్ సేఫ్టీని శనివారం హోంశాఖ మంత్రి మహమూద్ అలీతో కలిసి మంత్రి కెటిఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ సైబర్ నేరాలు కొత్త పుంతలు తొక్కుతూ కొత్త రంగాలకు విస్తరిస్తున్నాయన్నారు. తాజాగా జరిగిన మునుగోడు ఎన్నికల్లో జరిగిన విషయాలను గుర్తు చేశారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు గూగుల్ పే, ఫోన్ పేలను ఉపయోగించిన విషయాలను ప్రజలు ≫2

## ఎఫ్ఐఆర్, ఫిర్యాదు కాపీలు

# ఇస్తేనే 'వివరణ'


శనివారం హైదరాబాద్‌లో కార్యకర్తలతో కవిత

### సిబిఐకి ఎమ్మెల్సీ కవిత లేఖ

**ఆ రెండు డాక్యుమెంట్లు అందిన తరువాతే భేటీ తేదీలను ఖరారు చేయాలని సూచన**

**సిఎం కెసిఆర్, న్యాయ నిపుణులతో భేటీ అనంతరం కవిత కౌంటర్**

**లిక్కర్ స్కాంలో పెరిగిన రాజకీయ వేడి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్3:** తెలంగాణలో మరోసారి పొలిటికల్ హీట్ పెరిగింది. ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి ఢిల్లీ సిబిఐ అధికారులు సిఆర్‌పిసి 160 సెక్షన్ కింద తనకు పంపిన తాఖీదులపై టిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ, సిఎం కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత స్పందించారు. ఎమ్మెల్సీ కవిత సిబిఐ అధికారి అలోక్ కుమార్ సాహికి శనివారం కౌంటర్ లేఖరాశారు. ఇక ఆ లేఖలో సిబిఐకి కేంద్ర హోం శాఖ చేసిన ఫిర్యాదు కాపీతో పాటు ఎఫ్ఐఆర్ కాపీని తనకు అందించాలని కవిత కోరారు. వీటిని సాధ్యమైనంత త్వరగా తనకు ఇవ్వాలని, వాటికి సంబంధిత అనుబంధ కాపీలను కూడా అందించాలని కవిత లేఖలో స్పష్టం చేశారు. తన వివరణకు ముందే రెండు డాక్యుమెంట్లను ఇవ్వాలని లేఖ కోరారు. డాక్యుమెంట్లు ఇస్తే వేగంగా వివరణ ఇచ్చేందుకు వీలవుతుందని కవిత పేర్కొన్నారు. తాను కోరిన మేరకు డాక్యుమెంట్లు అందజేస్తే,ఆపై విచారణ తేదీ ఖరారు చేయవచ్చునని స్పష్టం చేశారు. అంతకు ముందు ఢిల్లీ లిక్కర్ స్కాంపై వివరణ ఇవ్వాలని సిబిఐ శుక్రవారం రాత్రి నోటీసులు జారీ చేసింది. ఢిల్లీలో నమోదుచేసిన ఆర్‌సి53(ఎ) 2022 కేసులో ≫2


2లో
మహబూబ్‌నగర్‌లో కెసిఆర్ సభకోసం ఏర్పాట్లు జరుగుతున్న దృశ్యం

## నేడు మహబూబ్‌నగర్ జిల్లాలో సిఎం కెసిఆర్

# పర్యటన

### కొత్త కలెక్టరేట్ ప్రారంభం



# '4 స్టార్' సిరిసిల్ల

## 'స్వచ్ఛ సర్వేక్షణ్'లో మళ్లీ టాప్

**హైదరాబాద్, డిసెంబరు 3 ప్రభాతవార్త:** ధృడ సంకల్పంతో అద్భుతాన్ని పరిష్కరించారంటూ సిరిసిల్లా జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులను ఐటి, మున్సిపల్ మంత్రి కెటిఆర్ అభినందించారు. స్వచ్ఛ్ సర్వేక్షణ్ గ్రామీణ్-2023 అవార్డుల్లో 4 స్టార్ కేటగిరిలలో రాజన్న ≫2


హెచ్‌సియు గేటు వద్ద శనివారం ఆందోళన చేస్తున్న విద్యార్థులు

## సెంట్రల్ వర్సిటీలో

# కీచక ప్రొఫెసర్


ప్రొఫెసర్ రవి రంజన్

**థాయ్‌లాండ్ విద్యార్థినిపై అత్యాచారయత్నం**

**అరెస్టు చేసిన గచ్చిబౌలి పోలీసులు**

**భగ్గుమన్న విద్యార్థులు.. ప్రొఫెసర్ సస్పెన్షన్**

**హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 3 ప్రభాతవార్త:** పవిత్రమైన గురువు స్థానంలో ఉన్న ఓ ప్రొఫెసర్ తన వద్ద చదువుకుంటున్న విదేశీ విద్యార్థిని మీద అత్యాచారానికి యత్నించాడు. పేరుకు మహిళా సాధికారత మీదఉపన్యాసాలు వల్లెవేసే సదరు ప్రొఫెసర్ చేష్టల్లో మాత్రం కీచకుడిగా మారాడు. హిందిపై అభిమానంతో థాయ్‌లాండ్ దేశం నుంచి వచ్చి నగరంలోని హెచ్‌సియులో చేరిన విద్యార్థిని మీద ఘాతుకానికి యత్నించాడు. హింది నేర్పిస్తానని, పుస్తకాలు ఇస్తానంటూ వర్సిటీకి దగ్గరలోనే ఉన్న తన ఇంటికి ≫2






మాజీ రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ జయంతి సందర్భంగా న్యూఢిల్లీలో శనివారం ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# వైకుంఠద్వార దర్శనం మహాలఘునే!

## జనవరి 2న వైకుంఠ ఏకాదశి, 3న ద్వాదశి

## ప్రొటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే టిక్కెట్లు

## పదిరోజులు రోజుకు 80వేలమంది భక్తులకు దర్శనం

**తిరుమల,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవైష్ణవాలయాలలో అత్యంత పవిత్రమైన, ప్రాధాన్యత ఉన్న వైకుంఠద్వారదర్శనానికి సంబంధించి కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజులు పాటు తెరచి భక్తులకు దర్శనాలు కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది. గోవిందుడు కొలువై ఉన్న ఆనందనిలయానికి ఆనుకునే ఉన్న వైకుంఠద్వారం మోక్షమార్గం 2023 జనవరి 1వతేదీ అర్ధరాత్రి దాటిన తరువాత ఆగమోక్తంగా తెరవనున్నారు. ప్రతి ఏడాది ధనుర్మాసంలో ఏకాదశి,ద్వాదశి ఘడియల్లో మాత్రమే వైకుంఠద్వారం తెరిచి భక్తులకు ముక్తిని కల్పించడం పరిపాటి. అయితే గత ఏడాదినుంచి పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలు చేయిస్తున్నారు. 2023 జనవరి 2వ తేదీ నుంచి 11వరకు పదిరోజులు వైకుంఠ ద్వారాలు తెరచి రోజుకు 80వేలమంది భక్తులకు దర్శనం చేయించాలని నిర్ణయించారు. ఇందులో సమయనిర్ధేశిత సర్వదర్శనం 50వేలు టిక్కెట్లు,300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు 25వేలు, వెనుకబడిన ప్రాంతాల భక్తులు, విఐపిలకు కలిపి మరో 5వేల టిక్కెట్లు జారీచేయనున్నారు. అన్ని రకాల ఆర్జితసేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు. తిరుమలలో భక్తులకు కల్పించే అన్ని రకాల దర్శనాలను రద్దుచేస్తారు.

ఆ పదిరోజులు ఆన్‌లైన్‌లో రోజుకు 2వేలు శ్రీవాణి టిక్కెట్లు విడుదల చేస్తారు. శ్రీవాణి దాతలతో సహా అందరికీ ఆ పదిరోజులు మహాలఘుదర్శనంలోనే స్వామివారిని వీక్షించేలా చూడనున్నారు. ఉదయం 5గంటలనుంచే వైకుంఠద్వార దర్శనం కల్పిస్తారు. 2023 జనవరినెల ఆన్‌లైన్ 300 రూపాయలు కోటాలోనే వైకుంఠద్వార దర్శన పదిరోజులు టిక్కెట్లు జారీచేయనున్నారు. తిరుమల స్థానికుల కోసం ప్రత్యేకంగా కేటాయించిన కౌంటర్‌తోబాటు తిరుపతిలోని తొమ్మిదికేంద్రాల్లో రోజుకు 50వేల ఎస్ఎస్‌డి టోకెన్లు జారీచేస్తారు. ఆధార్‌కార్డు తప్పనిసరిగా చూపి ఈ టోకెన్లు పొందాల్సి ఉంది. వైకుంఠ ఏకాదశిరోజు ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేను దర్శన టిక్కెట్లు టిటిడి కేటాయించనుంది. సిఫార్సులేఖలు స్వీకరించరు. ఆంగ్ల నూతన సంవత్సరం, వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా డిసెంబర్ 29వతేదీ నుండి జనవరి 3వరకు వసతికి ముందస్తు బుకింగ్ రద్దుచేశారు. జనవరి 2వతేదీ వైకుంఠ ఏకాదశిన తిరుమలలో ఉదయం స్వర్ణరథం ఊరేగింపు ఉంటుంది. 3వతేదీ స్వామివారి పుష్కరిణిలో చక్రస్నానమహోత్సవం నిర్వహిస్తారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాలలో భక్తులకు దర్శనాలు, సౌకర్యాలు, మిగిలిన ఎనిమిదిరోజుల్లో వైకుంఠద్వార దర్శనాలపై శనివారం సాయంత్రం టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ,జెఇఓలు సదాబార్గవి, వీరబ్రహ్మం, టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వరరెడ్డి, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్‌లతో సమీక్షించారు.

# నేడు మహబూబ్‌నగర్ జిల్లాలో సిఎం కెసిఆర్ పర్యటన

## కొత్త కలెక్టరేట్ ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్3:** టిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదివారంనాడు మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటించనున్నారు. నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయాన్ని సిఎం కెసిఆర్ ప్రారంభించనున్నారు. కొత్త కలెక్టరేట్ ప్రారంభోత్సవంతో పాటు పాత కలెక్టరేట్ స్థానంలో నిర్మించనున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి సిఎం కెసిఆర్ శంకుస్థాపన చేస్తారు. ఒక్క ఏడాదిలో పనులు పూర్తి చేసి,ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. బస్టాండ్ సమీపంలో నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. మినీ ట్యాంక్‌బండ్ వద్ద వివిధ అభివద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో సిఎం కెసిఆర్ పాల్గొని ప్రసంగించనున్నారు.

# '4 స్టార్' సిరిసిల్ల

>> సిరిసిల్లా జిల్లాకు దేశంలోనే మొట్టమొదటి స్థానం రావడంపై మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. గతాన్ని మార్చుకుని ఘనమైన వర్తమానాన్ని సొంత చేసుకుంటున్న సిరిసిల్ల గడ్డ విజయపరంపరంలో తాజా అవార్డులు కూడా చేరాయని కెటిఆర్ చెప్పారు. ఈ గెలుపుకు కారణమైన సిరిసిల్లా జిల్లా ప్రజాప్రతినిధులు, కలెక్టర్ జిల్లా అధికారులు, సర్పంచ్, వార్డు మెంబర్లు, క్షేత్రస్థాయిలో పనిచేసే పంచాయతీ సెక్రటరీతో పాటు ప్రతి ఒక్కరికి మంత్రి దన్యవాదాలు తెలిపారు. అధికారుల, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, చిత్తశుద్ధితో పనిచేయడంతోనే దేశ వ్యాప్తంగా సిరిసిల్లా ప్రమఖంగా వనిపిస్తుందన్నారు. సిఎం కెసిఆర్ మార్గనిర్దేశనంలో సిరిసిల్లా రాత మార్చే యజ్ఞంలో పనిచేస్తున్న వారందరికి ఈ అవార్డు అంకితమన్నారు. ఇదే స్ఫూర్తితో రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు మరింత కృషి చేయన్నారు. అవార్డులపై సిరిసిల్లా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, సంబంధిత అధికారులను అభినందిస్తూ మంత్రి ట్వీట్ చేశారు. మీ నింతరం మార్గదర్శనం, సహకారం వల్లే సాధ్యమైందన్నారు.

# సెంట్రల్ వర్సిటీలో కీచక ప్రొఫెసర్

>> తీసుకువెళ్లిన ప్రొఫెసర్ రవి రంజన్ కూల్‌డ్రింక్‌లో మద్యం కలిపి అత్యాచారానికి యత్నించాడు. వెంటనే విద్యార్థిని అప్రమత్తం కావడం, గచ్చిబౌలి పోలీసులకు పిర్యాదు చేయడంతో సదరు ప్రొఫెసర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు ఈ ఘటనపై విద్యార్థి లోకం భగ్గుమనడంతో వర్సిటీ యాజమాన్యం కీచక ప్రొఫెసర్‌ను సస్పెండ్ చేసింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

థాయ్‌లాండ్ దేశానికి చెందిన విద్యార్థిని (25) హిందీ నేర్చుకునేందుకు భారత్‌కు వచ్చింది. నగరంలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో గత 25 రోజుల క్రితమే ఎంఎ హిందీ విభాగంలో చేరి వర్సిటీలోని ఇంటర్నేషనల్ స్టడీస్ హాస్టల్‌లో ఉంటుంది. సదరు విద్యార్థినికి ఇంగ్లీష్, హిందీ రాకపోవడంతో అదే డిపార్టుమెంటులో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ప్రొఫెసర్ రవి రంజన్ ఆమె మీద కన్నేశాడు. శుక్రవారం తరగతులు ముగినిన తరువాత సాయంత్రం 4 గంటల ప్రాంతంలో హిందీ నేర్పిస్తానని, పుస్తకాలు ఇస్తానని మాయమాటలు చెప్పి బాధిత విద్యార్థినిని సదరు ప్రొఫెసర్ తన కారులో వర్సిటీకి సమీపంలోని మజీద్‌బండలో ఉన్న తన ఫ్లాట్‌కు తీసుకువెళ్లాడు. ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో విద్యార్థిని పాఠాలు చెప్పే క్రమంలో మద్యం కలిపిన కూల్‌డ్రింక్‌ను అందించాడు. అనంతరం బాధితురాలి మీద ప్రొఫెసర్ రవి రంజన్ అత్యాచారానికి యత్నించాడు.

**థాయ్‌లాండ్ ప్రొఫెసర్‌కు ఫోన్...**

ప్రొఫెసర్ రవిరంజన్ చర్యలను ప్రతిఘటించిన బాధిత విద్యార్థిని వెంటనే విషయాన్ని థాయ్‌లాండ్‌లో తెలిసిన ప్రొఫెసర్‌కు చెప్పింది. రవిరంజన్ అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని, అత్యాచారానికి యత్నించాడని చెప్పడంతో థాయ్‌లాండ్ ప్రొఫెసర్ వెంటనే రవిరంజన్‌కు ఫోన్ చేసి వెంటనే విద్యార్థినిని వదిలేయాలని హెచ్చరించాడు. దీంతో రాత్రి 9 గంటల సమయంలో ప్రొఫెసర్ రవిరంజన్ సదరు విద్యార్థినిని వర్సిటీకి తీసుకువచ్చి హాస్టల్ సమీపంలో వదిలివెళ్లాడు. బాధిత విద్యార్థిని ఈ విషయాన్ని తోటి విద్యార్థులకు చెప్పడంతో వారు ఆమెను వర్సిటీ హెల్త్‌సెంటర్‌లో చేర్పించారు. విషయం తెలుసుకున్న ఇతర ప్రొఫెసర్లు బాధిత విద్యార్థినితో మాట్లాడేందుకు ప్రయత్నించగా, భాషా సమస్య వచ్చింది. దీంతో మరోసారి థాయ్‌లాండ్ ప్రొఫెసర్‌కు ఫోన్ చేసి విషయం తెలుసుకున్నారు. హెచ్‌సియులో పనిచేస్తున్న ప్రొఫెసర్ అలోక్‌తో పాటు మరో ఇద్దరు ఈ విషయం మీద పిర్యాదుతో సంతకాలు చేసి తెల్లవారుజామున 3 గంటలకు గచ్చిబౌలి పోలీసులకు పిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు రవిరంజన్ మీద 354,354ఎ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. బాధిత విద్యార్థిని స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసిన పోలీసులు విద్యార్థిని షాక్ నుంచి తేరుకున్న తరువాత మరోసారి స్టేట్‌మెంట్ తీసుకొని అవసరమైతే సెక్షన్లు మారుస్తామని తెలిపారు.

**ప్రొఫెసర్ రవిరంజన్‌ను సస్పెండ్ చేసిన హెచ్‌సియు...**


విద్యార్థినిపై వర్సిటీ ప్రొఫెసర్ రవిరంజన్ అత్యాచారయత్నానికి పాల్పడడంతో హెచ్‌సియు విద్యార్థులు భగ్గుమన్నారు. హెచ్‌సియు స్టూడెంట్ యూనియన్‌తో పాటు ఎబివిపి తదితర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వర్సిటీ మెయిన్ గేటు వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. విద్యార్థుల ఆందోళనతో పోలీసులు వర్సిటీకి భారీ ఎత్తున చేరుకోవడంతో వర్సిటీలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. దీంతో మధ్యాహ్నం హెచ్‌సియు రిజిస్ట్రార్ దేవేష్ నిఘమ్, ప్రొవిసి సర్రాజు, డిఎస్‌డబ్ల్యు, చీఫ్ వార్డెన్‌లు ఆందోళన చేపట్టిన విద్యార్థులతో చర్చించారు. అత్యాచారయత్నానికి పాల్పడిన ప్రొఫెసర్ రవిరంజన్‌ను వెంటనే సస్పెండ్ చేస్తున్నామని ప్రకటించడంతో పాటు ఘటనపై వర్సిటీ అధికారికంగా పోలీసులకు పిర్యాదు చేస్తుందని తెలిపారు. దీంతో విద్యార్థులు తమ ఆందోళనను విరమించారు.

**నిందితుడిని కఠినంగా శిక్షించాలి: విద్యార్థులు**

గతనెల రోజుల క్రితం మహిళా సాధికారత మీద ఉపన్యాసాలు ఇచ్చిన ప్రొఫెసర్ రవిరంజన్ తన వద్ద చదువుకుంటున్న విద్యార్థిని మీద అఘాయిత్యానికి యత్నించడం హేయమని విద్యార్థులు వాపోయారు. గతంలో చైనా, పోలాండ్ దేశాల్లో ప్రొఫెసర్‌గా పనిచేసిన రవిరంజన్ 2018లో హెచ్‌సియులో విధుల్లో చేరాడు. వర్సిటీలో మరోసారి ఇటువంటి సంఘటనలు చోటుచేసుకుకోకుండా చూడాలని, ప్రొఫెసర్ రవిరంజన్‌ను కఠినంగా శిక్షించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

# సైబర్ నేరాలపై ఉక్కుపాదం

>> చూశారని, ఎన్నికల కమీషన్ సైతం సైబర్ క్రైమ్ మీద దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. నేడు టెక్నాలజీ మనిషి జీవితంలో భాగమైపోయిందని, మన చుట్టూ ఉన్న వస్తువులు మనల్ని నడిపిస్తున్నాయన్నారు. మన జనాభాకంటే ఎక్కువగా మనం వాడుతున్న మొబైల్ ఫోన్లు ఉండడం ఇందుకు నిదర్శనమన్నారు. టెక్నాలజీ ఎంత పెరుగుతుందో అంతే స్థాయిలో సైబర్ క్రైమ్ పెరుగుతుందని, ఐపి చోరీ, ఐడెంటిటీ చోరీలు ఎక్కువయ్యాయన్నారు. పెద్దపెద్ద నగరాల నుంచే కాకుండా చిన్న పల్లెల నుంచి సైతం సైబర్ క్రైమ్ అపరేట్ చేస్తున్నారన్నారు. తాజాగా ఓటీటీ వేదికగా వచ్చిన జంతారా వెబ్‌సిరీస్‌ను ఉదహరించారు. సైబర్ మోసాలతో తన స్నేహితుడికి జరిగిన అనుభవాలను పంచుకున్నారు. సైబర్ క్రైమ్ మీద మరింత అవగాహన అవసరమని, నేడు చాలా వరకు ప్రజలకు సైబర్ క్రైమ్ మీద టోల్‌ఫ్రీ నెంబరు ఉందనే విషయమే తెలియదన్నారు. సైబర్ క్రైమ్ టోల్‌ఫ్రీ నెంబరు 1930కు మరింత ప్రచారం కల్పించి ప్రజలకు అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కువ పిర్యాదులు వస్తే ఎక్కువ నేరాలు జరుగుతున్నాయనే ప్రచారం జరుగుతుందని, నేరాలు జరుగుతున్నా... పిర్యాదులు చేయని వాటి విషయం పట్టించుకోవాలన్నారు. మన భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మన విధానాలను రూపొందించుకోవాలని సూచించారు. తెలంగాణ పోలీసులు టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముందుంటారని అన్నారు. డ్రంక్ ఆండ్ డ్రైవ్ తనిఖీల్లో బాడీవార్న్ కెమెరాలను పోలీసులు ధరించి తనిఖీలు చేపడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. పోలీసులు సైతం ఈ కెమెరాలతో బాధ్యతతో పనిచేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా సిఓఈ మీద రూపొందించిన బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో డిజిపి మహేందర్‌రెడ్డి, పార్లమెం టు సభ్యుడు రంజిత్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, ఎమ్మెల్సీ నవీన్, ఐటి శాఖ కార్యదర్శి జయేష్‌రంజన్, సైబరాబాద్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర, సియాంట్ చైర్మన్ బివిఆర్ మోహన్‌రెడ్డి, అడిషనల్ డిజిపి అంజనీకుమార్, కమీషనర్లుసివి.ఆనంద్, మహేశ్ భగవత్, ఎస్‌సిఎస్‌సిసెక్రెటరీ క్రిష్ణఏదులా, మైక్రో సాఫ్ట్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్‌కుమార్, త్రిపుల్‌ఐటి డైరెక్టర్ పిజె.నారాయణన్ తదితరులు పాల్గొన్నారు.



శనివారం తిరుమలలో గవర్నర్ తమిళిసైకి శ్రీవారి క్యాలెండర్‌ను అందజేస్తున్న టిటిడి అధికారులు

# కాపీలు ఇస్తేనే 'వివరణ'

>> దర్యాప్తు కోసం సిఆర్‌పిసి సెక్షన్ 160 కింద ఢిల్లీకి చెందిన సిబిఐ అవినీతి నిరోధ క విభాగం డిఎస్‌పి అశోక్‌కుమార్ షాహి ఈ నోటీసులు జారీ చేయడం విదితమే. ఈ కేసు విచారణలో భాగంగా డిసెంబర్ ఆరవ తేదీన ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లో కానీ ఢిల్లీలో కానీ విచారించాలని అనుకుంటున్నాము. మీకు ఎక్కడ వీలు కుదురుతుందో చెప్పాలని కవితకు వెసులుబాటు కల్పిస్తూ ఆ నోటీసులో కోరారు. దీనికి కవిత స్పందించి తనకు సిబిఐ నుంచి నోటీసులు అందిన మాట వాస్తవమేనని కవిత చెప్పారు. ఈ నెల ఆరవ తేదీన హైదరాబాద్‌లోని తన ఇంట్లో వివరణ ఇస్తానని సిబిఐ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు వెల్లడించారు. అయితే సిబిఐ నోటీసుపై శనివారం ఉదయం 10-30 గంటలకు కవిత ప్రగతి భవన్‌కు వెళ్లారు. సిఎం కెసిఆర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇతర సీనియర్ నాయకులు, న్యాయ నిపుణులతో చర్చించారు.నోటీసులపై తాను వివరణ ఇచ్చే ముందు ఆర్‌సి 53 (ఎ) 2022 కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీ, దీంతో పాటు ఫిర్యాదు కాపీని తనకు అందించాలని సిబిఐని కోరుతూ డిఎస్‌పి అశోక్‌కుమార్ షాహికి ఆమె లేఖ రాశారు. ఈ రెండు డాక్యుమెంట్లు అందిన తరువాతే హైదరాబాద్‌లో విచారణ తేదీని ఖరారు చేయవచ్చునని తెలిపారు. కాగా, కవిత సిబిఐ నోటీసులు ఇచ్చిన సందర్భంగా విచారణ సమయంలో వెలుగులోకి వచ్చిన విషయాల గురించి మీకు తెలిసి ఉండొచ్చు, దర్యాప్తు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆ అంశాలపై మిమ్మల్ని విచారించాల్సి అవసరం ఏర్పడిందని పేర్కొంది. కేంద్ర హోం శాఖ డైరెక్టరేట్ ప్రవీణ్‌కుమార్ రాయ్ నుంచి వచ్చిన లిఖిత పూర్వక ఫిర్యాదు మేరకు ఢిల్లీ మద్యం విధానం రూపకల్పన,అమల్లో అవకతవకల ఆరోపణలపై అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 7 రెడ్ విత్ సెక్షన్ 120బీ, ఐపిసీ సెక్షన్ 447ఏ కింద ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాతో పాటు మరో 14 మందిని నిందితులుగా పేర్కొంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు కవితకు అందించిన నోటీసులో తెలిపారు. ఈ క్రమంలోనే ఇప్పుడు ఎఫ్ఐఆర్,సిబిఐకి కేంద్ర ఫిర్యాదు ప్రతులు అందజేయాలని సిబికి కవిత లేఖ రాశారు.

ఢిల్లీ మద్యం విధానం రూపకల్పనలో కవిత పాత్ర ఉందని, ఆ పాలసీని రూపొందించే సమయంలో ఢిల్లీలోని ఒబెరాయ్ హోటల్‌లో జరిగిన సమావేశాల్లో ఆమె పాల్గొన్నారని ఆరోపణలు వినిపించాయి. ఆ ఆరోపణలు నిజమేనని ఈడీ వర్గాలు ఇటీవలే సిబిఐ ప్రత్యేక కోర్టుకు సమర్పించిన ఓ రిమాండ్ రిపోర్టులో పేర్కొన్న నేపథ్యంలో సిబీఐ ఈ సమన్లు జారీ చేసినట్లు సమాచారం. ఈ స్కామ్‌లో కవిత పాత్ర ఏమిటీ? ఆమెతో పాటు తెలు రాష్ట్రాలకు చెందిన అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్‌చంద్రారెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి... వీరంతా కలిసి ముడుపులను ఎవరికి ఇచ్చారు? ఎలా లబ్ది పొందారు? అనే వివరాలను కోర్టుకు సమర్పించిన రిపోర్టులో ఈడీ అధికారులు స్పష్టంగా వివరించారు.

## వారం - వర్జ్యం

**4-12-2022 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తి జ్యేష్ఠ
ఏకాదశి ఉ.07-02; త.ద్వాదశి తె.06-28
రేవతి ఉ.08-20
వర్జ్యం తె.04-24 ల 06-00
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ప్రారంభించిన పనులు ఆకస్మికంగా వాయిదా పడతాయి. ప్రయాణం లాభిస్తుంది.

**వృషభం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొం టారు.స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు సామాన్యం. అనుకోని ధన లాభం.

**సింహం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వ్యాపారులకు స్వల్ప నష్ట సూచనలున్నాయి.

**కన్య:** కుటుంబ ఖర్చులు అధికం. సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

**తుల:** ఊహించని సంఘటనలు ఎదురైనా ధైర్యంతో ఎదుర్కొంటారు. చర్చలు వాయిదా.

**వృశ్చికం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**ధనుస్సు:** శుభ కార్యాలకు హాజరవుతారు. అనాథాశ్రమాలకు ఆర్థిక చేయూతనిస్తారు.

**మకరం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**కుంభం:** ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుం టారు. ఉద్యోగులకు పనివత్తిడి అధికం.

**మీనం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. ధర్మ రక్షణకై పాటుపడతారు.వాహన యోగం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఐఐటి పట్టభద్రులకు రికార్డుస్థాయి వేతనాలు

## రూ.3.6 కోట్ల వేతనం ఆఫర్ చేసిన విదేశీ సంస్థలు

**ముంబయి, డిసెంబరు 3:** ఐఐటిల్లో పట్టభద్రులకు రికార్డుస్థాయి వేతనాలను అంతర్జాతీయ కంపెనీలు ఆఫర్‌చేస్తున్నాయి. ముంబయి,ఢిల్లీ, చెన్నై ఐఐటిల్లో చదివిన అభ్యర్థులు ముగ్గురికి విదేశీ సంస్థలు 3.6 కోట్ల వేతనం ఆఫర్‌చేస్తూ నియామకాలుచేపట్టాయి. ఒక్కొక్క ఐఐటి నుంచి ఒక్కొక్కరుచొప్పున ఈ జీతానికి ఆఫర్ లెటర్లు అందుకున్నారు. ట్రేడింగ్‌సంస్థ జేన్‌స్ట్రీట్ ఈ మూడు ఐఐటిలనుంచి ఒక్కొక్కరుచొప్పున పికప్‌చేసింది. బాంబే, ఢిల్లీ,, కాన్పూర్, మద్రాస్‌ఐఐటిలఅభ్యర్థులనే పరిగణనలోనికి తీసుకుంది. వీరికి రికార్డు ప్యాకేజి అంటే వార్షిక వేతనం 3.6 కోట్లుగా ప్రకటించింది. ప్రీప్లేస్‌మెంట్ ఆఫర్లుకూడా ఇచ్చింది. మరొక ట్రేడింగ్ సంస్థ క్వాంట్‌బాక్స్ రీసెర్చ్ 1.6 కోట్ల వేతనాన్ని ఆఫర్‌చేసింది. సింగపూర్‌కార్యాలయంకోసం ఈ ఆఫర్లు ఇచ్చింది.

మాంద్యం అంచున ఉన్న అమెరికా కొన్ని ఐఐటిలనే పరిగణనలోనికి తీసుకుంది. అయితే ఈప్రీమియర్ సంస్థల అభ్యర్థులకు మాత్రం భారీ వేతనాల ఆఫర్లు లభించాయి. జేన్‌స్ట్రీట్‌సంస్థ ముంబయి విద్యార్థిక భారీ ఆఫర్ ఇచ్చింది. ప్రీప్లేస్‌మెంట్ ఆర్డర్‌కింద ఏడాదికి రెండుకోట్ల వేతనం ఆఫర్‌చేసింది. మరికొందరికి ఒక కోటిరూపాయల మేర జాబ్ ఆఫర్లు వచ్చాయి. మొత్తం 15 కంపెనీలు అంతర్జాతీయ కేంద్రాలకోసం ఈ ఆఫర్లు ప్రకటించాయి. అయితే అమెరికా,జపాన్ వీసా సమస్యలకారణంగా ఎక్కువ కంపెనీలు భారత్‌లోనే తమ ఆఫీసులను తెరిచాయి. క్వాంట్‌బాక్స్ రీసెర్చి మరొక విద్యార్థికి 1.6 కోట్ల వేతనం ఆఫర్ ఇచ్చింది. ఐఐటి బాంబేకు 46 కంపెనీలు అభ్యర్థులను ఇంటర్వ్యూలు చేసాయి. 250 జాబ్ ఆఫర్స్ ఒక్కరోజులోనే ఇచ్చాయి. 175మందికిపైగా వీటిని స్వాగతించారు.

రెండోరోజు 48 కంపెనీలు బెంగలూరు, గువాహతిలో నిర్వహించాయి. 50 కంపెనీలు విద్యార్థులకు ఆఫర్ లెటర్లు ఇచ్చాయి. 80 మందికిఆఫర్ లెటర్లు ఇచ్చాయి. మొత్తం చివరిరోజు పూర్తయ్యేసరికి ఐఐటి కాన్పూర్‌లో 519 మందికి ఆఫర్‌లెటర్లు వచ్చాయి. వీటిలో 207 ప్రీపోస్టింగ్ ఆఫర్లు ఉన్నాయి. పిపిఓలను అంగీకరించడంద్వారా 488 మంది విద్యార్థులు రక్షణాత్మక ఉపాధిని పొందలిగారు. దేశీయంగా అత్యున్నత వేతనం 1.9 కోట్లుగా ఉంది. ఐఐటి ఖరగ్‌పూర్‌లో అత్యధిక వేతనం లభించింది. 2.6 కోట్లమేర ఆఫర్ వచ్చింది. ఈసంస్థకు 16 అంతర్జాతీయ ఆఫర్లు వచ్చాయి. మొత్తం 760 ఆఫర్లు విద్యార్థులకు అందాయి. వీటిలో కొన్ని ప్రీప్లేస్‌మెంట్ ఆఫర్లుకూడా ఉన్నాయి.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:03/12/22

DAY - SINGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 334619
2nd Prize Rs.7000/- 85476
3rd Prize Rs.3500/-
26463 35919 36276 43313 63747
67769 70946 79536 81684 87899
4th Prize Rs.200/-
1783 2892 4256 4404 4449 5197 8345
8354 8807 9326
5th Prize Rs.100/-
0277 1096 3152 3377 5485 6005 7157
8533 9467 9542
6th Prize Rs.50/-
0027 1625 2875 4815 5699 7770 9029
0057 1648 2941 4891 5933 7835 9035
0090 1759 3012 4899 6048 7862 9056
0094 1803 3225 4971 6154 7883 9098
0393 1968 3565 4977 6266 8099 9229
0641 1983 3821 5017 6321 8141 9373
0763 1984 3995 5043 6722 8171 9477
0794 2267 4188 5179 6822 8194 9507
0945 2309 4204 5185 6943 8386 9815
1116 2324 4475 5221 7084 8389 9983
1416 2386 4504 5238 7418 8570
1434 2580 4543 5285 7548 8627
1525 2732 4572 5343 7592 8728
1553 2771 4722 5366 7609 8757
1556 2857 4745 5655 7740 8835

DAY - KUIL SERIES Dr No:163
1st Prize Rs.100000/- 142536
2nd Prize Rs.7000/- 39286
3rd Prize Rs.3500/-
27220 46138 50042 52099 63724
68235 90495 92692 93130 97356
4th Prize Rs.200/-
1241 1592 2049 2107 2201 4768 7110
7598 8508 9870
5th Prize Rs.100/-
0208 1046 3047 3153 3268 5002 6600
8466 8912 9626
6th Prize Rs.50/-
0005 1155 3008 4350 6917 8075 9321
0098 1194 3176 4486 6933 8166 9324
0146 1203 3201 4599 6974 8256 9349
0179 1279 3247 5029 7092 8266 9491
0230 1374 3285 5068 7134 8300 9683
0316 1798 3296 5161 7194 8317 9732
0326 2088 3348 5180 7561 8360 9827
0501 2220 3484 5337 7573 8430 9923
0504 2602 3564 5686 7643 8494 9942
0540 2618 3622 6227 7715 8514 9985
0691 2661 3668 6418 7795 8668
0779 2742 3720 6464 7829 8704
0880 2854 3757 6526 7999 8769
1002 2872 3922 6530 8015 8886
1111 2883 4190 6799 8072 9085

**ROSA DEER DIAMOND SATURDAY**
DrawDate on:03/12/22

DAY - ROSA SERIES Dr No:163
1st Prize Rs.100000/- 691943
2nd Prize Rs.7000/- 28663
3rd Prize Rs.3500/-
05831 09929 09961 16114 30511
32545 44071 45451 48577 70684
4th Prize Rs.200/-
0051 0654 2202 3116 3633 3791 4844
9458 9573 9598
5th Prize Rs.100/-
0331 1308 1627 2266 4326 5715 7614
8355 8793 9748
6th Prize Rs.50/-
0099 1928 3649 4678 6373 7972 9604
0396 1941 3679 4805 6706 8307 9636
0645 2414 3686 4880 6725 8446 9650
0797 2452 3703 5057 6915 8505 9657
0980 2582 3724 5095 6941 8696 9787
1017 2853 3770 5220 6958 8729 9895
1030 2903 3895 5300 7048 8735 9935
1129 2906 3999 5312 7081 8931 9972
1176 2928 4096 5570 7147 8977 9973
1194 2945 4158 5673 7169 9155 9976
1410 2956 4181 5728 7263 9192
1536 3071 4207 6005 7343 9343
1788 3525 4301 6081 7384 9356
1885 3544 4525 6100 7510 9411
1915 3606 4644 6158 7616 9413

DAY - DEER SERIES Dr No:163
1st Prize Rs.100000/- 683682
2nd Prize Rs.7000/- 91521
3rd Prize Rs.3500/-
13382 23459 33469 38860 63422
64044 69356 75246 86069 86830
4th Prize Rs.200/-
0910 1520 1540 3115 3334 5309 6351
7730 8734 8745
5th Prize Rs.100/-
0010 0406 1840 2906 3095 5702 6978
7817 9474 9698
6th Prize Rs.50/-
0000 1914 3303 4498 5519 7092 8495
0077 1963 3463 4540 5632 7300 8613
0231 1973 3526 4566 5633 7319 8659
0249 2011 3550 4642 5879 7392 9323
0256 2062 3567 4741 6010 7398 9401
0338 2110 3607 4758 6109 7422 9489
0653 2196 3635 4779 6277 7580 9527
0838 2324 3729 4986 6331 7631 9583
0937 2342 3907 5061 6471 7928 9624
1330 2371 3930 5074 6543 7935 9631
1536 2670 3941 5139 6710 7959
1642 2766 4025 5227 6751 8299
1669 3090 4097 5287 6899 8374
1671 3120 4142 5329 6971 8440
1824 3273 4332 5333 7072 8442

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:03/12/22

DAY - THANGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 589356
2nd Prize Rs.7000/- 08119
3rd Prize Rs.3500/-
00626 00771 05787 27878 43866
65900 68669 78426 83890 85056
4th Prize Rs.200/-
2406 2796 4045 4609 5752 5800 6106
7470 8813 9133
5th Prize Rs.100/-
0219 1523 2463 4461 5344 6097 7183
7427 8277 9037
6th Prize Rs.50/-
0124 0940 2750 4157 6146 7320 8788
0301 1036 2762 4326 6225 7355 8804
0304 1043 2803 4484 6239 7480 9270
0328 1089 3022 4531 6278 7521 9352
0378 1541 3098 4551 6412 7537 9364
0402 1578 3450 4553 6470 7699 9394
0441 1630 3831 4791 6515 7730 9499
0556 1668 3870 4794 6556 7799 9580
0617 1680 3874 4997 6567 8082 9638
0732 1879 3879 5145 6931 8111 9899
0765 2122 3912 5294 6952 8258
0811 2311 3956 5525 7039 8296
0856 2420 4004 5589 7086 8491
0913 2509 4057 5921 7144 8677
0939 2571 4090 5985 7280 8767

DAY - VAIRAM SERIES Dr No:22
1st Prize Rs.50000/- 287164
2nd Prize Rs.7000/- 82670
3rd Prize Rs.3500/-
02481 04300 17248 37578 42955
44477 66042 70908 84937 93891
4th Prize Rs.200/-
2527 2980 3580 3677 3838 3928 7204
7510 8341 9961
5th Prize Rs.100/-
1120 1122 1898 3469 3593 4389 5841
6165 8973 9794
6th Prize Rs.50/-
0037 1412 2842 4794 6207 8000 9374
0290 1443 2891 4831 6385 8103 9438
0415 1485 2927 4911 6432 8170 9544
0467 1553 2959 4941 6522 8240 9610
0497 1711 3234 5030 6547 8308 9715
0537 1736 3495 5226 6564 8357 9758
0614 1785 3836 5321 6668 8501 9797
0699 1840 4050 5366 6695 8525 9803
0860 1844 4056 5596 6901 8548 9913
0933 1914 4242 5634 7019 8560 9968
0959 2036 4268 5753 7434 8606
0992 2133 4315 5779 7587 8607
1260 2380 4601 5816 7743 9264
1295 2600 4734 6071 7804 9370
1381 2795 4738 6200 7890 9372

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:03/12/22

DAY - NALLANERAM SERIES Dr No:163
1st Prize Rs.50000/- 619531
2nd Prize Rs.7000/- 77641
3rd Prize Rs.3500/-
02910 50008 54405 57662 61010
65602 68718 70142 74590 77212
4th Prize Rs.200/-
0849 1298 1516 1912 4683 5658 6413
6466 9157 9638
5th Prize Rs.100/-
0259 0304 1427 2595 2609 4637 5315
6550 7967 8388
6th Prize Rs.50/-
0077 0990 3058 4114 5977 7483 9199
0103 1123 3166 4365 6072 7525 9260
0200 1154 3179 4497 6295 7652 9292
0211 1199 3222 4776 6344 7675 9435
0240 1324 3288 4795 6656 7767 9543
0485 1707 3439 4852 6657 7771 9552
0518 1869 3566 5172 6658 7834 9614
0571 2109 3569 5295 6745 7877 9650
0573 2159 3608 5303 6865 7930 9705
0593 2347 3826 5481 6891 8097 9939
0606 2517 3840 5507 6939 8284
0715 2613 3847 5554 7035 8689
0735 2630 3902 5839 7115 8826
0768 2976 3997 5879 7224 8896
0985 2994 4060 5938 7281 9128

DAY - MANI SERIES Dr No:22
1st Prize Rs.50000/- 336491
2nd Prize Rs.7000/- 62840
3rd Prize Rs.3500/-
06455 19391 39471 50124 57426
61648 63165 64493 70290 76001
4th Prize Rs.200/-
0767 1063 1212 1450 1746 3673 4400
4417 6400 8552
5th Prize Rs.100/-
4864 5212 5724 5804 6030 6251 6276
8571 9246 9894
6th Prize Rs.50/-
0048 1389 2507 3963 5177 7393 9114
0119 1422 2605 3993 5183 7409 9420
0158 1433 2633 4080 5329 7441 9489
0162 1444 2827 4200 5465 7469 9595
0311 1606 2832 4459 5543 7593 9621
0344 1633 2849 4509 5585 8056 9759
0437 1705 3044 4566 5590 8073 9766
0534 1833 3149 4600 5620 8105 9782
0567 2036 3314 4736 5670 8115 9926
0688 2070 3315 4760 5756 8199 9972
0839 2187 3407 4854 6286 8238
0851 2337 3516 4907 6686 8459
1085 2374 3529 4910 6892 8857
1217 2408 3776 5064 7024 9002
1243 2474 3935 5084 7278 9082

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:03/12/22

DAY - KUMARAN SERIES Dr No:163
1st Prize Rs.50000/- 174968
2nd Prize Rs.7000/- 63606
3rd Prize Rs.3500/-
01343 11210 16390 26863 48196
49768 56780 61119 72892 74742
4th Prize Rs.200/-
0845 1492 2108 2305 3355 3676 4541
6669 7842 8671
5th Prize Rs.100/-
0300 0354 1008 1674 4024 4467 6528
7550 9026 9097
6th Prize Rs.50/-
0114 2103 3318 4762 6126 8025 9144
0379 2255 3347 4800 6239 8039 9176
0392 2414 3385 4827 6273 8074 9283
0422 2573 3546 4847 6334 8193 9362
0512 2596 3598 5085 6515 8204 9437
0565 2640 3729 5223 6797 8216 9652
0652 2680 3855 5246 6979 8236 9726
0939 2711 3884 5511 7115 8419 9921
0966 2728 4008 5634 7172 8571 9955
1051 2790 4058 5659 7292 8657 9957
1085 2814 4115 5714 7353 8727
1164 2910 4237 5839 7402 8879
1230 3049 4299 5869 7472 9014
1802 3057 4478 5917 7718 9025
1867 3239 4712 5923 7773 9060

DAY - VISHNU SERIES Dr No:163
1st Prize Rs.50000/- 437523
2nd Prize Rs.7000/- 53625
3rd Prize Rs.3500/-
15948 19439 47579 54615 54782
56402 62095 85135 93668 95236
4th Prize Rs.200/-
0852 2268 2630 3363 3916 4219 5547
7522 7859 8509
5th Prize Rs.100/-
2060 2331 4445 5645 7029 7350 7777
7915 9036 9295
6th Prize Rs.50/-
0002 1204 2937 4365 5848 7319 9068
0156 1297 2974 4538 6072 7445 9197
0206 1452 3084 4684 6183 7614 9278
0267 1493 3331 4769 6281 7651 9414
0543 1598 3516 4820 6336 7685 9415
0601 1623 3564 4822 6355 7690 9417
0606 1851 3597 4956 6433 7770 9712
0769 1902 3681 4976 6650 7845 9727
0833 2069 3706 5116 6666 7938 9776
0882 2199 3718 5197 6718 8150 9825
0912 2362 3766 5258 6782 8353
0957 2384 3896 5417 6923 8579
1027 2637 3967 5536 6974 8637
1036 2774 3976 5593 7234 8845
1148 2919 4271 5627 7240 8976

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:03/12/22

SWARNALAXMI SERIES Dr No:163
1st Prize Rs.50000/- 728984
2nd Prize Rs.7000/- 85249
3rd Prize Rs.3500/-
17248 28117 39308 41562 52744
63612 74411 85835 96287 96907
4th Prize Rs.200/-
1238 4447 5031 5498 5612 5945 7257
7525 8950 8975
5th Prize Rs.100/-
2581 3324 4251 4337 5549 6636 7978
8092 8416 9366
6th Prize Rs.50/-
0017 1461 3364 4933 6505 7741 9121
0171 1494 3436 4949 6506 7782 9143
0322 1548 3590 5075 6531 7813 9256
0359 1583 3720 5079 6728 7919 9270
0463 1659 3781 5128 6760 8115 9278
0529 1916 3782 5523 6804 8136 9447
0598 2098 3794 5582 6920 8154 9716
0635 2110 3910 5723 7003 8247 9850
0947 2189 4089 5766 7213 8636 9885
1110 2210 4173 5826 7353 8639 9940
1142 2336 4228 5980 7446 8743
1161 2409 4449 6132 7459 8823
1209 2482 4479 6168 7582 8920
1228 3076 4532 6427 7663 8949
1337 3144 4852 6490 7693 9099

DAY - LION SERIES Dr No:22
1st Prize Rs.50000/- 957901
2nd Prize Rs.7000/- 51946
3rd Prize Rs.3500/-
16404 27126 38525 49313 51196
51440 62654 73840 84508 95356
4th Prize Rs.200/-
1989 2344 4458 4774 6200 6842 6866
6941 7081 7998
5th Prize Rs.100/-
1275 1407 3825 4343 4438 5110 5960
7142 8707 9602
6th Prize Rs.50/-
0009 1296 2905 4026 5434 7244 8571
0026 1349 2948 4251 5858 7296 8783
0072 1379 2978 4260 5952 7301 8837
0084 1394 3008 4463 5955 7403 8919
0145 1614 3020 4480 6035 7412 9081
0166 2059 3046 4580 6077 7493 9181
0175 2158 3104 4620 6312 7750 9394
0345 2192 3321 4770 6313 7782 9488
0419 2376 3411 5084 6413 7866 9651
0488 2466 3576 5241 6442 8220 9754
0734 2517 3621 5324 6516 8328
0790 2565 3626 5328 6705 8334
0904 2607 3830 5343 6758 8400
1043 2634 3838 5350 6774 8501
1280 2886 3839 5376 6883 8542

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-7

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 3:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి.శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 7 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,123 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 5104 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,81,35,305 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,959మంది కోలుకోగా (99.50శాతం) శనివారం నలుగురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 53కు చేరింది. గురువారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో6 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## కెనరా బ్యాంక్‌కు 'బ్యాంకర్స్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' అవార్డు

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** ప్రభుత్వ రంగ బ్యాంకు కెనరా బ్యాంకు ప్రస్తుత ఏడాదికిగాను ఆస్కార్ అవార్డుగా పరిగణించే ప్రతిష్టాత్మక 'బ్యాంకర్స్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' అవార్డుకు ఎంపికైంది. లండన్‌లో జరిగిన గోబల్ బ్యాంకింగ్ సమ్మిట్ సందర్భంగా భారత విభాగానికి సంబంధించి ఈ అవార్డును బహుకరించారు. కెనరా బ్యాంక్ ఎండి, సీఈఓ ఎల్‌వి ప్రభాకర్ ఈ అవార్డును నిర్వహకుల నుండి అందుకున్నారు. ఈ విషయాన్ని శనివారం బ్యాంకు ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ అవార్డును 12 నెలల కాలంలో రాబడి, బ్యాకింగ్ రంగంలో అనుసరించిన వ్యూహం, ఆవిష్కరణలు, టెక్నాలజీ, ఉత్పత్తి, సేవలందించే సామర్థ్యం ఆధారంగా అందిస్తారు. ఈ అవార్డు కెనరా బ్యాంక్‌కు దక్కడం పట్ల మరింత బాధ్యతను పెంచుతోందని ఎండి ప్రభాకర్ వ్యాఖ్యానించారు. దీనికి ప్రధానంగా ఖాతాదారులు, పెట్టుబడి దారులు, వాటాదారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# గోద్రా రైలు దహనం దోషులకు బెయిల్ ఇవ్వొద్దు

## సుప్రీంకోర్టుకు గుజరాత్ ప్రభుత్వం విజ్ఞప్తి



**న్యూఢిల్లీ, డిసెంబరు 3 :** గోద్రా రైలు దహనం కేసులో కొందరు దోషులకు బెయిల్ ఇవ్వొద్దని గుజరాత్ ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది. దోషుల బెయిల్ పిటిషన్లను తిరస్కరించాలని విజ్ఞప్తి చేసింది. వాళ్లు రాళ్ల దాడికి పాల్పడటం వల్లే దగ్ధమవుతున్న కోచ్ నుంచి ప్రయాణికులు తప్పించుకోలేక ప్రాణాలు కోల్పోయారని ప్రభుత్వం తరఫు న్యాయవాది తుషార్ మెహతా కోర్టుకు వివరించారు. 2002, ఫిబ్రవరి 27న గోద్రా రైల్వేస్టేషన్‌లో సబర్మతి ఎక్స్‌ప్రెస్ రైలుకు నిప్పంటించడంతో ఎస్ 6 బోగీలోని 59మంది ప్రాణాలు కోల్పోయారు.
ఈ కేసుకు సంబంధించి కొందరు దోషులు తమకు బెయిల్ మంజూరు చేయాల్సిందిగా సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇప్పటికే వారు 17,18 ఏళ్లపాటు జైలుశిక్ష అనుభవించినందున వారి పిటిషన్లను పరిగణనలోకి తీసుకోవచ్చన్న సుప్రీంకోర్టు..దోషుల వ్యక్తిగత పాత్రలను పేర్కొనవలసిందిగా రాష్ట్రానికి సూచించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. దోషులు చేసింది సాధారణ రాళ్లదాడి కాదని, వారి వల్ల బోగీలోని ప్రయాణికులు బయటకు రాలేకపోయారని కోర్టుకు వివరించారు. దోషుల బెయిల్ పిటిషన్లు 2017 అక్టోబర్‌లో గుజరాత్ హైకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా ఉన్నాయని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. 11మందికి విధించిన మరణశిక్షను గుజరాత్ హైకోర్టు యావజ్జీవ శిక్షగా మార్చిందని కోర్టుకు తెలిపారు. మరో 20మంది దోషులకు యావజ్జీవ శిక్షను సమర్థించింది.
అయితే, దోషుల్లో ఒకరైన అబ్దుల్‌రెహ్మాన్ మజీద్‌కు మధ్యంతర బెయిల్‌ను 2023 మార్చి 31 వరకు పొడిగిస్తూ సుప్రీంకోర్టు నవంబర్ 11న ఆదేశించింది. ఆ వ్యక్తి భార్య క్యాన్సర్‌తో బాధపడుతూ చివరి దశలో ఉండటం, అతని ఇద్దరు కూతుళ్లు అంగవైకల్యం సమస్యలతో బాధపడుతున్నందున మే 13న ఆరు నెలల మధ్యంతర బెయిల్‌కు సుప్రీంకోర్టు అంగీకరించింది. వాదనలు విన్న ధర్మాసనం...రైలు దహనం దోషుల వ్యక్తిగత పాత్రలకు సంబంధించిన పూర్తి వివరాలను తెలపాలని గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 15కు వాయిదా వేసింది.

## సమగ్ర ఎన్నారై పాలసీ, గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయాలి

### పిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ డా.బి.ఎం.వినోద్‌కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ సమావేశాల్లో సమగ్ర ఎన్నారై పాలసీ, గల్ఫ్ బోర్డు ఏర్పాటు బిల్లును ప్రవేశపెట్టాలని టిపిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ డా.బి.ఎం.వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఎన్నారై బిల్లుకు సంబంధించి ఒకన ప్రకటన విడుదల చేశారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.500కోట్ల రూపాయల వార్షియ బడ్జెట్‌ను కేటాయించాలన్నారు. గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. గల్ఫ్ వలస కార్మికులకు జీవిత భీమా, ప్రమాద భీమా, ఆరోగ్య భీమా, పెన్షన్‌లతో కూడిన ప్రవాసీ యోగక్షేమ అనే పథకం ప్రవేశపెట్టాలన్నారు. ఆహార భద్రత, పెన్షన్, ఆరోగ్యశ్రీ పథకాన్ని గల్ఫ్ కార్మికులకు, వారి కుటుంబాలకు వర్తింపజేయాలన్నారు. హైదరాబాద్‌లో సౌదీ అరేబియా, యుఎఈ, కువైట్ దేశాల కాన్సులేట్‌లు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ప్రాణాలు అర్పించిన కూలీలను విస్మరించిన ఖతార్ ప్రభుత్వం అన్నారు. ఖతర్‌లో గత పేదళ్లలో 2711 మంది భారతీయ వలస కార్మికుల మృతి చెందినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నారు. వీరంతా ఫుట్‌బాల్ స్టేడియాలు, సంబంధిత నిర్మాణాలను, ఇతర పనులలో పాల్గొన్నవారు, ఇందులో తెలంగాణకు చెందిన వారు 100 మంది వరకు ఉన్నట్లు అంచనా అన్నారు. ఖతర్ మృతులకు పరిహార ఇప్పించడానికి దౌత్యపరంగా కృషి చేయాలి.

# భారతీయ కళారూపాలకు పునర్వైభవం

## ● తారామతి-బారదరి వేదికగా ఆకట్టుకున్న ప్రదర్శనలు




**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** భారతీయ నృత్య కళారూపాలకు పునర్వైభవంతో పాటు, అంతరించిపోతున్న నృత్య రూపాల పునరుజ్జీవనం కోసం కృషి జరుగుతోంది. దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ నృత్య రూపాలకు చెందిన ప్రముఖులతో తార మతి-బారదరి వేదికగా నిర్వహించిన నాట్య తోరణం ఎంతగానో ఆకట్టుకుంది. భరత నాట్యం, ఒడిస్సి, ఆంధ్రనాట్యం, నృత్య రూపకాలు ప్రదర్శించ బడ్డాయి. ఈ మేరకు దీనికి సంబంధించి జరిగిన అమృత ట్రస్ట్ సేవలు అభినందనీయమని విజి లెన్స్ చీఫ్ నందన్ ప్రశంసించారు. కాగా ఎటువంటి లాభాపేక్ష లేకుండా సామాజిక బాధ్యతతో నృత్య కళాకారులకు ప్రోత్సాహం అందించడం, ఎట్రప్రె న్యూరల్ అవకాశాలు కల్పించేందుకు ట్రస్ట్ కృషి చేస్తోందని దాని నిర్వహకులు ఒక ప్రకటనలో తెలిపారు. పురాతనం, అంతరించి పోతున్న నాట్య రూపకాలకు పునర్వైభం కలిగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. టెక్నాలజీ, సోషల్ మీడియా ఆదారంగా కళాకారిణులు, డ్యాన్స్ అకాడమీలను ప్రోత్సహిస్తోందని చెప్పారు. నృత్యాన్ని ఒక వృత్తిగా తీసుకుని ముందుకు సాగే వారికి ఉపకారవేతనాలు అందచేస్తోందన్నారు. హైదరాబాద్ క్లాసికల్ డ్యాన్స్ ఫెస్టివల్ పేరుతో నిర్వహించే కార్యక్రమం ద్వారా సంప్రదాయ నాట్య రూపాయల విశిష్టతను చాటిచెప్పే అవకాశం కలిగిందని నిర్వహకులు తెలిపారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు 9వ తేదీ గడువు

### అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలి

### హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి లోకేశ్‌కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ శాసనమండలి ఓటరు నమోదు దరఖాస్తులు, అభ్యంతరాలు స్వీకరణ ఈనెల 9 వరకు గడువు ఉన్న నేపథ్యంలో అర్హులైన వారందరు ఓటరు నమోదు చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్ తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించినందున జాబితాలో పేర్లు తప్పుల సవరణకు, అర్హత ఉండి ఇప్పటి వరకు నమోదు చేసుకోనివారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు 6743 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారన్నారు ఓటరు నమోదుక ఓసం ఫారం.19, అభ్యంతరాలు, పేరు తొలగించుట కోసం ఫారం.7, తప్పొప్పుల సవరణ కోసం ఫారం.8, ద్వారా సంబంధిత అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ అధికారికి గానీ, డిజిగ్నేట్ అధికారికి ఈ నెల 9వ తేదిలోగా అందజేయాలని అనానద్రు. ఆన్‌లైన్‌లోగానీ నమోదు చేసుకోవాలన్నారు.

## సినిమా చూపిస్తూ మెదడుకు అరుదైన సర్జరీ

### గుంటూరులో బాహుబలి సర్జన్ అరుదైన రికార్డు

### మెదడులో భారీ కణితిని తొలగించిన వైద్యులు

**గుంటూరు మెడికల్, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** వారంలో పలుమార్లు ఫిట్స్‌తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ప్రాణాపాయంలో ఉన్న రోగికి గుంటూరు బహుబలి సర్జన్ గా పేరుగాంచిన సీనియర్ న్యూరాలజిస్టు డాక్టర భవనం హనుమ శ్రీనివాసరెడ్డి రోగి మెళకువలో ఉండగా మెదడుకు సర్జరీ విజయవంతం చేసి ప్రాణాలు రక్షించారు.వివరాలు ఇలా ఉన్నాయి ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం ఐటివరమ్ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీగా జీవనం సాగించే 45ఏళ్ళ గోపనబోయిన పెదఆంజనేయులు వారానికి పలుమార్లు ఫిట్స్ వచ్చేవి.ఈ క్రమంలో పలువురు వైద్యుల్ని సంప్రదించగా వారు మెదడులో కణితి ఏర్పడిందని క్లిష్టమైన సర్జరీ నిర్వహిస్తే మాట,చేతులు,కాళ్ళు పడిపోయే ప్రమాదముందని స్పష్టంచేశారు.ఈ క్రమంలో ఆంజనేయులును గత నెల 19న గుంటూరు అరండల్‌పేటలోని శ్రీ సాయి హాస్పటల్‌కు తరలించారు.న్యూరో సర్జన్ డాక్టర్ హనుమ శ్రీనివాసరెడ్డి ఎమ్మారై తదితర వైద్య పరీక్షలు నిర్వహించి మెదడులో మాట, చేయి,కాలును నియంత్రించే అతి సున్నిత భాగమైన ఫ్రంటల ప్రీ మోటార్ ఏరియా నుండి మిడిల్ ఫ్రాంటల గైరస్ వరకు 7.5సెంటీమీటర్ల సైజులో భారీ కణితి ఉన్నట్లు గుర్తించారు.రోగి మెళకువలో ఉండగా సర్జరీ నిర్వహిస్తే చేయి,కాలు,మాట కదలికలు తెలుసుకోవచ్చని ఆవేక్ (రోగి మెళకువలో ఉండగా) పద్ధతిని ఎంచుకున్నారు.నవంబర్ 25న కేవలం మెదడుకు మాత్రమే మత్తిచ్చి రెండు గంటలపాటు శ్రమించి కణితిని పూర్తిగా తొలగించారు.సర్జరీ సమయంలో రోగితో చేతి,కాలు,కదలికలు చేయిస్తూ త్రిడి న్యావిగేషన్ పరికరాన్ని వినియోగించి అత్యంత నైపుణ్యంతో సర్జరీ విజయవంతం చేశారు.నాలుగు లక్షల ఖరీదు చేసే ఆపరేషన్‌ను ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు.డాక్టర్ హనుమ శ్రీనివాస్‌రెడ్డి ఇప్పటికే బహుబలి,బిగ్ బాస్ రియాల్టీషోలు చూపిస్తూ రోగులకు బ్రైన్ సర్జరీలు నిర్వహించి బహుబలి సర్జన్‌గా అంతరా్జతీయ స్థాయిలో గుర్తింపు పొందారు.శనివారం రోగిని డిశ్చార్జి చేస్తున్నట్లు తెలిపారు.సర్జరీ నిర్వహించిన వైద్య బృంద సభ్యులు డాక్టర్ భవనం హనుమ శ్రీనివాసరెడ్డి,మత్తు వైద్యులు డాక్టర్ బొమ్మిశెట్టి త్రినాథ్,పీజీ వైద్య విద్యార్థి డాక్టర్ ఆకాష్‌లకు ఈ సందర్భంగా రోగి బంధువులు ధన్యవాదాలు తెలుపగా పలువురు వైద్యులు అభినందించారు.



## 232 మంది ఆర్టీసి డ్రైవర్లు హైదరాబాద్‌కు తిరుగుప్రయాణం

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి ఆర్టీసీ డ్రైవర్లు హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతున్నారు. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ డిపోల నుండి 232 మంది డ్రైవర్లు హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు.
అసలు విషయానికి వస్తే కరోనా నేపధ్యంలో హైదరాబాద్‌లో సిటీ బస్సులను సంస్థ యాజమాన్యం తగ్గించింది. దీంతో ఆ సీటీ బస్‌లకు డ్రైవర్లుగా పనిచేస్తున్న 232 మందిని జిల్లాలకు పంపించింది.
అయితే కరోనా నుండి కోలుకున్న నేపధ్యంలో హైదరాబాద్ నగరంలో తగ్గించిన బస్సులను రోడ్ల మీదకు పూర్తి స్థాయిలో నడిపేందుకు వీలుగా కొత్త బస్సులను కొనుగోలు చేస్తున్న తరుణంలో మళ్లీ వాటికి డ్రైవర్లు కావాల్సి ఉంది. దీంతో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోని ఆర్టీసీ డిపోలకు బదిలీ చేసిన వారందరరినీ తిరిగి హైదరాబాద్ నగరంలోని డిపోల్లో విధుల్లో చేరాల్సిందిగా యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.
వీరిని తక్షణం విధుల నుండి రిలీవ్ చేయాలని సంబంధిత రీజనల్ మేనేజర్లకు ఆదేశాలు పంపించింది. ఈ నేపధ్యంలో వీరంతా ఇప్పుడు హైదరాబాద్ నగరానికి తిరిగి చేరుకుంటున్నారు.

# శ్రీవారి ఆలయంలో సిబ్బంది దురుసుతనం!



## కాషన్ డిపాజిట్ నాలుగురోజులైనా రీఫండ్ కావడంలేదు : డయల్ యువర్ ఇఒలో భక్తులు

**తిరుమల, డిసెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామిని మహాలఘులో దర్శనం చేసుకుంటున్నా ,దర్శనానంతరం భక్తులు వెలుపలకు వచ్చే సమయంలో తోపులాట ఉందని, ఆలయంలో కొందరు సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారని శ్రీకాకుళంకు చెందిన లలిత, అనకాపల్లినుంచి అనంతాళ్వార్ ఫిర్యాదు చేశారు. ఈ ప్రశ్నలకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాధానంగా రోజుకు 90వేలమంది వరకు భక్తులకు వెంకన్న దర్శనం చేయిస్తున్నాం. వెండి వాకిలి వద్ద భక్తులను తిరిగి పంపేటప్పుడు తోపులాటలేకుండా చూస్తాం. ప్రవర్తనకు సంబంధించి సిబ్బందికి తగిన సూచనలిస్తామన్నారు. తెలంగాణా నుంచి వివేకానంద మాట్లాడుతూ అన్నదాన భవనంలో అన్నం సరిగా ఉండటం లేదు. గదులు ఖాళీచేసినాకాషన్ డిపాజిట్ మూడునాలుగు రోజులైనా రావడం లేదని తెలిపారు. దీనిపై ఇఒ సమాధానంగా ప్రస్తుతం టెండర్ ద్వారా బియ్యం కొనుగోలుచేస్తున్నాం. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన నాణ్యమైన బియ్యాన్ని రైతు సాధికార సంస్థ ద్వారా కొనుగోలుచేసి భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తాం. కాషన్ డిపాజిట్ భక్తులకు సరిగనే అందుతోంది. చెల్లింపుల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారు. వృద్ధులు, దివ్యాంగులు ఆన్‌లైన్‌లో ప్రత్యేక దర్శనాలు బుక్‌చేసుకున్న సమయంలో వరాహస్వామి విశ్రాంతి గృహాల్లో గదులు కేటాయించాలని హైదరాబాద్ నుంచి యాదగిరి కోరారు. ఈ ప్రశ్నకు స్పందించిన ఇఒ అవరమైన మేరకు పరిశీలించి తగిన విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. శనివారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఓ"కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి భక్తులు తమతమ సందేహాలు, సూచనలు తెలియజేశారు. మార్కాపురం నుంచి హరిబాబు, మచిలీపట్నం నుంచి సూర్యనారాయణ మాట్లాడుతూ తిరుమలకు నడచివచ్చే భక్తులకు త్వరగా దర్శనం కల్పించాలని కోరారు. దీనిపై ఇఒ సమాధానమిస్తూ తిరుపతిలో మూడు ప్రాంతాల్లో సర్వదర్శనం టోకెన్లు జారీచేస్తున్నాం. టోకెన్లు పొందిన భక్తులకు నిర్దేశిత సమయంలో దర్శనం కల్పిస్తున్నాం. ప్రొద్దుటూరు నుంచి యశ్వంత్ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేసే సమయం చెప్పమని కోరారు. త్వరలోనే తగిన వివరాలతో సమాచారం ఇస్తామని ఇఒ స్పందించారు. నెల్లూరునుంచి గిరీశం, తూర్పుగోదావరి నుంచి రామలక్ష్మి మాట్లాడుతూ ఆరునెలలుగా ఆన్‌లైన్‌లో అంగప్రదక్షణ టోకెన్లు ప్రయత్నిస్తున్నా దొరకడం లేదని తెలిపారు, ఈ ప్రశ్నకు ఇఒ ధర్మారెడ్డి సమాధానంగా రోజుకు 700 అంగప్రదక్షణ టోకెన్లు అందుబాటులో ఉంటాయి. టిక్కెట్లు తక్కువగా ఉండటంతో త్వరగా బుక్‌చేసుకోవడం జరుగుతుంది. విశాఖ నుంచి ఆదిత్య మాట్లాడుతూ సేవకు వచ్చామని, గదుల కోసం భక్తులు గంటల తరబడి వేచివుండటం గమనించానన్నారు. ఈ ప్రశ్నకు ఇఒ స్పందిస్తూ తిరుమలలో 7వేల గదులు ఉన్నాయని, 50శాతంగదులుఅడ్వాన్స్ రిజర్వేషన్ కోసం ఆన్‌లైన్‌లో ఉంచడం జరుగుతుందన్నారు. గదులపై కొంత ఒత్తిడి ఉంది. భక్తులు తిరుపతిలోనూ బసచేయవచ్చని తెలిపారు. కావలి నుంచి వీరాస్వామి మాట్లాడుతూ దాతలకుబ్రేక్ దర్శనం ఆలస్యమవుతోందని, శ్రీవాణి భక్తులతోబాటు పంపాలనికోరారు. ఇందుకు ఇఒ సమాధానంగా బ్రేక్ దర్శనంలో రాజ్యాంగపదవుల్లో ఉన్నవారిని, శ్రీవాణి ట్రస్ట్‌దాతలను, ఇతర దాతలను ప్రాధాన్యత ప్రకారం పంపడం జరుగుతుందని తెలిపారు.ఏలూరునుంచి రాము మాట్లాడుతూ యోగా దర్శనానికి సంబంధించి శిక్షణ ఇప్పించాలని అడిగారు. ఈ ప్రశ్నకు ఇఒ ధర్మారెడ్డి సమాధానంగా ఇప్పటికే ఎస్వీ వేదవర్సిటీ అధికారులతో చర్చించామని యోగాపై ప్రాక్టికల్ శిక్షణ ఇస్తామన్నారు.

## 17 నుంచి సుప్రభాతం స్థానంలో తిరుప్పావై

### టిక్కెట్ లేకుంటే వైకుంఠద్వార దర్శనానికి అనుమతి లేదు

### టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసం ఆరంభ సందర్భంగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి తెల్లవారుజామున నిర్వహించే మేల్కొలుపు సుప్రభాతసేవ స్థానంలో తిరుప్పావై ప్రవచనాలు మొదలవుతాయి. ఈనెల 17వతేదీ నుంచి జనవరి 14వరకు గోదాదేవి రచించిన తిరుప్పావై ప్రవచనాలు శ్రీనివాసుడికి పఠిస్తారు. ఆ నెల రోజులు ఏకంగా తెల్లవారుజామున తిరుప్పావై ప్రవచనాలతోనే గోవిందుడిని ఆలయ అర్చకులు, పరిచారికలు మేల్కొలుపుతారు. 2023 జనవరి 2వతేదీ నుంచి 11వరకు వైకుంఠద్వార దర్శనం పదిరోజులుపాటు కల్పించేందుకు, భక్తులకు దర్శనం చేయించేలా టిటిడి నిర్ణయించింది. రోజుకు 25వేల లెక్కన 10రోజులకు 2.50లక్షలు 300 రూపాయలు టిక్కెట్లు ఆన్‌లైన్ విడుదల చేస్తామని, ముందుగానే భక్తులు టిక్కెట్లు బుక్‌చేసుకోవచ్చని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. అలాగే రోజుకు 50వేల లెక్కన తిరుపతి, తిరుమల వాసులతో బాటు భక్తులకు 5లక్షల సర్వదర్శనం టోకెన్లు కేటాయిస్తామన్నారు. ప్రతిరోజూ 75వేల టిక్కెట్లు భక్తులకు అందుబాటులో ఉంటాయ న్నారు. దర్శన టిక్కెట్ ఉన్నవారిని మాత్రమే వైకుంఠద్వార దర్శనానికి అనుమ తించడం జరుగుతుందని, దర్శన టిక్కెట్ లేని భక్తులు తిరుమలకు రావచ్చుగానీ దర్శనం కల్పించలేమ న్నారు. శనివారం ఉదయం తిరుమల అన్నమ య్య భవనంలో 'డయల్ యువర్ ఇఒ' కార్య క్రమం అనంతరం మీడియాతో ఇఒ ధర్మారెడ్డి టిటిడి చేపట్టే కార్యక్రమాలపై మాట్లాడారు.

# శనీశ్వరునికి విశేషాభిషేకాలు



**శ్రీకాళహస్తి, డిసెంబరు 3, ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో భక్తుల రద్దీ పెరుగుతుంది.ఈ నేపధ్యంలో శనివారం ఆలయంలో విపరీతమైన రద్దీ ఏర్పడింది. ముఖ్యంగా శనీశ్వరాభిషేకాలకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.శనివారం ఉదయం నుంచి ఆలయంలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. కాలసర్పదోష నివారణ పూజలకు భక్తులుక్యూకట్టారు.ఉదయం నుంచి భక్తుల రద్దీతో పాటు రాహుకాల సమయంలో శనీశ్వరాభిషేకాలకు కదలి వచ్చారు. సాధారణంగా ఏ ఆలయంలో కూడా శనీశ్వరునికి విగ్రహం లేదు.కానీ దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విగ్రహాన్ని ఏర్పాటు చేయటమే కాకుండా బంగారు, వెండి ఉరువులు తయారు చేయించారు. శనివారం నాడు ఇక్కడ రాహుకాల సమయంలో అభిషేకాలు జరిపించుకోవటానికి హాజరౌతున్నారు. తమిళనాడు, అటు కర్నాటకల నుంచి భక్తులు సునామిలా వచ్చారు. శనివారం ఉదయం నుంచి ఇసుకేస్తే రాలనంత రద్దీ ఏర్పడింది. తిరుమలేశుని దర్శనానికి వస్తున్న భక్తులు అక్కడ ఇబ్బందులు ఎదుర్కొనటంతో సమీపంలోని శైవక్షేత్రంలో వెలసిన వాయులింగేశ్వరుని దర్శించుకుంటే మంచిదని భక్తులు కదలి వచ్చారు. భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో ఆలయ ఇఒ విశెసాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సమీక్షిస్తూ అంతరాలయ దర్శనాన్ని రద్దు చేశారు. అంచనాలకు మించిన భక్తులు రావటంతో ఎప్పటికప్పుడు ఇఒ సమీక్షించుకుంటూ ఆలయంలోని తన ఛాంబర్ నుంచే ఆలయంలోపల ఉద్యోగులకు సూచనలిచ్చారు. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా చుట్టు పక్కల రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్రల నుంచి విశేష సంఖ్యలో భక్తులు కదలి వచ్చి హర హర మహాదేవుని దర్శించుకున్నారు. జిల్లాలోని పుణ్యక్షేత్రాలుగా తిరుమల, శ్రీకాళహస్తి, కాణిపాకం ప్రసిద్ధి చెందాయి.ఈ ఆలయాలకు దేశ నలుమూలల నుంచే కాకుండి విదేశీ భక్తులూ వస్తున్నా పొరుగున ఉన్న తమిళనాడు, కర్నాటకల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. రెండు రోజులుగా శివయ్య సన్నిధి భకక్తులతో కిట కిట లాడింది. కలియుగ దైవం వెంకటేశ్వరస్వామిని దర్శనం కష్టంగా మారింది. దాంతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం చేసుకుందామని భక్తులు కదలి వచ్చారు. రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు కొనుగోలుకు క్యూలైన్లలో గంటలు కొద్ది నిరీక్షించాల్సి వచ్చింది. క్యూలైన్లలో భక్తులకు కనీస సదుపాయాలు లేకుండా ఇబ్బందులు పడే బదులు తిరుమలలోలా సెల్లార్లు ఏర్పాటు చేస్తే బయటే భక్తులకు కనీస సదుపాయాలు అందించే అవకాశం ఉంటుందని భక్తులు సూచిస్తున్నారు. .వాయులింగేశ్వరుని దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా సుదర్శనం కోసం ఆలయ ఇఒ, సిబ్బంది సేవలు అభినందనీయం. క్యూలైన్లలోనూ గేట్ల వద్ద సిబ్బంది జవాబుదారి తనంతో పని చేశారు.వచ్చిన భక్తులు క్యూలైన్లలో నిరీక్షించకుండా వేగంగా దర్శనం చేయించారు. సాయంత్రం రాహుకేతుదోష నివారణ మండపాల వద్ద భక్తులు బారులు తీరి కనబడ్డారు.

### రికార్డుస్థాయిలో రాహు కేతుదోష నివారణ పూజలు

అమావాస్య సందర్భంగా శనివారం ఆలయం రాహుకుతుదోష నివారణ పూజల కోసం పడిగాపులు పడ్డారు. శనివారం అమావాస్య కావటంతో శనీశ్వరాలయం వద్ద అభిషేకాలకు భక్తులు పడిగాపులు పడ్డారు.ఉదయం నుంచి ఎటు చూసినా రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తుల తిప్పలు కనబడింది. ఇక ఆలయానికి భక్తి శ్రద్దలతో వస్తున్న జనాన్ని దళారులు ఎంత దోచుకోవాలో అంత దోచుకున్నారు. ఆలయ ఆవరణలో ఎటు చూసినా దళారులే దర్శనమిచ్చారు. ఇక్కడకు వచ్చిన వారు దళారుల చేతుల్లో విఐపిలుగా మారారు. ఆలయం ఓ వ్యాపార సంస్థగా మారింది. ఎవరు సిబ్బందో ఎవరో దళారో? తెలియని దుస్థితి చోటు చేసుకుంది.ఇక్కడి దళారులు రాజకీయ పార్టీ సిఫార్సులతో కొనసాగుతున్నారు. దాంతో అధికారులు కూడా ఏమి చేయలేని దుస్థితి చోటుచేసుకుంది.

తెలంగాణ ప్రభుత్వం
సత్తుపల్లి మునిసిపాలిటీ - ఖమ్మం జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన మరియు కొటేషన్ ప్రకటన నిట్ నెం.E/SPL/131/2022, తేది: 03.12.2022
1) మొత్తం పని విలువ 12.00 లక్షలు, 2) బిడ్ డాక్యుమెంట్ దాఖలు ప్రారంభ తేది: 05.12.2022 మ.1.00 గం.వద్ద, 3) బిడ్ డాక్యుమెంట్‌ల దాఖలు ముగింపు తేది: 12.12.2022 మ.1.00 గం.వద్ద, సత్తుపల్లి మునిసిపాలిటీ ఈ క్రింది ఐటమ్‌లకు కొటేషన్ కోరుతోంది, 1) TMC నంది వర్ధనం మొక్కలు (9x11) సైజ్, 3 అడుగుల ఎత్తు మరియు మద్రాస్ కనకాంబరం (9x11) సైజ్, 3 అడుగుల ఎత్తు, 2) బస్తీ దవాఖానాకు ఫర్నీచర్ మరియు ప్రయోగశాల పరికరాలు వగైరా. ఎటువంటి విచారణలకైనా కె. సుజాత, సత్తుపల్లి మునిసిపాలిటీ కమిషనర్‌ను సంప్రదించవచ్చును. సెల్ నం.8008801220, 9030613631, మెయిల్: npsathupalli@gmail.com మరియు npsathupalli2@gmail.com
సం/- మునిసిపల్ కమిషనర్, సత్తుపల్లి మునిసిపాలిటీ, ఖమ్మం జిల్లా, T.S.
DIPR.No.9738-PP/CL/Advt/1/2022-23, తేది: 03.12.2022

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
1) CE(R&B)D&P, LWE, RSW, QC Admn.& RR NIT No.2050/36/2nd call/CE(D&P, LWE, RSW, QC, Admn.&RR)/LWE/EE/DEE/AEE2/2022-23 తేది: 01.12.2022. ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2022-23 సంవత్సరానికి RCPLWEA పథకం క్రింద ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా రెండు (2) బ్రిడ్జి పనులకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. 2) టెండర్ల స్వీకరణకు చివరి తేదీ: 13.12.2022న సా.4.00గం.ల వరకు లేదా ముందుగా. టెండరుదారులు టెండర్ షెడ్యూల్స్‌ను ఇ-మార్కెట్‌ప్లేస్ https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
సం/-. చీఫ్ ఇంజనీర్ (R&B) తరఫున, D&P, LWE,RSW,QC,Admn.&RR.
DIPR.No.2521-DP/CL/Advt/1/2022-23 తేది: 03.12.2022

తెలంగాణ ప్రభుత్వం
మిషన్ భగీరథ విభాగం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నెం.T3/Tenders/08 TO 16/2022-23, తేది: 03.12.2022
పనుల సంఖ్య (09) పనుల పేరు: దిగువ సంతకందారునిచే మహబూబ్‌నగర్ జిల్లాలో 2 BHK ఇళ్లకు త్రాగునీటి సరఫరా ఏర్పాటు, మొత్తం ECV: 1.74 కోట్లు, టెండర్ డాక్యుమెంట్లు 09.12.2022 నుండి 23.12.2022 వరకు అందుబాటులో ఉంటాయి. టెండర్ల స్వీకరణ తేది: 23.12.2022 సా.5.00 గం. వద్ద, టెండర్ తెరుచుట 24.12.2022 ఉ.11.00 గం.వద్ద. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం నుండి పొందవచ్చును. సం/- సూపరింటెండింగ్ ఇంజనీరు, మహబూబ్‌నగర్
DIPR.No.2529-DP/CL/Advt/1/2022-23, తేది: 03.12.2022

దేవాదాయ ధర్మాదాయ శాఖ-తెలంగాణ ప్రభుత్వం
శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానము-పాలెం, బిజ్నపల్లి మండలం-నాగర్ కర్నూల్ జిల్లా
బహిరంగ వేలము ప్రకటన
నెం.32/SVSD/2022 తేది: 30.11.2022
సదరు దేవస్థానములో "కొబ్బరి కాయలు & పూజాసామాగ్రి అమ్ముకొను హక్కు" మరియు "తలనీలాలు సేకరించుకొను హక్కు" కాలపరిమితి తేది: 10.01.2023 నుండి 09.01.2024 గురించి బహిరంగ వేలములు తేది: 15.12.2022 గురువారం ఉదయం గం.10.00 లకు నిర్వహించబడుచున్నవి. ఆసక్తిగలవారు నిర్ణీత డిపాజిట్ చెల్లించి పాల్గొనవలసినదిగా కోరనైనది. వివరములకు మొబైల్ నెం. 8074776229 / 9000128342 సంప్రదించగలరు. సం/- కార్యనిర్వహణాధికారి
DIPR.No.9742-PP/CL/Advt/1/2022-23, తేది: 03.12.2022

The Singareni Collieries Company Limited
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM-507101, Telangana.
E-PROCUREMENT TENDER NOTICE
Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://www.scclmines.com

| NIT/Enquiry No.- Description/Subject - Last date and time for Submission of bid(s) |
|---|
| E142200321 - Transportation of Coal from Kistaram OCP Coal yards to Bunker No.7 of JVR B CHP on weight basis for a period of 2 years - 05.12.2022- 15:00 Hrs. |
| E142200292 - Hiring of 15 Nos. of trucks of not less than 28T capacity for transportation of coal / bottom ash from different Mines / Plants of SCCL to CHPs/ Mines and wharf loading platforms of Bellampalli region for a period of 2 years on kilometer basis- 08.12.2022- 15:00 Hrs. |
| E092200333 - Procurement of PSCC Poles on Rate Contract Basis for a period of two years -14.12.2022- 17:00 Hrs. |
| E142200303 - Excavation, Loading, Transportation and delivering of Sand from Chennur sand quarry to Kasipet Mine for a period of 2 years - 15.12.2022- 15:00 Hrs. |
| E012200343 - Procurement of various types of NFLP Controllers for use at Under Ground Mines of SCCL -15.12.2022- 17:00 Hrs. |
| E042200325 - Procurement of 15, 20 and 25MM MS GI Pipes - 22.12.2022- 17:00 Hrs. |
| E052200134 - Procurement of Lathes and other machines for Central Workshop, Main Workshop and Area Workshops of SCCL - 23.12.2022- 17:00 Hrs. |
| E102200340 - Procurement of NFLP Power Transformers - 23.12.2022-17:00 Hrs. General Manager (Material Procurement) |
| NIT/Enquiry No.- Description / Subject / Estimated Contract Value - Last date and time |
| CRP/CVL/MMR/TN-56/2022-23, Dt.26.11.2022 - Construction of outdoor and indoor substation for installation of 300 HP submersible pumps for KK-1 incline at Chatlapur, Mandamarri Area, Mancherial Dist., Telangana State - Rs.57,33,092/- 12.12.2022- 4:30 P.M |
| CW/KGM/e-49/2022-23, Dt.25.11.2022 - Repairs to flooring in Cement Godown and replacement of damaged AC roof sheets including Doni for Shoes Godown, Material Storage Godown and Escort shed in Central Stores at Kothagudem Corporate, Bhadradri Kothagudem District, Telangana State - Rs.36,28,933/- 12.12.2022- 4:00 P. M. General Manager (Civil) |
| CW/STPP/E-02/T-05/(5th Call)/2022-23, Dt.21.11.2022 - Miscellaneous civil works in main plant area for a period of one year at STPP, Jaipur (V&M), Mancherial District, Telangana Stae- Rs.26,74,376/- 09.12.2022-4:30 P.M. AGM (Civil) / STPP |
| CW/RD/e-63/2022-23, Dt.24.11.2022 - Construction of 1.00 Lakh gallons filter bed chamber at sathupalli township, Ayyagaripeta, Sathupalli, Kothagudem Area-Rs.37,42,298/- 09.12.2022- 4:30 P.M. AGM (Civil) / KGM |
| RG-III/CVL/ET-59/2022-23 - Dismantling and laying of MS/GI pipe lines (Including nuts and bolts) in RGOCP-II quarry in OCP-II, RG-III Area. Godavarikhani, Peddapalli (Dist), Telangana State- Rs.28,83,360/- 07.12.2022-4:30 P.M AGM (Civil) / KGM |
| PR/2022-23/MP/CVL/57 |
| DIPR.No.9757-PP/CL/Advt/1/2022-23. Dt: 03.12.2022 |

రాష్ట్రంలో వచ్చే ఏడాది కొత్తగా ఏర్పాటు చేయనున్న 9 మెడికల్ కాలేజీల్లో3,897 పోస్టులను భర్తీ చేసుకోవడానికి అనుమతినిస్తూ ఆర్థికశాఖ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. ఒక్కో మెడికల్ కాలేజీకి వివిధ కేటగిరీల్లో కలిపి 433 పోస్టులను మంజూరు చేసింది. రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, వికారాబాద్, ఖమ్మం, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, కొమురం భీమ్ ఆసిఫాబాద్, జనగాం, నిర్మల్ జిల్లాల్లో మెడికల్ కాలేజీలు, వాటి అనుబంధ ఆసుపత్రుల కోసం ప్రభుత్వం పోస్టులనుమంజూరు చేసింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తరువాత ప్రారంభించిన 12 మెడికల్ కాలేజీలు సహా,కొత్తగా ఏర్పాటు చేయబోయే 9 మెడికల్ కాలేజీల కోసం ఇప్పటివరకు డైరెక్టర్ ఆఫ్



మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోమొత్తం 15,476 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు కేవలం 5మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవి.. రాష్ట్రం ఏర్పడిన వెంటనే సీఎం కేసీఆర్ మహబూబ్ నగర్, సిద్దిపేట, నల్గొండ, సూర్యాపేటలో 4 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారు. తరువాత మరో 8 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 17 మెడికల్ కాలేజీలు ఉన్నాయి. నవంబర్ 15న రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటైన 8మెడికల్ కాలేజీల మూలంగా అదనంగా 1150 మెడికల్ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. 2014లో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 850 సీట్లు ఉండగా ఈ ఏడాది వాటి సంఖ్య 2790కి చేరింది.

# తెలుగు రాష్ట్రాల్లో ఉద్యోగాల జాతర

**నాగమణీంద్ర పల్లాపు**

ఏడాదిలోపు ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇటు తెలంగాణాతో పాటు.. అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్రభుత్వ ఉద్యోగాల జాతర ప్రారంభమైంది. ఎన్నికలకు ముందు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసే తద్వారా ఎన్నికల్లో లబ్ది పొందడం కోసం రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నాయి. అందులో భాగంగానే రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లు వెలువడుతున్నాయి. ఎంతో కాలంగా ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు శుభవార్తలను అందిస్తున్నాయి. తెలంగాణాతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లు వెలువడుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం ఆయా సంస్థల ద్వారా నోటిఫికేషన్లు వెలువడుతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం కోసం రెండు రాష్ట్ర ప్రభుత్వాలు నోటిఫికేషన్లను జారీ చేస్తున్నాయి. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో 503 పోస్టులకు గ్రూప్–1 నోటిఫికేషన్‌ను జారీ చేయగా 16వేలకు పైగా పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టులకు నోటిఫికేషన్లు వెలువడి ప్రిలిమ్స్ పరీక్షను సైతం నిర్వహించారు. డిసెంబర్ 1న 9168 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం గ్రూప్–4 నోటిఫికేషన్ సైతం వెలువడింది. అటు ఆంధ్రప్రదేశ్‌లో 6511 పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది. అలాగే వైద్య, ఆరోగ్యశాఖలో 1507 పోస్టుల భర్తీకి సైతం నోటిఫికేషన్ వెలువడింది. త్వరలో రెండు రాష్ట్రాల్లోనూ మరికొన్ని నోటిఫికేషన్లు వెలువడే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా గ్రూప్–1 నోటిఫికేషన్‌ను ఈ ఏడాది ఏప్రిల్‌లో జారీ చేశారు. గ్రూప్–1 నోటిఫికేషన్‌ను జారీ చేసి ప్రిలిమ్స్ పరీక్షను సైతం నిర్వహించింది. 503 పోస్టుల కోసం గ్రూప్–1 నోటిఫికేషన్‌కు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ) ఏప్రిల్‌లో జారీ చేయగా పరీక్ష కోసం 3,80,081 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 2,86,051 మంది పరీక్షకు హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన ఫైనల్ కీని టీఎస్‌పీఎస్‌సీ విడుదల చేసింది. ఈ నెల 5 నుంచి అభ్యర్థులు తమ రెస్పాన్స్ షీట్స్‌ను సైతం వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని కమిషన్ ప్రకటించింది. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారికి ఫిబ్రవరి, మార్చి నెలల్లో మెయిన్స్ పరీక్షలను నిర్వహించే అవకాశం ఉంది. అలాగే రాష్ట్రంలోని పోలీస్ శాఖలో సుమారు 16వేలకు పైగా కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టులకు కూడా ఇప్పటికే తెలంగాణ స్టేట్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్‌ను జారీ చేసి ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించి




ఫలితాలను ప్రకటించింది. వారికి ఈ నెల 8 నుంచి దేహదారుడ్య పరీక్షలను నిర్వహించి అనంతరం మెయిన్స్ పరీక్షను నిర్వహించనున్నారు. గ్రూప్–1, పోలీస్ రిక్రూకట్ పోస్టులు కాకుండా తెలంగాణలో గురువారం 9168 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం గ్రూప్–4 నోటిఫికేషన్‌ను సైతం టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో కొద్ది రోజుల క్రితం గ్రూప్–2, 3,4 ఉద్యోగాల్లో వివిధ ఉద్యోగాలను చేర్చుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.ఉత్తర్వులు ఇచ్చిన వారం తిరగక ముందే 9168 పోస్టులకు గ్రూప్–4 నోటిఫికేషన్‌ను సైతం జారీ చేశారు. ఇక మిగిలిన గ్రూప్–2, 3 పోస్టుల భర్తీకి సంబంధించి కూడా త్వరలోనే నోటిఫికేషన్లు వెలువడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇవి కాకుండా ప్రభుత్వ వైద్య కాలేజీలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, ఇతర సిబ్బంది భర్తీ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో 9 కొత్త మెడికల్ కాలేజీల్లో 3897పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం తెలుపుతూఈ నెల 1వ తేదీన ఉత్తర్వులు ఇచ్చింది. త్వరలోనే వీటి భర్తీకి సంబంధించి తెలంగాణ స్టేట్ మెడికల్ అండ్ హెల్త్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్‌ను జారీ చేసే అవకాశం ఉంది.తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వశాఖల్లో గ్రూప్–4 స్థాయిలో ఉన్న ఉద్యోగాలను గుర్తిస్తూ వాటి భర్తీకి ఆర్థిక శాఖ అనుమతించి వారం తిరగక ముందే వాటి భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది. రాష్ట్రంలోని 9168 గ్రూప్–4 పోస్టుల భర్తీకి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ)గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలోని 25 ప్రభుత్వ శాఖల్లో ఉన్న 9168 గ్రూప్–4 పోస్టుల భర్తీకోసం నోటిఫికేషన్ నవంబర్ 19/2022ను టీఎస్‌పీఎస్‌సీ గురువారం జారీ చేసింది. ఇందుకు సంబంధించి ఆన్‌లైన్‌లో ఈ నెల 23నుంచి జనవరి 12, 2023 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. గ్రూప్–4కి సంబంధించిన ఖాళీల వివరాలు, వయోపరిమితి, వేతనం, విద్యార్హతలు తదితర పూర్తి వివరాలను కమిషన్ వెబ్‌సైట్‌లో ఈ నెల 23 నుంచి పొందపర్చనున్నారు. గ్రూప్–4 దరఖాస్తులను ఈ నెల 23 నుంచి జనవరి 12 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. పరీక్షను ఏప్రిల్ లేదా మే నెలలో నిర్వహించనున్నట్టు కమిషన్ పేర్కొంది. పరీక్షను అబ్జెక్టివ్ టైప్‌లో నిర్వహించనున్నట్టు స్పష్టం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లోని 9168 గ్రూప్–4 పోస్టుల భర్తీకి అనుమతిస్తూ ఆర్థిక శాఖ గత శుక్రవారం(నవంబర్ 25)న జీవో ఎంఎస్ నంబర్ 175ను జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 9168 పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పద్ధతిలో భర్తీ చేయనున్నారు. గ్రూప్–4లో భర్తీ చేయనున్న పోస్టులకు సంబంధించిన శాఖలు ఆయా పోస్టుల భర్తీ కోసం అవసరమైన పూర్తి వివరాల కోసం టీఎస్‌పీ ఎస్‌సీ వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులను కోరింది. వీటి కోసం కమిషన్ ఆయా శాఖల ఉన్నతాధికారులతో గత రెండు, మూడు రోజులుగా సమావేశాలను నిర్వహించింది. వివిధ శాఖల అధికారుల నుంచి తీసుకున్న వివరాల మేరకు గ్రూప్–4 ద్వారా రాష్ట్రంలో 9168 పోస్టులను భర్తీ చేయడానికి టీఎస్‌పీఎస్‌సీ గురువారం నోటిఫికేషన్‌ను జారీ చేసింది. గ్రూప్–4 ఉద్యోగాల్లో 6859 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, 1862 వార్డ్ ఆఫీసర్ పోస్టులు,429 జూనియర్ అకౌంటెంట్ పోస్టులు, మరో 18 జూనియర్ ఆడిటర్ పోస్టులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలీసు ఉద్యోగాల భర్తీకి ఏపీ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్‌ను జారీ చేసింది. 6100 కానిస్టేబుల్ (3580 సివిల్, 2520 ఏపీఎస్పీ) 411 ఎస్ఐ (315 సివిల్, 96 రిజర్వు) పోస్టుల భర్తీకి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్‌ను జారీ చేసింది. పోలీస్ కానిస్టేబుల్ పరీక్షకు జనవరి 22న ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించనుండగా ఎస్ఐ పోస్టులకు ఫిబ్రవరి 19 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించనున్నా రు. అనంతరం ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టు నిర్వహించి అనంతరం మెయిన్ పరీక్షను నిర్వహించనున్నారు. త్వరలోనే ఏపీలో గ్రూప్–1కి సంబంధించిన నోటిఫికేషన్‌తో పాటు మరికొన్ని ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు వెలువడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ●

హర్యానా

# తిరోగమనం!

**ఎ.వి.వి ప్రసాద్**

ఎన్నికల వ్యూహాలలో ఆరితేరిన బిజెపికి ఎక్కడైనా పరాజయం పొందడమంటె అది అశనిపాతం వంటిదే. ముఖ్యంగా, అధికారంలో ఉన్న చోట ఎదురుదెబ్బలు తగిలితే అది మరింతగా ప్రతీకార కాంక్షను పెంచుతుంది. హర్యానాలో తాజా రాజకీయ పరిస్థితిని పరిశీలిస్తే ఇదే దృశ్యం కనిపిస్తుంది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఘనమైన మెజారిటీని సాధించి అధికారంలోకి వచ్చిన బిజెపికి తాజాగా జరిగిన జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఊహించలేనటువంటి ఎదురుదెబ్బతగిలింది. చాలా సునాయాసంగా గెలుపు గుర్రం ఎక్కుతామనుకొన్న చోట పరాజయభూతం ప్రత్యక్షమైంది. ముఖ్యమంత్రిగా ఉన్న మనోహర్‌లాల్ ఖట్టర్ ఈ ఫలితాలను చూసి దిగ్భ్రాంతి చెందినట్లే కనిపిస్తోంది. ఎందుకంటే ఈ ఎన్నికలను ఆయన చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకొనడంతో ఫలితాలు మరింతగా బాధిస్తున్నాయి. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రంలో ఓటర్లు, బిజెపికి అనూహ్యమైన షాక్ ఇచ్చారు. పొరుగున గల పంజాబ్‌లో తిష్ట వేసిన 'ఆప్' హర్యానా జడ్‌పి ఎన్నికల్లో కూడా తన ప్రభావం బలంగా చూపడంతో గుజరాత్ తరహాలోనే ఇక్కడా ముక్కోణపు పోటీ తప్పదనే అనిపిస్తుంది. బిజెపికి చాలా పట్టు ఉన్న జిల్లాలలోనే ఓడిపోవడం ఆ పార్టీ నేతలకు సైతం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. మొత్తం 102 స్థానాలకు పోటీ చేసిన బిజెపికి 22 సీట్లు మాత్రమే రాగా, ఆప్‌కు 15, ఐఎన్ఎల్‌డికి 12 సీట్లు వచ్చాయి. ప్రధానప్రతిపక్షమైన కాంగ్రెస్ గాని, బిజెపికి మిత్రపక్షమైన జననాయక్ జనతా పార్టీ గాని ఈ ఎన్నికల్లో పార్టీ గుర్తులపై పోటీ చేయకపోవడం అధికార పార్టీకి లాభం చేకూర్చవచ్చునుకున్నారు కానీ, మరింత నష్టం కలిగించడంతో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. 22 జిల్లా పరిషత్‌లలోని 411 మంది సభ్యుల ఎన్నిక కోసం ఈ పోలింగ్ జరిగినా, అధిక శాతం ఫలితాలు ఇండిపెండెంట్లకే అనుకూలంగా రావడంకూడా అందరిని దిగ్భ్రాంతికి గురి చేసింది. స్థానిక ఎన్నికల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపైగాని, లోక్‌సభ ఎన్నికలపై గాని ఉండబోదని ముఖ్యమంత్రి ఖట్టర్ మనసుకు సరిద్దిచెప్పుకున్నా మోగుతున్న పరాజయగంటలు మాత్రం చాలా ఎక్కువ సౌండ్‌తోనే వినిపిస్తున్నాయి. ఆప్ 100కుపైగా సీట్లలో పోటీ చేసి 15 సాధించగా, 72 చోట్ల బరిలోకి దిగిన 'ఇండియన్ నేషనల్ లోక్‌దళ్‌పార్టీ' (ఐఎన్ఎల్‌డి)12 సీట్లలో జయకేతనం ఎగురవేసింది. ఇటీవల మూడు దశాబ్దాలుగా జరిగిన జడ్‌పి ఎన్నికల ఫలితాలు గత ఆదివారం (27,నవంబరు) విడుదలైనప్పటి నుంచి రాజకీయ పరిణామాలు చాలా ఆసక్తికరంగా మారుతున్నాయి.



మనోహర్ లాల్ ఖట్టర్

ఈ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు 350 చోట్లవిజయఢంకా మోగించడం కూడా అనూహ్య పరిణామమే. 15 జిల్లాలలో 151 మంది బిజెపి మద్దతుతో గెలిచారనీ, వారంతా తమ మద్దతుదారులేననీ బిజెపి చెబుతోంది. గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థులను బరిలోకి దింపి గెలిచిన తర్వాత వారిని తమ పార్టీల్లో చేర్చుకొని ఆ బలం తమదేనని ఆయా పార్టీలు చెబుతూంటాయి. వాటిలో ముఖ్యంగా బిజెపి, కాంగ్రెస్‌లకు ఈ విద్య బాగావచ్చు. అందుకే కాంగ్రెస్ తన గుర్తుతో ఒక్క అభ్యర్థిని కూడా పోటీ చేయనివ్వలేదనిపిస్తుంది. గెలిచిన ఇండిపెండెంట్లంతా తమవారేనని అటుబిజెపి,ఇటు కాంగ్రెస్ కూడా చెప్పుకొంటున్నాయి. ఆ పార్టీలు చెబుతున్నట్లు అందరూ కాకపోయినా, కొందరు మద్దతు దారులుండవచ్చు. కొందరిని ఆకర్షించే ప్రయత్నాలు ఆ రెండు పార్టీలూ చేస్తాయి. అప్పుడే మొదలు పెట్టాయి కూడా. స్థానిక అభ్యర్థులకు సైతం ఆ రెండుపార్టీలు పెద్దవలనే వేస్తున్నాయి. అయితే ఎన్ని చేపలు పడతాయో ఇంకొంచెం వేచి చూడాలి. ముఖ్యంగా సిర్సా,పంచకుల జిల్లాలలో బిజెపికి ఒక్కసీటు కూడా రాకపోవడంతో ఆప్రాంతాల ఇండిపెండెంట్లను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తోంది. ఆ రెండు జిల్లాలలో బిజెపి ఒక్కసీటునైనా సాధించలేకపోవడమేగాక, మరికొన్ని జిల్లాల్లో కేవలంనామమాత్రంగా మిగిలింది. రాష్ట్ర హోంమంత్రి అనిల్ విజ్ ప్రాతినిధ్యం వహిస్తున్న అంబాలాలో 15 సీట్లకు పోటీ చేసిన బిజెపి చివరికి రెండు సీట్లు మాత్రమే సాధించగలిగింది. కురుక్షేత్ర ఎంపి నయాబ్‌సింగ్‌సైని భార్య సుమన్ సైని ఓడిపోవడం కూడా అందరికి ఆశ్చర్యాన్ని కలిగించింది. అలాగే తనకు చాలా పట్టుఉన్న గురుగ్రామ్‌లో కూడా 10లో నాలుగు చోట్ల మాత్రమే బిజెపి విజయం సాధించింది. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ముఖ్యమంత్రి మనోహర్ లాల్‌ఖట్టర్ సొంత జిల్లా అయిన కర్నాల్‌లోని 25 జడ్‌పి సీట్లలో బిజెపి, ఐఎన్ఎల్‌డిలు ఒక్కొక్కసీటు సాధించగా, మిగిలినవన్నీ ఇండిపెండెంట్లు కైవసం చేసుకొన్నారు. ఇది బిజెపికి గట్టిదెబ్బ అనే చెప్పాలి. అలాగే కైతాల్లోని 21 సీట్లలో 20వరకు స్వతంత్రులే గెలుచుకున్నారు. యమునా నగర్, నుహ్,కురుక్షేత్రలో మాత్రం కొందరు విజయం సాధించగలిగారు. పార్టీ గుర్తుపై పోటీచేసి విజయం సాధించినవి 22 మాత్రమే అయినా తమ మద్దతుతో దాదాపు 300మంది ఇండిపెండెంట్లు గెలిచారనిబిజెపి చెబుతోంది.అయితే ఆ అంకెలు సబబుకాదనీ, బిజెపికి ఆదరణ బాగా తగ్గిందనీ కాంగ్రెస్,ఆప్ నేతలు అంటున్నాయి.జడ్‌పి ఫలితాలను బట్టి అంచనావేస్తే,అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి నష్టపోయే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తాయి.జజ్జర్, హిస్సార్, రేవారి, రోహ్‌తక్ వంటి జిల్లాల్లో పూర్తిగా ఇండిపెండెంట్లే విజయం సాధించారు. ఆ ఇండిపెండెంట్లు తర్వాత ఎవరి బుట్టలో పడతారన్నది వేరే విషయం. ప్రత్యక్షంగా కనిపిస్తున్నది మాత్రం అధికార బిజెపి బాగా బలహీన పడిందనే విషయం. ఇదే వాతావరణం కొనసాగితే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పరిస్థితి తారుమారు కావచ్చు. ఈ జడ్‌పి ఎన్నికలు బిజెపికి ఒక ప్రమాద ఘంటికగా చెప్పవచ్చు. బలహీన పడినచోట తిరిగి లేవగలిగితేనే ఖట్టర్ తలెత్తుకోగలుగుతారు. ●

దక్షిణాఫ్రికా

# అధ్యక్షుడికి నిరసన సెగలు!

**గన్ని మోహన్**

దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రాంపోసా భవిష్యత్తు ఇపుడు ప్రతికూల దిశలో నడుస్తోంది. అవినీతిని అంతమొందిస్తానని చెప్పి అధికార పగ్గాలు చేపట్టిన రాంపోసా తనకు చెందిన సంస్థలోనే మిలియన్లకొద్దీ డాలర్లు బయటపడటం, పైగా వాటిని దొంగలు తస్కరించుకునిపోగా వాటిపై ఇప్పటికీ స్పష్టత ఇవ్వకపోవడం వంటి అంశాలు రాంపోసా రాజకీయ భవిష్యత్తుపై అనిశ్చితిని సృష్టంచేస్తున్నాయి. తన గేమ్‌ఫామ్ నుంచి మిలియన్లకొద్దీ డాలర్లను తస్కరించుకుని పోయిన సంఘటనలో ఇవి దక్షిణాఫ్రికా అధ్యక్షుడివే అని చెప్పడానికి ఆధారాలు లభించడంతో ఇపుడు రాంపోసా భవిష్యత్తు అంతా సవాళ్లతో ఎదురీదే పరిస్థితి ఏర్పడింది. పార్లమెంటు స్పీకర్ నియమించిన ప్యానెల్ నివేదికలో ఇందుకు సంబంధించి తస్కరించుకుని పోయిన సొమ్ము రాంపోసా ఫాలాఫాలా గేమ్‌ఫామ్‌లోనిదేనని తేల్చారు. 2020లో జరిగిన ఈసంఘటన గత జూన్‌లో వెలుగులోకి వచ్చింది. అవినీతిని తుదముట్టించేంతవరకూ విశ్రమించనన్న హామీలపై అధికారంలోకి వచ్చిన రాంపోసా ఇపుడు ఈ సొమ్ముపై ఏం సమాధానం చెపుతారని విపక్షాలు ప్రశ్నలు గుప్పిస్తున్నాయి. గేమ్స్ అమ్మకాలతో వచ్చిన చిన్నపాటి మొత్తం మాత్రమేనని అధ్యక్షుడు చెపుతున్నప్పటికీ మిలియన్లకొద్దీ డాలర్లు అక్కడ లభించడంతో పలు విమర్శలకు తావిస్తోంది. పార్లమెంటు స్పీకర్ నియమించిన ప్యానెల్ నివేదికపై ఇపుడు పార్లమెంటులోనే చర్చించాల్సిన పరిస్థితి ఉంది. ప్యానెల్ ఇచ్చిన సిఫారసులపై చర్చించి తర్వాత నిర్ణయాలు తీసుకుంటే రాంపోసా అధ్యక్షపదవికే ఎసరు వస్తుందన్నది నిర్వివాదాంశం. రాంపోసా ఇప్పటివరకూ ఈ సొమ్ముపైనా, దొంగతనంపైనా ఎలాంటి స్పష్టమైన ప్రకటన చేయకపోవడం కూడా ఇదంతా ఆయన అక్రమంగా సంపాదించిన సొమ్ముకాదా అని ఆయన ప్రత్యర్థులు ధనుమాడుతున్నారు.దక్షిణాఫ్రికా కరెన్సీ ర్యాండ్ డాలరుతో పోలిస్తే నాలుగుశాతంకంటే ఎక్కువ క్షీణించింది. అంతేకాకుండా ఇప్పటికీ కరెన్సీ చెలామణి భారీ నష్టాలతోనే కొనసాగుతోంది. దక్షిణాఫ్రికా సావరిన్‌డాలర్ బాండ్లు కూడా ఈదొంగతనం ఫామ్‌గేట్ కుంభకోణంగాపేర్కొంటుండటంతో బాండ్ల విలువలు కూడా పడిపోయాయి. రాంపోసా ఈ వ్యవహారంతో తన పదవికి రాజీనామా చేస్తారని విస్తృతంగా ప్రచారం జరగడంతో కరెన్సీ క్షీణతతోపాటు బాండ్ల మార్కెట్ కూడా భారీగా నష్టపోయింది.దొరికిందే ఛాన్స్ అన్నట్లు దక్షిణాఫ్రికాప్రధాన విపక్షం డెమొక్రటిక్ అలయన్స్ సత్వరమే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ తెరపైకి తెచ్చింది. దీనితో ఇపుడు అధికారంలో ఉన్న ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఎఎన్‌సి) రాజకీయ సంక్షోభంలో చిక్కుకున్నట్లయింది.



సిరిల్ రాంపోసా

అక్కడితో ఆగకుండా రాంపోసా చర్యలు ఇన్వెస్టర్ల విశ్వాసాన్ని కోల్పోయేలాచేసాయని ఆఫ్రికాకు ఎక్కువగా పారిశ్రామికరంగ ఆధారిత ఆర్థిక వ్యవస్థ కీలకమని ఇపుడు రాంపోసా అవినీతిచర్యలవల్ల పెట్టుబడిదారుల్లో నమ్మకం సన్నగిల్లిందని విపక్ష కూటమి ఆరోపించింది. మాజీ అధ్యక్షుడు జాకబ్‌జుమా అవినీతి కుంభకోణాలతర్వాత వాటన్నింటికీ చెక్‌పెడతానని చెప్పి అధికారంలోకి వచ్చిన రాంపోసా ఇపుడు తానే స్వయంగా అవకతవకలు, అవినీతికి పాల్పడుతున్నట్లు ఆయన ఫాలాఫాలా గేట్‌ఫామ్‌లో లభించిన మిలియన్లకొద్దీ డాలర్ల సొమ్మేలే నిదర్శనమని ప్రతిపక్షం ఆయన్ను తూర్పారబడుతోంది. ఇపుడు ఈ ఫామ్‌గేట్ వ్యవహారానికి సంబంధించి పార్లమెంటరీ ప్యానెల్ ఇచ్చే నివేదిక కొంతమేర తమ ప్రభుత్వానికి చిక్కులు తెచ్చేదేనని విదేశాంగ మంత్రి నాలేడి పాండార్ అన్నారు. అంతేకాకుండా రాంపోసా కేబినెట్‌లోని ఇద్దరు మంత్రులు అయితే ఏకంగా అధ్యక్షుడు తక్షణమే రాజీనామాచేసి పదవి నుంచి దిగిపోవడం ఉత్తమమని డిమాండ్ చేస్తూ బహిరంగ వ్యాఖ్యలు కూడా చేసారు. రాంపోసా వ్యవసాయ క్షేత్రంలో జరిగిన దొంగతనానికి సంబంధించి మరింత లోతైన దర్యాప్తు జరుగుతోందని దేశంలోని అత్యున్నత పోలీస్ వ్యవస్థ హాక్స్ వెల్లడించింది. వాస్తవానికి అధికారంలోని ఎఎన్‌సి ఈనెలలోనే త్వరలో రానున్న ఎన్నికలకు సంబంధించి సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. రాంపోసాకు రెండోసారి అవకాశం వచ్చేందుకువీలుగా 2024 ఎన్నికల్లో మళ్లీ ఆయనే అధ్యక్షుడు అయ్యేవిధంగా పావులు కదిపింది. ఇపుడు రాంపోసాను పక్కనపెట్టే పరిస్థితి ఏర్పడుతోంది. గత ఎన్నికల్లో జాకబ్‌జుమా సతీమణి ఎన్‌కోసాజానా డ్లామినీ జుమా స్వల్పతేడాతోనే రాంపోసాపై ఓటమి చవిచూసారు.ఇపుడు మళ్లీ ఆమె పేరు విస్తృతంగా వినిపిస్తోంది.మరోపక్క రాంపోసా కేబినెట్ లోని పర్యాటక మంత్రి లిండ్వీ సిసులు ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ నేతగా తానే ఎన్నికవుతున్నట్లుగా విస్తృత ప్రచారం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో అధికారపార్టీ నిర్వహించే జాతీయ కార్యవర్గ సమావేశంలో ఎలాంటి నిర్ణయాలు వెలువడతాయోనన్న ఆందోళన రాంపోసా వర్గీయుల్లో నెలకొంది. ఒకవేళ రాంపోసాను మార్చాల్సిన పరిస్థితే వస్తే దక్షిణాఫ్రికాలో రాజకీయసంక్షోభం మళ్లీ పతాకస్థాయికి చేరుతుందని కూడా అంచనాలున్నాయి. ఎన్నికల పరిస్థితి అంటుంచితే పార్లమెంటు స్పీకర్ నియమించిన కమిటీ సిఫారసులను పార్లమెంటులో చర్చించి రాంపోసాపై చర్యలకు నిర్ణయిస్తే వెంటనే ఆయన్ను పదవీచుత్యున్ని చేసేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటవుతుంది. ఈ కమిటీకి అవసరమైతే రాంపోసాను తొలగించే అధికా రాలు కూడా ఉంటాయి. పార్లమెంటులో ఫాలాఫాలా గేట్ వ్యవహారంపై వచ్చిన పూర్తిస్థాయి నివేదికపై రాంపోసాకు ప్రతికూలత ఎదురైతే ఆయన తక్షణమే పదవి నుంచి అయినా దిగిపోవాలి లేదంటే ముందస్తు ఎన్నికలకయినా మొగ్గ చూపించాల్సి న పరిస్థితి ఎదురవుతోంది.అప్పటివరకూరాంపోసా రాజకీయ భవిష్యత్తు అనిశ్చితితోనే పయనిస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. ●

# గంధర్వహేల గాయకమణి ఘంటసాల



**రమాప్రసాద్ ఆదిభట్ల**

ఘంటసాల వెంకటేశ్వర రావు సినీ నేపథ్య గీతానికి, సంగీతానికి వన్నె తెచ్చిన పేరు. తన గళంతో సుమధుర రసవెన్నెలలు పంచిన పేరు. మహాఅద్భుతాలు సృష్టించిన పేరు. ఎన్నో గాన రస ఝురులను పారించిన పేరు. చిత్ర జగత్తుకు లభించిన అద్భుతాల మహాద్భుతం ఘంటసాల. మానవ రూప గంధర్వగాన అమరత్వం, అవ్యక్త పుణ్యరాగాల స్వరతంత్ర అనుభవాల అమలినత్వం ఘంటసాల. సినీ వినీలాకాశాన కలకాలం ధృవతారగా వెలిగే మహా నక్షత్రం ఘంటసాల. తెలుగు వారి ఇలవేల్పు శ్రీ వేంకటేశ్వరుడయితే, తెలుగు వారి గళవేల్పు ఘంటసాల అని అంటారో మహనీయుడు. ఏ శాపం కారణంగానో, మరి ఏ ఇతర కారణం చేతనో, ఏ గంధర్వుడో భువికి మానవునిగా వచ్చినట్లయితే, ఆ మానవాకారం, నిస్సందేహంగా కీ.శే ఘంటసాల వెంకటేశ్వరరావు అని చెప్పటం అతిశయోక్తికాదు. ఎందుకంటే గంధర్వ గానామృత వైశిష్ట్యాన్ని మనం కథలలో చదువుకున్నాం. స్వయంగా వినే అదృష్టం నోచుకోలేదు. అయితే ఘంటసాల గారి గానామృత రసఝురిలో తడిసిన ప్రతి ఒక్కరికీ, ఆ గంధ్వర గాన రసధుని అనుభవమవుతుంది. ఘంటసాల గళం మనల్ని తెలీని ఏవో లోకాల సరిహద్దులలో విహరింప చేస్తుంది.సంగీత గాన సరస్వతి రస సౌందర్య గళం ఘంటసాల సొంతం. సుస్వరాల తల్లి మధుపుంతలు ఘంటసాల గొంతులో తారాడుతాయి. మధుర రస తరంగాలలో మనల్ని ఓలలాడిస్తాయి. ఘంటసాల పాట ఎద లోతులలో పలకరింతల పులకరింతలను ప్రతిష్టింప చేస్తుంది. ప్రణవ రాగాల పున్నములు పూయిస్తుంది. సురాగాల సరాగాల స్వర సందోహం వినిపిస్తుంది. చిత్ర నేపథ్య గీత సంగీతాల విశ్వవిద్యాలయం ఘంటసాల. స్వరాల తల్లికి ఇచ్చే పవిత్ర నీరాజనం ఘంటసాల.ఘంటసాల పాట మధురోహల ఊట.ఘంటసాల పాట అమృతాల మూట. ఘంటసాల పాడిన ప్రతి పాట అజరామరమైన ఆనంద ఆస్వాదనల సంగీత తేట. ఘంటసాల పాట సుగంధ పరిమళాలు అందిస్తుంది. ఆనంద లోకాలలో మనలను ఊగిస్తుంది. ఏవో తెలీని మధుర లోకాలలో శ్రోతలను ఊరేగిస్తుంది. నీలిమేఘాల గాలి కెరటాల సంరంభం ఘంటసాల పాట. ఆనంద సుధాబిందువుల ఉత్తుంగ తరంగం, మకరంద తురంగం ఘంటసాల పాట. అవ్యక్తం కాని అనంత వ్యక్తీకరణ భావాలను ఎద లోయలలో పూయిస్తుంది. ఘంటసాల గొంతులో ఏ గీతమైనా భావావేశ సుగంధమవుతుంది. భావనామయ ప్రపంచ పరిగంధమవుతుంది. భావాతీత స్నిగ్ధ మనోహరమవుతుంది. పరిశుద్ధ అపూర్వ సౌందర్యమవుతుంది.ఘంటసాల అమోఘం.అమూల్యం. మరువలేని చెరపలేని సుందర స్వప్నం ఘంటసాల. సుగంధాల మధురోహాతుంపరులు చిలికే అనుభూతుల అనుభవాల కదంబం ఘంటసాల. భావ గీతమైనా, భావనా గీతమైనా, ప్రణవమైనా, ప్రళయమైనా,విరహమైనా, ప్రబోధ గీతమైనా,ఉద్యమ గీతమైనా, భక్తిపాటైనా, దేశభక్తి గీతమైనా, లలిత గీతమైనా, లాలిపాటైనా, జోల పాటైనా, జానపదమైనా, జ్ఞానపదమైనా, పద్యమైనా, గద్యమైనా, ఏదైనా అమరత్వపు అంచులను తాకించే అనుభవైక వేద్య ఆణిముత్యమే.గంధర్వ గానామృత అద్భుతమే. ఘంటసాల అందించిన భగవద్గీత, అలౌకిక ఆధ్యాత్మిక భావనామయ ధారాపాతం. ఆధ్యాత్మిక తరంగాల ఆలోచనాత్మక జలపాతం. ఈయన పాడిన భక్తి గీతాలు దేవాలయాలలో ప్రతి ఉదయం భక్తి తరంగాలను పంచుతుంటాయి. భక్తి ప్రపత్తులను నింపుతుంటాయి. భక్తులను మైమరపిస్తుంటాయి. ఇంతటి అమృత తుల్యమైన గళం, సంగీత స్వరం తెలుగువారి సొంతమవడం, తెలుగుజాతి చేసుకున్న ఎన్నో జన్మల సుకృతం.అందుకనే 'అతడు ప్రసన్న మధుర భావార్ధమూర్తి, సరస సంగీత సామ్రాజ్య చక్రవర్తి, లలిత, గాంధర్వ దేవతలు కొలువుదీరు, కలికి ముత్యాల శాల మా ఘంటసాల'అని అన్నారు కరుణశ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి. అతడు కోట్ల తెలుగుల ఎద అంచున ఊయల, తీయని గంధర్వ హేల గాయకమణి ఘంటసాల అని అన్నారు జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత డా.సి.నారాయణరెడ్డి. ఘంటసాల వారి కమనీయకంఠాన పలకనట్టి రాగమేది? ఘంటసాల గాన ధారలలోన తడియనట్టి తెలుగు ఎడద ఏది? అని కొనియాడేరు దాశరథి. స్వరంలో, గళంలో జీవన పథం లో జీవితాన్ని అర్థం చేసుకున్న విధంలో




నేడు ఘంటసాల జయంతి

విధానంలో, వృత్తియెడల నిబద్ధతలో, మానవ సంబంధాలు నెరపడం లోఘంటసాలకుఘంటసాలే సాటి. అందరినీ ఎంతో ఆప్యాయంగా ఆదరించే పెద్ద మనసు ఘంటసాలది. సినీ సంగీత సువర్ణ పథం. అద్భుతవరం ఘంటసాల.ఘంటసాల చలన చిత్ర సంగీత చరిత్రలో ఓ సువర్ణ అధ్యాయం. రెండు విషయాలను ఇక్కడ ప్రత్యేకంగా చెప్పక తప్పదు. పద కవితా పితామహుడు అన్నమయ్య తర్వాత తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మూలవిరాట్టుకి సమీపంలో గాన ప్రదర్శన ఇచ్చిన అదృష్టం ఒక్క ఘంటసాల గారికే దక్కింది. ఇక భగవాన్ సత్యసాయి బాబా ఓ సందర్భంలో ఘంటసాల గారితోనే 'నువ్వెవరివో నీకు తెలీదు బంగారూ. నీకూ నాకూ ఉన్న బంధం, సంబంధం నాకు మాత్రమే తెలుసు. నీకు తెలీదు బంగారూ! అని అన్నారు.పై రెండు సంఘటనలు దివి నుంచి భువికేతెంచిన గంధర్వుడు ఘంటసాల అని చెప్పేటందుకు నిదర్శనాలేమో అని చెప్పవచ్చు. ఘంటసాల 1922 డిసెంబర్ 4న సూర్యనారాయణ రావు (సూరయ్య) శ్రీమతి రత్తమ్మ పుణ్య దంపతులకు కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా చౌటపల్లిలో జన్మించేరు. విజయనగరం మహారాజా సంగీత నృత్యకళాశాలలో పత్రాయని సీతారామశాస్త్రిగారి దగ్గర శిష్యరికం చేసి, సంగీతంలో మెళకువలు నేర్చుకున్నారు. మధూకరం చేస్తూనే సంగీత శిక్షణ కొనసాగించేరు.'ఏ తల్లి అమృతహస్తం మొదటి సారి నా జోలెలో పిడికెడు మెతుకులు వేసిందో ఆ మహాతల్లికి జీవితాంతం నేను రుణపడి ఉంటాను' అన్ని అన్నారు ఘంటసాల. సీనియర్ సముద్రాల సలహాతో, చిత్రరంగంలో అవకాశాల కోసం ప్రయత్నాలు చేసేరు. గాలిపెంచల నరసింహారావు, సి.ఆర్ సుబ్బు రామన్ గార్లతో కలిసి పనిచేసేరు. పేకేటి శివరామ్ హెచ్.ఎమ్.వి స్టూడియో ద్వారా ఘంటసాల పాడిన ప్రైవేట్ గీతాలు రికార్డు చేసేరు.సుమారు 240 తెలుగు సినిమాలకు నేపథ్య గాయకుడిగా ఎన్నో పాటలు పాడేరు. చాలా చిత్రాలకు సంగీత దర్శకత్వం అందించేరు. 30 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం ఉత్తమ నేపథ్య గాయకుని అవార్డు అందుకున్నారు. ఈ ఘనత మరి ఏ గాయకునికీ దక్కలేదు. సంగీతంలోని మూడు అష్టపదాలను ఏక రూపంలో ఉంచగలిగే పూర్తిస్థాయి శ్రావ్యమైన శక్తివంతమైన స్వర శ్రేణి కలిగి ఉన్న, నేపథ్య గాయకులలో ఘంటసాల అగ్రగణ్యుడు అని ప్రముఖ సంగీత దర్శకుడు పెండ్యాల నాగేశ్వరరావు,ప్రముఖ గాయని పి. సుశీల ఘంటసాలను కొనియాడటం ఘంటసాల ప్రతిభాపాటవాలకు నిదర్శనం. హిందుస్తానీ, కర్ణాటక సంగీతాల శైలిలో అతి క్లిష్టమైన సవాల్ ఆయన శివ శంకరీ! శివానందల హరి" అనే పాటనూ, అలాగే 'రసిక రాజ తగువారము..' అనే పాటనూ, 'మాణిక్య వీణా' శ్యామలా దండకాలను ఒక్క టేకులో ఘంటసాల పాడేరని పెండ్యాల చెప్పేరు. శాస్త్రీయ సంగీతంలో ఎనలేని మంచి పట్టు ఉన్నప్పటికీ సినిమాకు శాస్త్రీయ సంగీతాన్ని ఎంతవరకు ఏరకంగా ఎక్కడ ఎలా వాడుకోవాలో తెలిసిన విజ్ఞత ఘంటసాలది. భారత మాతకు జేజేలు పాటలో ఒలికించిన దేశ భక్తి, గాంధీ పుట్టిన దేశమా ఇది?లో పలికించిన ఆవేశం, 'రానిక నీ కోసం చెలి' అంటూ ఒలికించిన మార్దవం,'సందేహింపకుమమ్మ రఘురాముని ప్రేమను సీతమ్మా', 'నారాయణ నీ లీల నవరస భరితం'లో పలికించిన తత్త్వం, 'మానవుడే మహనీయుడు' 'ఘనా ఘన సుందరా!లో స్రవించిన భక్తి, 'రారాక్రిష్టయ్య రారాక్రిష్టయ్య, 'హే క్రిష్ణా ముకుందా మురారి' తల నిండ పూదండ దాల్చిన రాణి' పుష్పవిలాపం' కుంతీ కుమారి', ఇలా ఎన్ని ఎన్నని చెప్పగలం?ఘంటసాల పాడిన ప్రతిపాటా, పద్యమూ ఓఆణిముత్యమే. ఓ అనర్ఘరత్నమే.ఓ ప్రత్యేక పద్ధతిలో పద్యాలను పాడి, వెండితెర మీద పద్యాన్ని వెలిగిపోయేలా చేసేరు ఘంటసాల.1970లో పద్మశ్రీ అవార్డు అందుకున్నారు.2003లో భారత ప్రభుత్వం ఘంటసాల స్మారకార్థం ఓ పోస్టల్‌స్టాంపు విడుదల చేసింది.ఈ గౌరవం దక్కించుకున్న దక్షిణాది సినీనేపథ్య గాయకుడు ఘంటసాల ఒక్కరే. తెలుగు,కన్నడ, తమిళ, మలయాళ, హిందీ, తులు భాషల్లో పాటలు పాడేరు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులుగా పనిచేసేరు. క్విట్ ఇండియా ఉద్యమంలో 18నెలల పాటు జైలు జీవితం అనుభవించేరు. బతికినంత కాలం పాడాలని, పాడగలిగినంతకాలం బతకాలని' కోరుకున్న అసమాన గాన సంగీత మూర్తి, గాన శేముషి ఘంటసాల. నిలువెత్తు సంస్కార దీప్తి ఘంటసాల. మంచి తనపు శేషకీర్తి ఘంటసాల. 1974 ఫిబ్రవరి 11న యాభైఏళ్లే చిన్న వయస్సులో మనందరినీ శాశ్వతంగా వదిలి, చెన్నైలో సంగీత కళామతల్లి ఒడిలో ఘంటసాల కలిసిపోయేరు. ఘంట సాల భౌతికంగా మన మధ్యన లేకపోయినా, ఘంటసాల గాత్రం మన హృదయాలను తడుముతూనే ఉంటుంది. అమృత ధారగా, ఆనందాల చారగా, పూబాలల గంధంలా, ప్రత్యూష సుగంధం లా, దివ్యానుభూతుల శోభలా, ఘంటసాల గానం మనకు వినిపిస్తూనే ఉంటుంది. ఆ పాటలలో ఘంటసాల కనిపిస్తూనే ఉంటారు. ●

# యుద్ధానికి, హింసకు భారత్ సర్వదా వ్యతిరేకం..

## కయ్యానికి కాలు దువ్వితే అందుకు సిద్ధమే:రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**బెంగళూరు, డిసెంబరు 3:** యుద్ధానికి, హింసకు భారత్ ఎప్పుడూ అనుకూలం కాదు, కోరుకోదు.. అయితే ఎక్కడైనా అన్యాయం, అణచివేత జరుగుతుంటే చూస్తూ తటస్థంగా ఉండబోదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పష్టం చేశారు. భారతదేశం ఇతరులను ఇబ్బందులకు గురిచేయదు.. అలాగే తమ దేశానికి ఇబ్బందులు కలిగిస్తే, భంగం కలిగిస్తే ఎంతమాత్రం సహించబోదని ఆయన శనివారం అన్నారు. తమ దేశం స్వభావం ఏమిటంటే.. అన్యాయం, అణచివేతపై తటస్థంగా ఉండదని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. బెంగళూరులో వసంతపురలోని అద్భుతమైన రాజాధిరాజ గోవింద దేవాలయం వద్ద ఇస్కాన్ వారు నిర్వహించిన గీతాదాన యజ్ఞ కార్యక్రమంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. కౌరవులు, పాండవుల మధ్య మహాభారత యుద్ధానికి దారితీసిన పరిస్థితులను ఆయన వివరించారు. కురుక్షేత్ర సంగ్రామంలో శ్రీకృష్ణ భగవానుడు అర్జునుడికి చేసిన హిత బోధనే ప్రసిద్ధమైన శ్రీమద్ భగవద్గీతను మనం తెలుసుకోవాలని ఆయన అన్నారు. అలాగే కేంద్ర



మంత్రి రాజ్‌నాథ్ సభికులనుద్దేశించి మాట్లాడుతూ భగవద్గీతలోని అంశం దానికి శాశ్వతత్వాన్ని, సార్వత్రికతను తెచ్చిందన్నారు. గీతను చదవడం, అధ్యయనం చేయడం వల్ల దాని సారాన్ని జీవితానికి అన్వయించుకున్న వ్యక్తి నిర్భయంగా, భయరహితుగా జీవించగలుతాడని కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక ముఖ్యమంత్రి బసరాజ్ బొమ్మై, మాజీ సిఎం బిఎస్ యెడియూరప్ప, ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

# రెండో విడత గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

## 93 నియోజకవర్గాల్లో 833 మంది అభ్యర్థులు

### చివరినిమిషం వరకూ ప్రచారం మోతమోగించిన పార్టీలు

### ప్రధాని మోడీ సుదీర్ఘ ఎన్నికల ర్యాలీ

**అహ్మదాబాద్,డిసెంబరు3:** మొదటిదశ పోలింగ్‌నుపూర్తిచేసుకున్న గుజరాత్ అసెంబ్లీకి జరిగే రెండోదశ ఎన్నికల్లో 93 నియోజకవర్గాలకు గాను పోలింగ్ ఏర్పాట్లకు సిబ్బంది సిద్ధం అయితే అత్యంత పతాకస్థాయిలోజరిగిన ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రంతో ముగిసింది. రెండోదశలో 93 నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. అభ్యర్థులు, రాజకీయ పార్టీలుకూడా చివరి నిమిషం వరకూ ప్రచారంలో మునిగిపోయారు. కచ్, సైరాష్ట్ర, దక్షిణగుజరాత్‌లో 89 సీట్లకు ఒకటవ తేదీ జరిగాయి. రెండో దశలోఎన్నికలు మిగిలిన సీట్లకు సోమవారం జరగనున్నాయి. మొత్తం 833 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. సుమారు 60ఇకిపైగా రాజకీయ పార్టీల అభ్యర్థులు ఈ పోటీలో పాల్గొంటున్నారు. బిజెపి, విపక్ష కాంగ్రెస్, అరవింద్‌కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీతోపాటు స్వతంత్రులు కూడా బరిలో ఎక్కువమంది నిలిచారు. మొత్తం 14 జిల్లాలపరిధిలో ఉత్తర, మధ్యగుజరాత్‌లో ఈ ఎన్ని కలు జరుగుతాయి. వాటిలో అహ్మదాబాద్, బదోదర, గాంధీనగర్ ప్రాంతాలు కూడా ఉన్నాయి. వీటిలోకొన్ని కీలక నియోజకవర్గాలు కూడా ఉన్నాయి. ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ పోటీచేస్తున్న ఘట్లోడియా స్థానం, పటీదార్ నాయకుడు హార్ధిక్‌పటేల్‌పోటీ చేస్తున్న విరంగం స్థానం, అల్పేష్‌ఠాకూర్‌పోటీలో ఉన్న గాంధీనగర్ సౌత్ స్థానాలున్నాయి.



వీరంతా కూడా బిజెపి టికెట్లపైనే పోటీ చేస్తున్నారు. ఒకటి,రెండు తేదీల్లో 50 కిలోమీటర్లమేర 16 నియోజకవర్గాలను చుట్టి వచ్చేవిధంగా ప్రధాని మోడీ తుపాను తరహా ఎన్నికల ర్యాలీలు నిర్వహించారు. అహ్మదాబాద్‌లో కూడా రోడ్‌షో నిర్వహించారు. శనివారం కూడా అనేక ప్రాంతాల్లో స్టార్‌క్యాం పెయినర్లు వెంటరాగా ఎన్నికల ర్యా లీలు నిర్వహించారు.బిజెపి పరంగా యుపిముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ధోల్కా, మహుదా, ఖంబాట్ పట్టణాల్లో ర్యాలీలు నిర్వహించారు.కేంద్ర మంత్రి స్మృతి ఇరాని మోదాసా, సిద్ధ్‌పూర్ పట్టణాల్లో ర్యాలీలు కొనసాగించారు.



## జి 20 అధ్యక్షుడైన నా స్నేహితుడు మోడీకి మద్దతు ఇస్తా : అమెరికా అధ్యక్షుడు జో బైడెన్

**వాషింగ్టన్:** అమెరికాకు భారత్ బలమైన భాగస్వామి అని అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన కూటముల్లో ఒకటైన జి20 అధ్యక్ష పదవిని భారత్ అధికారికంగా స్వీకరించిన నేపథ్యంలో బైడెన్ ట్విటర్‌వేదికగా స్పందించారు. జి20 అధ్యక్షుడి హోదాలో ఉన్న తన స్నేహితుడు మోడీకి మద్దతు ఇవ్వడానికి ఎదురు చూస్తున్నానని ఆయన పేర్కొన్నారు. 'ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్' అనే ఇతివృత్తం ప్రేరణతో ఏకత్వాన్ని ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ప్రధాని మోడీ చెప్పిన సంగతి తెలిసిందే.ఐక్యతతో ఉగ్రవాదం,పర్యావరణ సమస్యలు, మహమ్మారులులాంటి సవాళ్లను ఎదుర్కోవచ్చునని మోడీ అన్నారు. భారత్ జి20 అజెండా ప్రతిష్ఠాత్మకంగా, సమ్మిళితంగా, కార్యాచరణ ఆధారితంగా,నిర్ణయాత్మకంగా ఉంటుందని మోడీ తెలిపారు. భారత్, అమెరికాలు వాతావరణం, శక్తి, ఆహార సంక్షోభాలవంటి వాటిని భాగస్వామ్యంతో ఎదుర్కొంటాయని, స్థిరమైన అభివృద్ధిని సాధిస్తాయని బైడెన్ స్పష్టం చేశారు. 2023, సెప్టెంబర్ 9, 10 తేదీల్లో ఢిల్లీలో జి 20 సదస్సు నిర్వహించనున్నారు.గతనెలలో ఇండోనేషియాలోని బాలిలో జి 20 సదస్సు జరిగిన విషయం తెలిసిందే. ఆ దేశం నుంచి అధ్యక్ష బాధ్యతలను భారత్ గురువారం లాంఛనంగా తీసుకున్నది.

## అఫ్ఘానిస్థాన్‌లో పాక్ రాయబారిపై హత్యాయత్నం

**కాబూల్:** అఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్‌లోని పాక్ రాయబార కార్యాలయంపై శుక్రవారం దాడి జరిగింది. ఎంబసీ ఆవరణలో వాకింగ్ చేస్తున్న పాక్ రాయబారి ఉబైదుర్ రెహ్మాన్ నిజామనీని హత్యగావించే లక్ష్యంతో ఓ గుర్తు తెలియని దుండగుడు కాల్పులు జరిపాడు. అయితే, సెక్యూరిటీ గార్డు అప్రమత్తం కావడంతో ఆయన ఈ ఘటన నుంచి సురక్షితంగా తప్పించుకున్నారు. కాగా, రాయబారిని కాపాడే యత్నంలో సెక్యూరిటీ గార్డుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనతో రాయబారితోపాటు తమ దేశ అధికారులను పాక్ ప్రభుత్వం తాత్కాలికంగా వెనక్కి పిలిచింది. తమ రాయబారిపై జరిగిన హత్యాయత్నాన్ని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఖండించారు. ఈ ఘటనపై తక్షణమే దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ దుశ్చర్యకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ట్వీట్ చేశారు. రాయబారి ప్రాణాలు కాపాడిన గార్డుకు సెల్యూట్ చెబుతూ..త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నిజామనీ నవంబర్ 4న కాబూల్‌లో రాయబారిగా బాధ్యతలు స్వీకరించారు. పాక్ మంత్రి హీనా రబ్బానీ కాబూల్‌లో పర్యటించిన కొద్ది రోజులకే ఈ దాడి జరగడం గమనార్హం. అఫ్ఘాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వాన్ని పాకిస్థాన్ ఇంకా అధికారికంగా గుర్తించలేదు. అయినా, తమ దౌత్య కార్యాలయాన్ని కొనసాగిస్తోంది.

# చత్తీస్‌గఢ్‌లో 76 శాతానికి రిజర్వేషన్లు రెండు బిల్లులకు శాసనసభ ఆమోదం

**న్యూఢిల్లీ,డిసెంబరు3:** జనాభా దామాషా ప్రకారం ఆయా సామాజికవర్గాలకు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు పెంచుతూ రూపొందించిన రెండు బిల్లులకు ఛత్తీస్‌గఢ్ శాసనసభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుల ప్రకారం ఆ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ తెగలకు 32 శాతం, ఇతర వెనకబడినవర్గాలకు 27శాతం, షెడ్యూల్డ్ కులాలకు 13 శాతం, ఆర్థికంగా వెనకబడినవర్గాలకు 4 శాతం రిజర్వేషన్లు లభిస్తాయి. ఛత్తీస్‌గఢ్ పబ్లిక్ సర్వీస్ అమెండ్‌మెంట్ బిల్లు, ఛత్తీస్‌గఢ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ అమెండ్‌మెంట్ బిల్లు పేరుతో రెండు బిల్లులను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేశ్‌బాఘెల్ శాసనసభలో ప్రవేశపెట్టారు. దాదాపు 5గంటల చర్చ అనంతరం రెండు బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లులపై చర్చ సందర్భంగా బాఘెల్ సమాధానమిస్తూ ప్రతిపక్షమైన బిజెపిపై విమర్శలు ఎక్కుపెట్టారు. రాష్ట్రంలోని ఓబిసిలు, ఆర్థికంగా వెనకబడినవర్గాల వారు ఎంత సంఖ్యలో ఉన్నారో నిర్దిష్టంగా తెలుసుకునేందుకు క్వాంటిఫయబుల్ డేటా కమిషన్‌ను గతబిజెపిప్రభుత్వాలు ఏర్పాటుచేయలేదని ఆయన గుర్తుచేశారు. తమ(కాంగ్రెస్) ప్రభుత్వం 2019లో ఈకమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. కొవిడ్19 వల్ల కమిషన్ కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడిందన్నారు. ఈ సవరణలను రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని ప్రధాని మోడీని కలిసి విజ్ఞప్తిచేయాలని అన్ని పార్టీల ఎమ్మెల్యేలను కోరారు. శాసనసభాపతి నేతృత్వంలో ఢిల్లీవెళ్లి మోడీని కలవాలని తెలిపారు. ఈ కమిషన్ నివేదిక ఇటీవలే ప్రభుత్వానికి అందింది. దానిప్రకారం ఛత్తీస్‌గఢ్‌లో ఓబిసిల జనాభా42.41శాతం,ఆర్థికంగావెనకబడినవర్గాలజనాభా3.48శాతం ఉంది.

## కోల్‌కతాలో హుక్కాబార్లపై నిషేధం విధించిన ప్రభుత్వం

**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్ ప్రభుత్వం కోల్‌కతాలోని హుక్కా బార్లపై నిషేధం విధిస్తున్నట్లు వెల్లడించింది. ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కోల్‌కతా మేయర్ ఫిర్హాద్ హాకీం తెలిపారు. హుక్కా బార్ల వల్ల జరుగుతున్న నష్టంపై ప్రజల నుంచి తమకు ఫిర్యాదులు అందాయని ఆయన తెలిపారు. హుక్కాబార్లను నిర్వహిస్తున్నట్లు తెలిస్తే..ఆయా రెస్టారెంట్ల లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. హుక్కాకు యువతను బానిసలుగా మార్చేందుకు అందులో కొన్ని మత్తు పదార్థాలు వినియోగిస్తున్నట్లు అధికారులకు ఫిర్యాదులు అందాయని గుర్తు చేశారు. హుక్కాబార్లను మూసివేయాలని ప్రజల నుంచి వచ్చిన డిమాండ్ల ఆధారంగానే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. పోలీసుల సహకారంతో అధికారులు హుక్కాబార్లపై నిషేధాన్ని అమలు చేస్తారని ఆయన తెలిపారు. ఇప్పటికే హుక్కా బార్లను నిర్వహిస్తున్న రెస్టారెంట్ల లైసెన్సులను రద్దు చేస్తామని ఆయన తెలిపారు.



## దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా ఫామ్‌హౌస్‌లో దొంగతనం



### అధ్యక్షపదవికి ముప్పు తెచ్చిన అక్రమసంపాదన సొమ్ము గుట్టులీక్

**కేపిటల్, డిసెంబరు3:** డబ్బుపోయే శనిపట్టే అన్నట్లుంది దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా పరిస్థితి. అక్రమంగా ఫామ్‌హౌస్‌లో దాచుకొన్న డబ్బు పోయింది. తేలుకుట్టిన దొంగలా ఉందామని ఆయన యత్నించినా ఆ విషయం బయటకు వచ్చి పదవి కూడా ఊడే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం దక్షిణాఫ్రికా రాజకీయాలను ఫలాఫలా ఫామ్‌గేట్ కుంభకోణం కుదిపేస్తోంది. అవినీతిని నిర్మూలిస్తానంటూ ఎన్నికల్లో ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన రామఫోసా అక్రమ సొమ్ము కూడబెట్టారనే అపవాదును మోస్తున్నారు. పోయిన డబ్బేదో పోయింది. దొంగల నోరు మూయించడానికి ఎదురు చెల్లింపులు చేశారంటే ఆయన పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. అధ్యక్షుడు సిరిల్ రామఫోసాపై ఆరోపణలు చేసింది ఎవరో సాధారణ వ్యక్తి కాదు. సౌతాఫ్రికన్ స్టేట్ సెక్యూరిటీ ఏజెన్సీ మాజీ అధిపతి ఆర్థర్ ఫ్రాసెర్. 2020 ఫిబ్రవరి 9న దక్షిణాఫ్రికాలోని లింపుపూప్రావిన్స్‌లోని రామఫోసాకు ఫలాఫలా వైల్డ్‌లైఫ్ ఫామ్ ఉంది. అక్కడి ఫర్నీచర్‌లో లక్షల డాలర్లను దాచిపెట్టారు. అక్కడి హౌస్‌కీపర్ ఈ విషయాన్ని గుర్తించి తన సోదరుడికి చెప్పింది. అతడికి తెలిసిన ఓ క్రిమినల్ గ్యాంగ్ రంగంలోకి దిగింది. ఆరుగురు సభ్యుల ఈ గ్యాంగ్‌లో నలుగురు నమిబియా వాసులు ఉన్నారు. వీరు ఫామ్‌హౌస్‌లోకి రావడానికి హౌస్‌కీపర్ సహకరించింది. ఆ గ్యాంగ్ అక్కడి సొమ్మును దోచుకొంది. ఆ సమయంలో అధ్యక్షుడు రామఫోసా విదేశీ పర్యటనలో ఉన్నారు. దొంగతనం విషయం తెలియగానే ప్రెసిడెన్షియల్ ప్రొటెక్షన్ పోలీస్ యూనిట్‌ను నిందితులను పట్టుకోవాలని పురమాయించారు. అంతేగానీ సంబంధింత శాఖ వద్ద ఎటువంటి కేసు పెట్టలేదు. ప్రెసిడెన్షియల్ ప్రొటెక్షన్ పోలీస్ యూనిట్ అధిపతి మేజర్ జనరల్ వాలీ రుడ్ మాత్రం రిటైర్డ్ పోలీసులు, క్రై ఇంటెలిజెన్స్ యూనిట్‌లోని పోలీసులతో కలిపి బృందాన్ని ఏర్పాటు చేశాడు. వారు హౌస్‌కీపర్, అతడికి సహకరించిన వారిని పట్టుకుని కొంత సొమ్ము రికవరీ నిందితులు ఈ విషయాలు ఎక్కడా చెప్పకుండా ఉండటానికి ఎదురు డబ్బు చెల్లించారు. 2022 జూన్1 దేశాధ్యక్షుడు రామఫోసాపై కిడ్నాప్, లంచాలు, మనీలాండరింగ్, సుమారు 4 మిలియన్ డాలర్లకు సంబంధించి నేరాలను దాచడం వంటి ఆరోపణలు చేస్తూ జొహన్నెస్‌బర్గ్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు అందింది. సౌతాఫ్రికన్ స్టేట్ సెక్యూరిటీ ఏజెన్సీ మాజీ అధిపతి ఆర్థర్ ఫ్రాసెర్ ఆ ఫిర్యాదుదారు. ఇందుకు సంబంధించిన కీలక ఆధారాలు కూడా సమర్పించాడు. ఆ దేశంలోని ప్రివెన్షన్ అండ్ కాంబాట్ కరెప్ట్ యాక్టివిటీస్ చట్టం కింద ఈ ఆరోపణలు నమోదయ్యాయి. ఈ చట్టం కింద వచ్చే నేరాలపై ఫిర్యాదు చేయకపోవడం కూడా నేరమే అవుతుంది. దొంగతనంలో పోయిన సొమ్ము అక్రమ సంపాదనగా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఫామ్‌గేట్ కుంభకోణంగా ఇది పాపులర్ అయింది. దీంతో అధ్యక్షుడు ప్రతినిధి జూన్ 2వ తేదీన ఫలాఫలా ఫామ్‌లో దొంగతనం జరిగిందని అంగీకరించాడు. ప్రెసిడెన్షియల్ ప్రొటెక్షన్ యూనిట్‌కు ఫిర్యాదు చేసిన విషయాన్ని కూడా ధృవీకరించారు. ఈ నేపథ్యంలో రామఫోసాపై దర్యాప్తు మొదలైంది. మరోవైపు రామఫోసా ఆ డబ్బు ఎలా వచ్చిందో చాలాకాలం నోరు మెదపలేదు. దర్యాప్తు సంస్థ విచారణలో మాత్రం పశువుల విక్రయాలతో సంపాదించిన సొమ్ము అని పేర్కొన్నాడు. ఆ దేశ రిటైర్డ్ చీఫ్ జస్టిస్ శాండిల్ నగ్‌కోబో ఆధ్వర్యంలోని దర్యాప్తు ప్యానెల్ తన నివేదికను నేషనల్ అసెంబ్లీ స్పీకర్‌కు అందజేసింది. అందులో రామఫోసాను తప్పుబట్టింది. ఆయనను అభిశంసించడానికి మార్గం సుగమం చేసింది. దక్షిణాఫ్రికాలో ఎటువంటి అనుమతి లేకుండా భారీ మొత్తంలో విదేశీ మారక ద్రవ్యాన్ని వ్యక్తుల వద్ద నిలువ చేయడం నేరం. దీంతో ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేస్తున్నాయి. కాకపోతే ఆయన్ను పదవి నుంచి తొలగించే బలం ప్రతిపక్షాలకు లేదు. ఆర్థర్ ఫ్రాసెర్ దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు జాకబ్ జుమాకు నమ్మినబంటుగా పేరుంది. జాకబ్ జుమాపై అవినీతి ఆరోపణలు రావడంతో రామఫోసాకు దేశాధ్యక్ష పగ్గాలు అందాయి. ఆ తర్వాత అవినీతిని నిర్మూలిస్తానంటూ రామఫోసా ఎన్నికలకు వెళ్లి విజయం సాధించాడు. రాజకీయ వైరం కారణంగా ఆర్థర్ ఫ్రాసెర్ ఫిర్యాదు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. 2024లో జరిగే ఎన్నికల్లో ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ తరఫున అధ్యక్ష అభ్యర్థిని ఎన్నుకోవడానికి దాదాపు నెలరోజుల ముందు ఈ కుంభకోణం సౌతాఫ్రికాను కుదిపేస్తోంది.



టిఎంసి మద్దతుదారుడి ఇంట్లో బాంబు పేలుడు

# ముగ్గురు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**కోల్‌కత్తా, డిసెంబరు 3:** రాష్ట్రంలోని పూర్బా మెదినిపూర్‌జిల్లాలోని భూపతినగర్‌ప్రాంతంలో టిఎంసి మద్దతుదారు ఇంట్లో పేలిన బాంబు వల్ల ముగ్గురు చనిపోగా మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ప్రాంతానికి సమీపంలోనే పార్టీనేత అభిషేక్ బెనర్జీ ఒక ర్యాలీనుద్దేశించి ప్రసంగించారు. తృణమూల్‌కాంగ్రెస్ నాయకుడు రాజ్‌కుమార్ మన్నా ఇంట్లో ఈ పేలుడు సంభవించింది. ఈ ఇంట్లో ఉన్న ఎక్కువ భాగాలు దెబ్బతిన్నాయి. పైకప్పు కూడా అగ్నిఇకి ఆహుతి అయింది. ముందు రోజు రాత్రిపొద్దుపోయాక ఈ పేలుడు సంభవించింది. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వారిని ఆసుపత్రికి తరలించారు. స్థానికుల కథనం ప్రకారం ఇంట్లోనుంచి ఒక భారీ పేలుడుశబ్దం వినిపించిందని తెలిపారు. ఈ పేలుడులో చనిపోయిన వ్యక్తి తండ్రి బిశ్వజిత్ గాయెన్ మాట్లాడుతూ రాజ్‌కుమార్ మన్నా ఇంటికి తనకుమారుడు వెళ్లాడని చెప్పాడు. పేలుడుకు గల కారణాలను అన్వేషిస్తున్నారు. రాజకీయ పార్టీలు రాష్ట్రంలో తరచూ ఒకరినొకరు టార్గెట్‌చేసుకుంటూ ఇలాంటి ఘాతుకాలకు తెగబడుతున్నాయి. ఈసంఘటనపైనా ఇపుడు రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలకు దిగాయి. ప్రతిపక్షనేత సువేందు అధికారి మాట్లాడుతూ ఈసంఘటనపై ఎన్ఐఎ లేదా ఇతర కేంద్ర దర్యాప్తుసంస్థలతో విచారణజరిపించాలని డిమాండ్‌చేసారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సుకాంతఘోష్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షుడు దిలీప్‌ఘోష్ మాట్లాడుతూ టిఎంసి హయాంలో నాటుబాంబుల తయారీపరిశ్రమగా మారిందని, రాష్ట్రాన్ని బాంబుల తయారీ హబ్‌గా మార్చివేసారని ఆరోపించారు. టిఎంసి అధికారప్రతినిది కునాల్‌ఘోష్ మాట్లాడుతూ బిజెపియే ఈ సంఘటనకు కారణమని గడచిన కొన్ని రోజులుగా బిజెపి మద్దతుదారులు టిఎంసి మద్దతుదారులే లక్ష్యంగా దాడులుచేస్తున్నారన్నారు. ఎన్ఐఎ దర్యాప్తుకోసం ఈ పేలుడు కుట్రచేసారని పంచాయితీ ఎన్నికలకు ముందు టిఎంసి కార్యకర్తలే లక్ష్యంగా దాడులకు తెగబడుతున్నారన్నారు. రెండు భారీ ఎత్తున నిర్వహించతలపెట్టిన ఎన్నికల ర్యాలీలసందర్భంగా ఈ పేలుడు సంభవించింది. టిఎంసి ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ పూర్బామెడ్నిపూర్ జిల్లాలోని కోంతాయ్‌ప్రాంతంలో ర్యాలీనుద్దేశించి ప్రసంగించారు. బిజెపి నేత సువేందు అధికారి ఇంటికి సమీపంలోనే ఈ ర్యాలీని నిర్వహించారు. అదేసమయంలో బిజెపికూడా డైమండ్ హార్బర్‌ప్రాంతంలో ర్యాలీని నిర్వహించింది. ఈ నియోజకవర్గంనుంచే అభిషేక్ బెనర్జీ ఎన్నికయ్యారు. ఈసభలో సువేందు అధికారి కీలకప్రసంగంచేసారు. కోల్‌కత్తా హైకోర్టుజోక్యంతోనే ఈర్యాలీని నిర్వహించారు. గడచిన కొన్ని వారాలుగా బాంబుపేలుడు సంఘటనలు ఎక్కువ చోటుచేసుకుంటున్నాయి. కొందరు చిన్నపిల్లలుకూడా తీవ్రగాయాలపాలయ్యారు. మరికొందరు చనిపోయారు. విపక్షపార్టీలుమాత్రం పంచాయతీ ఎన్నికలకోసమే రాష్ట్రంలో బాంబులు తయారుచేసి సిద్ధంచేసుకుంటున్నారని ఆరోపిస్తున్నాయి.

## కెనడా టిక్‌టాక్ స్టార్ మేఘా ఆకస్మిక మృతి




**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** కెనడాకు చెందిన టిక్‌టాక్ స్టార్ మేఘా ఠాకూర్ 21 ఏళ్లకే ఆకస్మిక మరణం పాలయింది. టిక్‌టాక్‌లో 9.30 లక్షలమంది ఆమెకు ఫాలోవర్లు ఉన్నారు. ఆమె డాన్సులకు సంబంధించిన విడియోలను తరచూ ఆమె షేర్ చేస్తుంటుంది. ఇన్‌స్టాపోస్టులో ఆమె ప్రొఫైల్ ద్వారానే ఆమె తల్లితండ్రులు ఆమె మరణం సమాచారం వెల్లడించారు. గతనెల 24వ తేదీ ఆమె చనిపోయినట్లు తేలింది. ఉద్వేగభరితమైన తల్లితండ్రులు తమ పోస్టులో మేఘా ఒక ఆత్మవిశ్వాసంతోకూడిన స్వతంత్ర యువతి అని పేర్కొన్నారు. ఆమెను సత్వరమే ఆదేవుడు తీసుకుపోయాడని ఆవేదన చెందారు. మేఘా ఆత్మకు శాంతిచేకూరాలని అందరూ ఆకాంక్షించాలని వారు విజ్ఞప్తిచేసారు. మీ ఆలోచనలు, ప్రార్ధనలు ఆమె పరలోకప్రయాణంలో ఎంతో శాంతిని చేకూరుస్తాయని వారన్నారు. మేఘా ఠాకూర్‌మరణం వార్తను ఆమె తల్లితండ్రులే వెల్లడించడంలో అనేక మంది ఇన్‌స్టా, ట్విట్టర్లలో తమతమ సంతాపాలను వెల్లడించారు. మేఘా ఠాకూర్ తల్లితండ్రులు మేఘా ఏడాది వయసున్నపుడే కెనడాకు వెళ్లిపోయారు. మేఫీల్డ్ సెకండరీ స్కూలులో 2019లో ఉత్తీర్ణురాలయిన తర్వాత ఆమె వెస్టన్ యూనివర్సిటీలో చేరింది. కళాశాలలో చేరిన వెంటనే ఆమె టిక్‌టాక్‌లో పాపులర్‌స్టార్‌గా మారిపోయింది. కైల్‌జెన్నర్, బెల్లా హదీద్ వంటి ప్రముఖ సెలబ్రిటీలు కూడా ఆమె డాన్సులనుచూసి అభినందనలు తెలిపేవారు. మేఘా ఠాకూర్ ఇన్‌స్టాలో అత్యంత ప్రాచుర్యం కలిగిన స్టార్‌గా కూడా ఎదిగారు. లక్షకుపైగా ఆమెకు ఫాలోవర్లు ఉన్నారు.

## పార్లమెంటులో చట్టం ఆమోదం ప్రజల అభిమతానికి నిదర్శనం

### ఎన్‌జెఎసిని సుప్రీం రద్దుచేయడాన్ని ప్రశ్నించిన ఉపరాష్ట్రపతి

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** పార్లమెంటులో ఒక చట్టంచేస్తే అది ప్రజల అభిమతంగా భావించాలని, రాజ్యాంగంలో మనం అంటే ప్రజలని ప్రజలదే అధికారం అని వారి ఆలోచనలే మనకు శాసనాలని ఆయన పేర్కొన్నారు. కేంద్రం పార్లమెంటులో ఆమోదించిన నేషనల్ జుడిషియల్ అపాయింట్‌మెంట్స్ కమిటీ చట్టాన్ని సుప్రీంకోర్టు గలేదని ఆయన అన్నారు. ఎన్‌జెయెసి చట్టంతో కొల్లిజియం వ్యవస్థ రద్దవుతుంది. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల నియామకాలు ఇక నేరుగా ఎన్‌జెఎసి చట్టంపరిధిలోనే జరుగుతాయి. అయితే ఈ చట్టాన్ని సుప్రీంకోర్టు రద్దుచేసింది. రాజ్యాంగ వ్యతిరేకమని అభిప్రాయపడింది. ఇదే తరహా అభిప్రాయాలను ఉపరాష్ట్రపతి ధంకర్



చెల్లదని చెప్పడంపైనే ఉపరాష్ట్రపతి ధంకర్ ఈ పరుష వ్యాఖ్యలుచేసినట్లు తెలుస్తోంది. ఎల్‌ఎం సింఘ్వి స్మారక ప్రసంగంచేసిన ధంకర్ మనం అంటే ప్రజలని, పార్లమెంటు అంటేనే ప్రజల నమ్మకం విశ్వాసానికి ప్రతీక అని రాజ్యాంగంలోనే ఉందన్నారు. అలాంటిపార్లమెంటులో ఆమోదించిన చట్టాన్ని సుప్రీంకోర్టు రద్దుచేసిన అంశం నేడు ప్రపంచానికి తెలియాల్సి ఉందన్నారు. మొత్తం లోక్‌సభ ఏకగ్రీవంగా ఈచట్టానికి ఓటువేసిందని, రాజ్యసభలో కూడా ఏకగ్రీవం అయిందని, ఒకరు మాత్రమే హాజరుకాలేదని ఆయన గుర్తుచేసారు. ప్రజల అభిమతాన్ని రాజ్యాంగపరమైన చట్టం రూపంలోకి తీసుకువచ్చే ప్రయత్నం ఒక సహేతుకమైన వేదికపై చర్చించాల్సిన అవసరం ఉందని, ఇలాంటి సంఘటన ప్రపంచంలో మరెక్కడా జరగలేదని... గతనెల 26వ తేదీ రాజ్యాంగ దినోత్సవం రోజున కూడా వెల్లడించారు. పార్లమెంటులో ఆమోదం పొందిన బిల్లును సుప్రీంకోర్టులో రద్దుచేసిన తర్వాత పార్లమెంటులో మళ్లీ ఎలాంటి గుసగుసలు కూడా రాకపోవడం తనకు ఆశ్చర్యం కలిగించిందని అన్నారు.

ఈపరిస్థితి తీవ్రంగా ఆలోచించాల్సిన తరుణమని ఉపరాష్ట్రపతి అన్నారు. ఒక న్యాయవిద్యార్థిగా పార్లమెంటు సార్వ భౌమత్వం ఎప్పటికీ రాజీపడకూడదని గత పార్లమెంటుచేసిన చట్టాలను కూడా ప్రస్తుత పార్ల మెంటు ఆమోదించే వైఖరి ఉండాలని అన్నారు. కార్యనిర్వాహక, శాసనవ్యవహారాలు, న్యాయ వ్యవస్థలే ప్రజాస్వామ్య పరిపుష్టికి కీలకంగా ఉంటాయని ఆయన గుర్తుచేసారు.

## వరల్డ్‌నంబర్ సిక్స్ షట్లర్ లక్ష్యసేన్ కుటుంబం, కోచ్‌పై పోలీసులకు ఫిర్యాదు

### తప్పుడు వయసు ధృవీకరణపత్రాలతో లబ్దిపొందారని ఆరోపణలు

### బెంగళూరులో ఎఫ్ఐఆర్ నమోదుచేసిన పోలీసులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** భారత్ నంబర్‌వన్ షట్లర్ లక్ష్యసేన్ ఆయన కుటుంబంతోపాటు జాతీయ కోచ్ విమల్ కుమార్‌లపై మోసం చేసారన్న అభియోగాలు నమోదయ్యాయి. బెంగళూరులో ఈమేరకు వీరందరిపైనా ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. లక్ష్యసేన్; ఆతడి సోదరుడు చిరాగ్‌సేన్‌లు వారి వయసును తక్కువచేసి చూపించేవిధంగా ఫోర్జరీ పత్రాలు అందచేసారని, 2010నుంచి కూడా వీరు తప్పుడు వయసు ధృవపత్రాలతోనే టోర్నమెంట్లలో పాల్గొంటున్నట్లు ఎం గోవియప్ప నాగరాజ అనే వ్యక్తి ఫిర్యాదులుచేసాడు. 21 ఏళ్ల కామన్‌వెల్త్‌గేమ్స్ ఛాంపియన్ కుటుంబంతోపాటు జాతీయ కోచ్‌పైనా ఆయన ఫిర్యాదులుచేసాడు. లక్ష్యసేన్‌తండ్రి ధీరేంద్ర, క్రీడాప్రాధికారసంస్థ కోచ్, తల్లి నిర్మలా, కుమార్ తదితరులు ఆతడికి పదేళ్లుగా కోచింగ్ ఇస్తున్నారు. వీరందరిపైనా ఎఫ్ఐఆర్‌నమోదుచేసారు. ఐపిసి 420, ఫోర్జరీ 468, బోగస్ పత్రాన్ని అసలు పత్రంగాచూపించడం 471, అనేకమందిని ప్రలోభాలకు గురిచేసారన్న అభియోగం సెక్షన్ 34 కింద వీరిపై ఎఫ్ఐఆర్‌నమోదుచేసారు. సేన్‌సోదరులు ఉత్తరాఖండ్ నుంచి వచ్చినవారు. ప్రకాష్‌పదుకోనే బ్యాడ్మింటన్ అకాడమిలో కుమార్ ఆధ్వర్యంలో శిక్షణపొందారు. అలాగే ఫిర్యాదిదారు కూడా మరొక బ్యాడ్మింటన్ అకాడమీని బెంగళూరులోనే కొనసాగిస్తున్నారు. కోచ్‌కుమార్ లక్ష్యసేన్ తల్లితండ్రులతో కుమ్మక్కయి 2010లో నకిలీ జన్మధృవపత్రాన్ని సాధించారని, ఆరోపించారు. ఈ అభియోగాలు కనుక రుజువయితే స్టార్‌షట్లర్‌కు చిక్కులతోపాటు గతంలో వచ్చిన అవార్డులన్నింటినీ నష్టపోతాడు. లక్ష్యసేన్‌కు ఇటీవలే కేంద్రం అర్జున అవార్డును కూడా ఇచ్చింది. కోచ్‌కుమార్‌మాత్రం ఈ ఫిర్యాదులో పొందుపరిచిన అంశాలు పూర్తిగా అవాస్తవమని, కుట్రపూరితంగా తనపై అభియోగాలుమోపారని ఆరోపించారు. 30ఏళ్లుగా కోచ్‌గా కొనసాగుతున్నానని, ఇప్పటివరకూ తన రికార్డులో ఎలాంటి మచ్చలేదని, అనేకమంది యువకులను తనశక్తివంచనలేకుండా తర్ఫీదునిచ్చినట్లు పేర్కొన్నారు. ఫిర్యాదుల ప్రకారంచూస్తే లక్ష్యసేన్ వయసు 24 అని చెపుతున్నారు. 2001 ఆగస్టు 16వ తేదీ జన్మించినట్లు ఫిర్యాదులోపేర్కొన్నారు. ఆతడి అన్న చిరాగ్‌సేన్ కూడా 1998 జులై 22వ తేదీ పుట్టారని, ఆతని వయసు 26 సంవత్సరాలని ఫిర్యాదులో వివరించారు. తప్పుడు ధృవపత్రాలతోనే అనేక మంది అర్హులైనవారిని దాటుకుని అన్ని సౌకార్యలు లక్ష్యసేన్ పొందలిగారని, అనేక టోర్నమెంట్లలో పాల్గొన్నారని గ్రూప్‌కేటగిరీలో ఎంతమాత్రం చెల్లదన్నారు. అయితే ఈ ఫిర్యాదుపై లక్ష్యసేన్‌కుటుంబం మాత్రం స్పందించలేదు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 253, మృతులు ముగ్గురు

## దేశంలో మొత్తం బాధితులు 4,46,73,166

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 253 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మృతి చెందారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,73,166 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,37,942 మంది కోలుకోగా 4597 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,627కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,900కి చేరగా,79,87,133 మంది వరకు కోలుకున్నారు.1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,26,478కి చేరింది.అందులో 67,53,364 మంది కోలుకున్నారు.71,500మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,340కి చేరింది.అందులో 40,29,394 మంది కోలుకున్నారు.40,303మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,173కి చేరింది.అందులో 35,55,964 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ప్రపంచదేశాల్లో 65 కోట్లమంది కరోనా బాధితులు

## 66.45 లక్షలకు పెరిగిన మృతులు

**జెనీవా, డిసెంబరు 3:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి ఇంకా తగ్గలేదు. రోజురోజుకూ కొత్తకేసులు బయటపడుతున్నాయి. శనివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 64.95 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.45 లక్షలమంది చనిపోయారు. మరో 37,034 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.68 కోట్లవరకూ ఉన్నాయి. మరో 1.61 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.91 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.64 లక్షలమంది చనిపోయారు. మరో 7700మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.32 కోట్లకుపైగా నమోదుకాగా మరో 39.43లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.94 కోట్లకుపైగా కేసులు వెలుగులోకిరాగా 15.65 లక్షలమందిచనిపోయారు. మరో 8678 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.47 కోట్లకుపైగా నమోదు కాగా మరో 30.64 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.98 కోట్లకుపైగా కరోనా కేసులు రాగా వారిలో 14.99 లక్షలమంది చనిపోయారు. మరో 9508 మందిపరిస్తితి ఆందోళనగా ఉంది. రికవరీలు19.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 75.76 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు.దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.53 కోట్లకుపైగా కరోనాకేసులురాగా 13.36లక్షలమరణాలు సంభవించాయి.



మంత్రి సత్యవతిరాథోడ్‌కు వినపత్రం ఇస్తున్న కన్వీనర్ వెంకట రామయ్య, వెంకన్న, ధర్మానాయక్ తదితరులు

## గొత్తికోయలకు ఇచ్చిన నోటీసులు ఉపసంహరించుకోవాలి

### మంత్రి సత్యవతి రాథోడ్‌కు ఆదివాసీ అటవీ హక్కుల పరిరక్షణ కమిటీ వినతి

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** ఎర్రబోడులో ఆదివాసీలైన గొత్తి కోయలను అడవినుంచి ఖాళీ చేయించాలని అధికారులు నోటీసులు జారీ చేశారని వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను ఆదివాసీ అటవీహక్కుల పరిరక్షణ కమిటీ కోరింది. ఈమేరకు శనివారం కమిటీ ప్రతినిధులు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గొత్తికోయలను అడవి నుంచి పంపిచే చర్యలు కాకుండా వారి నుంచి కూడా దరఖాస్తులు స్వీరించి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గం చూపాలన్నారు. ఈ ప్రతినిధి బృందంలో కన్వీనర్ వేములపల్లి వెంకటరామయ్య, మండలి వెంకన్న, ధర్మానాయక్, ప్రభాకర్, ప్రసాద్, తుకారం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిపోయిన టాస్క్‌ఫోర్స్ ఉత్తర్వులు

### పాఠశాల విద్య డైరెక్టర్

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** ఎట్టకేలకు పాఠశాల విద్య శాఖ జారీ చేసిన టాస్క్‌ఫోర్స్ ఆర్డర్స్ నిలిచి పోయాయి. ఉపాధ్యా సంఘాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీల వ్యతిరేకతల నేపథ్యంలో పాఠశాల విద్య శాఖ జారీ చేసి టాస్క్‌ఫోర్స్ ఆర్డర్స్‌ను హోల్డ్‌లో పెట్టారు. రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను పెంపొందించడం కోసం కొనసాగిస్తున్న ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ(ఎఫ్ఎల్ఎన్)ను పర్యవేక్షించడం కోసం ఈ నెల 23న టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని పాఠశాల విద్య డైరక్టర్ జారీ చేసిన ఉత్తర్వులను హోల్డ్‌లో పెట్టారు. అడ్మినిస్ట్రేటివ్ కారణాలతో హోల్డ్‌లో పెడుతున్నట్టు పాఠశాల విద్య డైరక్టర్ శనివారం పేర్కొన్నారు. ఎఫ్ఎల్ఎన్ అమలు కోసం టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయడంపై ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ప్రాథమిక పాఠశాలల్లో కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయకుండా .. ఎఫ్ఎల్ఎన్ నిర్వహణకు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం ఏమిటని ఉపాధ్యాయ సంఘాలు మండిపడ్డాయి. వెంటనే టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశాయి.

## గొర్రెల పంపిణీపై పరిశీలనకు మహారాష్ట్ర బృందం

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలో అమలవుతున్న సబ్సిడీపై గొర్రెల పంపిణీ పథకాన్ని మహారాష్ట్ర బృందం పరిశీలిస్తోంది. రాష్ట్రంలో ఈ పథకం అమలు జరుగుతున్న తీరుతెన్నులను గుర్చి తెలుసుకుంటోంది. మహారాష్ట్ర గొర్రెల అభివృద్ధి సంస్థ ఎండి శశాంక్ కాంబ్లే నేతృత్వంలోని బృందం రాష్ట్రంలో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా పశుసంవర్ధక శాఖ, సమాఖ్య అధికారులతో భేటీ అయి వాటి వివరాలను అడిగి తెలుసుకుంది. పథకం అమలుకు నిధుల సమీకరణ, మార్గదర్శకాలు, లబ్దిదారుల ఎంపిక, వారి వాటాగా చెల్లిస్తున్న సొమ్ము, ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ, గొర్రెల కొనుగోలు తదితర అంశాలను గూర్చిన వివరాలను సేకరించింది. జాతీయ సహకారాభివృద్ధి సంస్థ (ఎన్సీడీసీ) ఆర్థిక సహాయంతో 11,120 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో గొర్రెల పథకానికి 2017లో ప్రభుత్వం ప్రవేశపెట్టింది. మొదటి విడతలో 5 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి 75 శాతం రాయితీతో 3,69,098 మంది లబ్దిదారులకు గొర్రెల యూనిట్లు పంపిణీ చేసింది. ఫలితంగా ఈ పథకం ద్వారా తెలంగాణలో గొర్రెలు, మాంసం ఉత్పత్తి పెరిగినట్లు మహారాష్ట్ర బృందం గుర్తించింది.

## భారతీయులను ఏకం చేసింది కాంగ్రెస్ పార్టీ

### పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** భారతీయులను ఏకం చేసింది కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. కాంగ్రెస్ పార్టీ విభజించు, పాలించి, బానిస మనసత్వం కలిగి ఉందని ఆరోపిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడి చేసిన ప్రకటన అహేతుకమైన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నా రమన్నారు. ఇటువంటి మనసత్వం బిజెపి పార్టీకి, ప్రధాని మోడి ప్రభుత్వానికి పునాదిలోనే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం సాధించడానికి బ్రిటీష్ వారికి వ్యతిరేకండా పోరాడటానికి కులం, మతం, ప్రాంతాలతో సంబంధంలేకుండా భారతీయులను ఏకంచేసింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ, రాహుల్‌గాంధీ తన భారత్ జోడో యాత్ర ద్వారా నేటికి ఆ ఆదర్శాలను అనుసరిస్తున్నాయన్నారు. బిజెపి పార్టీ,ప్రధాని మోడి ప్రచారం చేస్తున్న అబద్దాల పట్ల భారత దేశ ప్రజలు అప్రమత్తగా ఉండాలన్నారు.

## విద్యార్థినిపై గ్యాంగ్‌రేప్!

### చిన్నరేవల్లిలో ఆందోళనలు.. కారుకు నిప్పంటించిన బంధువులు

### పరామర్శించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**రాజాపూర్, డిసెంబరు 3, ప్రభాతవార్త :** రాజాపూర్ మండలం తిరుమలగిరికి పదో తరగతి విద్యార్థినిపై వరుసకు బాబాయ్ అయిన శ్రీనివాస్, మరికొంతమంది యువకులు కలిసి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని, దాంతో మనస్తాపానికి గురైన ఆ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందా లేక గ్యాంగ్‌రేప్‌కు పాల్పడిన వారే ఉరేశారా అనే కోణంలో పోలీసులు విచారణ చేపడుతున్నారు. ఇదిలా ఉండగా.. చిన్నరేవల్లి గ్రామానికి చెందిన శివ అనే యువకుని కారుకు నిప్పంటించి, అతని టివి మెకానిక్ షాపులోని సామాగ్రిని ధ్వంసం చేశారు. తెల్లవారుజామున ఆరు గంటల సమయంలో తన తల్లిదండ్రులకు ఫోన్‌చేసి ఎక్కడున్నారని సమాచారం కనుక్కున్న ఆ బాలిక ఆ తర్వాత ఫోన్ కట్‌చేసి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. దీంతో తండాలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం పోలీసులు తెలియడంతో ఘనటాస్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. కాగా మృతి చెందిన విద్యార్థినికి వరుసకు బాబాయ్ శ్రీనునాయక్‌తోపాటు చిన్నరేవల్లికి చెందిన శివ అతనితోపాటు మరికొందరు యువకులే మృతికి కారణమంటూ ఆగ్రహించిన విద్యార్థిని బంధువులు, తల్లిదండ్రులు వారి ఇళ్లపై దాడికి దిగారు. మరోవైపు చిన్నరేవల్లికి చెందిన శివ టివి రిపేర్ షాపులో ఉన్న సామాగ్రిని బయటకు తెచ్చి అతని కారును సామాగ్రిని తగలబెట్టారు. తిరుమలగిరిలోని కేశవ తండాలో శ్రీనునాయక్ ఇంటిని ధ్వంసం చేయడంతోపాటు ద్విచక్ర వాహనం, కిరాణా షాపును తగులబెట్టారు. దీంతో ఇటు తిరుమలగిరి అటు చిన్నరేవల్లి గ్రామాలలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు విద్యార్థిని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని ఆత్మహత్యపై ఆరోపణలు ఎదుర్కొంటున్న బాబాయ్ శ్రీను నాయక్ పరారీలో ఉండగా మిలిగిన యువకులు కూడా పరారీలో ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. విద్యార్థిని ఆత్మహత్య లేక హత్య అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. విద్యార్థినిపై అత్యాచారం వివరాలు తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జడ్చర్ల ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీలో విద్యార్థి మృతదేహాన్ని పరిశీ లించారు. విద్యార్థిని తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని అధికారులను ఆదేశించారు.

# ప్రజల ఆకాంక్షలను నెరవేర్చని ముఖ్యమంత్రి

- ప్రభుత్వ స్కీమ్‌లన్నీ స్కామ్‌లుగా మారాయి
- ఐటి, ఇడి దాడులతో కేంద్రానికి సంబంధం లేదు: బిజెపి ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చకుండా, ప్రజా విరుద్దంగా పాలన సాగిస్తున్నారని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ నుంచి బిజెపిలోకి చేరిన తరువాత మర్రి శశిధర్‌రెడ్డి పార్టీ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు బిజెపి నేతలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రతి గల్లీలో మద్యం దుకాణాలు పెట్టి రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణ మార్చారన్నారు. టిఆర్ఎస్ నేతలపై జరుగుతున్న ఐటి, ఈడి దాడులతో కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదని స్పష్టం చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు, దళితులకు మూడు ఎకరాల భూమి హామీలను విస్మరించారన్నారు. ప్రభుత్వ భూములన్ని అన్యాక్రాంతం అవుతున్నాయని మండిపడ్డారు. పేదవాడు వంద గజలా భూమి కొనకుండా ధరలను విపరీతంగా పెంచారన్నారు.

ప్రాజెక్టుల పేరుతోపెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. అది భయటపడుతుందనే భయంతోనే సిబిఐని రాష్ట్రంలోకి రావొద్దంటున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులన్నింటిని టిఆర్ఎస్ పక్కదారి పట్టింస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ స్కీంలన్ని, స్కాంలుగా మారాయన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఆద్యుడైన శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా ఆయన ఆత్మ ఘోషిస్తోందన్నారు. టిఆర్ఎస్ నేతలపై ఐటి, ఇడి దాడులకు కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. సిఎం కుమార్తె అయినా ఎవరైనా చట్టాలకు అతీతం కాదన్నారు.కేంద్ర దర్యాప్తు సంస్థలను వాటి పని అవి చేసుకుంటున్నాయన్నారు.



కెసిఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోవడానికి బిజెపి సిద్ధంగా ఉందని లక్ష్మణ్ తెలిపారు.

### ప్రాజెక్టుల పేరుతో టిఆర్ఎస్ అడ్డగోలు దోపిడీ: మర్రి

సిఎం కెసిఆర్ ప్రాజెక్టుల పేరుతో అడ్డగోలు దోపిడీకి పాల్పడ్డారని బిజెపి నేత మర్రి శశిధర్‌రెడ్డి ఆరోపించారు. టిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోదన్నారు. అనేక రంగాల్లో ప్రజల గోస పడుతున్నారని చెప్పారు. ప్రజాధనాన్ని దోచుకోవడానికే ప్రాజెక్టుల పేరుతో అవినీతికి ప్లాల్పడ్డారని మర్రిశశిధర్‌రెడ్డి చెప్పారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని ఎప్పుడైనా కేంద్రాన్ని అడిగారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రాబోది బిజెపి ప్రభుత్వం అన్నారు.

## రూల్ కర్వ్స్ మార్పులకు తెలుగు రాష్ట్రాల అంగీకారం

### పిళ్లై అధ్యక్షతన కృష్ణా బోర్డు ఆర్ఎంసి కమిటీ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 3:** కృష్ణా బోర్డు ఆర్ఎంసీ సమావేశం శనివారం జలసౌధలో జరిగింది. శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించి రూల్ కర్వ్స్ మార్పులకు సంబంధించి రెండు రాష్ట్రాలు సుముఖత వ్యక్తం చేసినట్లు కృష్ణా యాజమాన్య బోర్డు జలాశయాల పర్యవేక్షక కమిటీ సమావేశం కన్వీనర్ రవికుమార్ పిళ్లై వెల్లడించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు రూల్‌కర్వ్స్ విషయంలో ఇంకా స్పష్టత రాలేదని ఆయన పేర్కొన్నారు. మరింత స్పష్టత కోసం కేంద్ర జల సంఘం అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణయించినట్లు వివరించారు. కృష్ణాబోర్డు ఆర్ఎంసీ కన్వీనర్ ఆర్‌కె పిళ్లై అధ్యక్షతన జరిగిన సమావేశంలో కెఆర్ఎంబీ సభ్యుడు మౌంతాంగ్, తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి మురళీధర్, తెలంగాణ జెన్‌కో డైరెక్టర్ వెంకటరాజం, ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ ఈఎన్సీ హాజరయ్యారు. కేంద్ర జల సంఘం సూచనల ప్రకారం నాగార్జునసాగర్ రూల్‌కర్వ్స్ పై నిర్ణయం జరుగుతుందని రవికుమార్ వెల్లడించారు. జల విద్యుత్ చెరిసగం వినియోగానికి ఇరు రాష్ట్రాలు ఆమో దం తెలిపినట్లు పేర్కొన్నారు. మిగులు జలాల విషయంపై సమావేశంలో స్పష్టత వచ్చిందన్న ఆయన ప్రాజెక్టులు పూర్తిగా నిండిన ఓవర్‌ఫ్లో అయ్యాకే వరదను మిగులు జలాల కింద పరిగణించాలని ఇరు రాష్ట్రాలు సూచించాయని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లోకి కృష్ణా నది ప్రవేశించాక సరిహద్దు నుంచి ప్రతి నీటి చుక్క లెక్కించాలన్న నిర్ణయానికి రెండు రాష్ట్రాలు ఆమోదం తెలిపినట్లు పిళ్లై చెప్పారు. రెండు రాష్ట్రాల అంగీకారంతో నివేదికను ఖరారు చేస్తామన్న ఆయన.. అనంతరం శాశ్వత ప్రాతిపదికన రిజర్వాయర్ మేనేజ్మెంట్ కమిటీ ఏర్పాటు చేసే అవకాశం ఉందని చెప్పారు. సోమవారం మరోమారు కృష్ణాబోర్డు ఆర్ఎంసీ కమిటీ భేటీ కానున్నట్లు చెప్పారు.

## ఉపాధ్యాయుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

### కెజిబివి, యుఆర్ఎస్ ఉద్యోగులు, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

### పాఠశాల విద్య డైరెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు(కేజీబీవీ), అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్(యూఆర్ఎస్)లో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీపీటీఎఫ్ నేతృత్వంలో ఉపాధ్యాయులు శనివారం పాఠశాల విద్య డైరక్టర్ ముందు ధర్నా చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అరెస్టు చేశారు. శాంతియుతంగా ధర్నా చేయడానికి ప్రయత్నించిన ఉపాధ్యాయులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ తీవ్రంగా ఖండించారు. సమస్యలను పరిష్కరించకపోగా.. శాంతియుతంగా ధర్నా చేయడానికి వచ్చిన ఉపాధ్యాయులను అరెస్టుం చేయడం ఏమిటని మండిపడ్డారు. అధికారులు ఇప్పటికైనా సమస్యలను పరిష్కరిం చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కేజీబీవీ, యూఆర్ఎస్‌ల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, వారికి కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం పాఠశాల విద్య డైరక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయుడానికి ప్రయత్నించగా ధర్నాకు అనుమతి లేదంటూ పోలీసులు ఉపాధ్యాయులను అరెస్టు చేశారు. అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. కేజీబీవీల్లో సీఆర్‌టీలు, విద్యార్థినుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కేజీబీవీల దగ్గర మధ్యాహ్న భోజన సమయంలో నిరసనలు చేపట్టామని.. ఆ తరువాత జిల్లా కలెక్టరేట్ల ముందు నిరసన ప్రదర్శనలు, ధర్నా చేశామని వారు తెలిపారు. అయినప్పటికీ పాఠశాల విద్య కమిషనర్ స్పందించక పోవడంతోనే డైరక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయాల్సి న పరిస్థితి ఏర్పడిందన్నారు. కేజీబీవీల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి ఉద్యోగభద్రత కల్పించాలని, వారికి వారాంతపు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వాచ్ ఉమెన్, ఇతర సిబ్బందికి ఆది వారంతోపాటు.. పండుగ సెలవులు కూడా ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేజీబీవీల్లో పనిచేస్తున్న బోధనాసిబ్బందికి కూడా రెగ్యులర్ ఉపాధ్యాయుల మాదిరిగా అన్ని రకాల సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేజీబీవీల్లోని అన్ని రకాల ఖాళీలను భర్తీ చేయాలని విద్యార్థినులకు పౌష్టికాహారం, ట్రంక్‌పెట్టెలు, దుప్పట్లు, ఇంటర్ చదివేవారికి యూనిఫామ్‌లు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా అరెస్టు చేసిన టీపీటీఎఫ్ నాయకులను, ఉపాధ్యాయులను వెంటనే విడుదల చేయాలని రవీందర్ డిమాండ్ చేశారు.

### నల్లగొండ తరహాలో అన్ని జిల్లాలకు

# భారీగా నిధులు విడుదల చేయాలి

### సిఎం కెసిఆర్‌కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల తరువాత ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సర్కారు 1544 కోట్ల రూపాయల భారీ ప్యా కేజిగా నిధులు విడుదల చేసినట్లుగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఇదే తరహాలో నిధులు మంజూరు చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ సిఎం కెసిఆర్‌ను కోరింది. ఈ మేరకు సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి శనివారంనాడు కెసిఆర్‌కు లేఖ రాశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రజలు తమను అత్యధిక స్థానాల్లో గెలిపించినందుకు ప్రతిఫ లంగా ఈ నిధులు మంజూరు చేసినట్లు మంత్రులు మీడియాతో మాట్లాడిన విషయాన్ని పద్మనాభ రెడ్డి ఉదహరించారు. ఇలాంటి ప్రకటనలు ప్రజల్లో తప్పుడు సంకేతాల కు తావిస్తుందని ఆయన తెలిపారు. ఇలా చేయడం అధికార పార్టీని గెలిపిస్తేనే అభివృద్ధి పనులు జరుగుతాయని ప్రజలకు తప్పుడు సందేశం ఇచ్చినట్లవుతుందని ఆయన వెల్లడించారు. ఒక రకంగా ఇది ఓటర్లను ప్రలోభ పెట్టడమేనని ఆయన తెలిపారు. ఇదే సమయంలో రాష్ట్రంలో ఎక్కడైనా ఉప ఎన్నికలు వచ్చినపుడే మంత్రులు వస్తార ని, అభివృద్ధి పనులకు భారీగా నిధులు వస్తామని ప్రజలు అభిప్రాయపడే అవకాశం వుందని పద్మనాభ రెడ్డి తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు 1544 కోట్ల రూపాయల నిధుల మంజూరు చేయడాన్ని తమ సంస్థ స్వాగతిస్తుందని, ఇదే తరహాలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు భారీగా నిధులు విడుదల చేసి, అభివృద్ధి పనులను చేబ ట్టాలని, ఈ విషయంలో ప్రజలు ఎవరికి ఓటు వేశారనే విషయాన్ని పక్కనపెట్టాలని ఆయన కోరారు.

### కిలో టమోటా రూ.2 !

**పడిపోయిన ధరలు**

**భారీగా నష్టపోతున్న రైతాంగం**

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలో టమోటా ధరలు భారీగా పడిపోయాయి. రైతుల వద్ద కిలో 2 రూపాయలకు కొనుగోలు చేస్తున్న వ్యాపారులు వాటిని మార్కెట్‌లో 10 రూపాయల నుండి 20 రూపాయల వరకూ అమ్మి పెద్ద ఎత్తున లాభాలు ఆర్జిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 25 వేల ఎకరాల్లో రైతులు టమాటాలను పండిస్తున్నారు. ఇందు కోసం ఎకరానికి 30 వేల రూపాయల నుండి 40 వేల రూపాయల వరకూ పెట్టుబడి పెడుతున్నారు. అయితే టమాటా ధరలు భారగా పడిపోవడంతో పెట్టుబడులు కాదుకదా, కోత కయ్యే కూలీ రేట్లు కూడా రావడంలేదని రైతాంగం కన్నీటి పర్యాంతమవుతోంది. రెండు నెలల క్రితం వరకూ టమాటాకు రైతు రేటు క్వింటాల్ 4 వేల రూపాయల వరకూ ధర పలికింది. దీంతో మార్కెట్‌లో వ్యాపారులు కిలో టమాటాను 50 రూపాయల వరకూ ధర ఉండేది. అక్టోబర్ నెలలో మార్కెట్‌లో కిలో టమాటా 40 రూపాయలకు పడిపోగా, రైతులకు కిలో 20 రూపాయల చొప్పున చెల్లించారు. ఇక నవంబరు నెల మూడు వారాల వరకూ కిలో టమాటా మార్కెట్ట్‌లో 20 రూపాయలు ఉండగా, రైతుల వద్ద 10 రూపాయలకు కొనుగోలు చేశారు. తదుపరి రైతులకు కిలోకు 5 రూపాయలకు కొనుగోలు చేయగా, ఇప్పుడు 2 రూపాయలకే వ్యాపారులు అడుగుతున్నారని పలవురు కన్నీటి పర్యాంతమవుతున్నారు. ప్రధానంగా పక్క రాష్ట్రాల నుండి భారీగా దిగుబడులు వస్తుండటంతో రైతుల వద్ద కొనుగోలు రేట్లను వ్యాపారులు తగ్గించివేశారు. మహారాష్ట్రలోని నాందేడ్, నాగపూర్, కర్నాటకలోని కోలార్, బెంగుళూరు, బంగారుపేట్, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్, అనంతపురం, నంద్యాల, బళ్లారి తదితర ప్రాంతాల నుండి తెలంగాణకు భారీగా టమాటాలు దిగుమతి అవుతు న్నాయి. కిలో 2 రూపాయలు అయితేనే తీసుకుంటామని స్పష్టం చేస్తున్నా రు. కూలీలను తీసుకెళ్లి కోత కోయిస్తుంటే కూలీ రేటు కూడా రావడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు రవాణా చార్జీలు తదితర ఖర్చులు రాకపోవడంతో కాయలు కోయకుండా తోటల్లోనే వదిలివేస్తున్నారు.

# అమరుల కుటుంబాలను విస్మరించిన ప్రభుత్వం

### యువజన సమితి, విద్యార్థి జనసమితి సదస్సులో పాల్గొన్న పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ (తార్నాక), డిసెంబరు 3, ప్రభాతవార్త:** మలిదశ ఉద్యమంలో అమరులైన కుటుంబాలను టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, ఉద్యమ ఆకాంక్షను నెరవేర్చుతామని హామినిచ్చి గద్దెనెక్కిన టిఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాల్సి న సమయం దగ్గరకు వచ్చిందని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. యువజన సమితి, విద్యార్థి జనసమితి ఆధ్వర్యంలో శనివారం ఉస్మానియా యూనివర్సిటీ ఐసిఎస్ఎస్ఆర్‌హాల్లో మలిదశ తెలంగాణ ఉద్యమ నేత కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా యూత్ డిమాండ్స్ డే సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రేవంత్‌రెడ్డి మొదట ఆర్ట్స్ కాలేజ్ ఎదుట శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సదస్సులో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ యావత్ తెలంగాణలో రాష్ట్ర సాధనకై ముందడుగు వేసిన విద్యార్థి శ్రీకాంతాచారి అని కొని యాడారు. మలిదశ ఉద్యమంలో అమరులైన 1200 మంది కుటుంబాలకు ఆర్థిక సాయం, ఉద్యోగం, భూమి ఇస్తామని అసెంబ్లీలో ప్రకటించారు కాని వారికి సాయం అందలేదని ఆరోపించారు. 550 కంటే ఎక్కువ మంది అమరులను ప్రభుత్వం గుర్తించకపోవడం విచారకరం అన్నారు.

ఆనాటి శ్రీకాంతాచారి నుంచి ఈ నాటి సునిల్‌నాయక్ వరకు జరిగిన త్యాగాలు ఎన్నో అన్నారు. గతంలో ఓయూకు రాకుండా నన్ను అడ్డుకోవాలని చూసినా వచ్చి విద్యార్థులకు అండగా ఉన్నానని గుర్తు చేశారు. మీ కడుపు నిండితే, మీ ఇల్లు పండితే చాలా అని సిఎంనుద్దేశించి మాట్లాడారు. నిరుద్యోగంలో దేశంలో మన రాష్ట్రం ఐదో స్థానంలో ఉందని ఓ సంస్థ నివేదిక ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో దుర్మార్గపు రాజ్యం నడుస్తోందని ఆరోపించారు.

ఆంధ్రా పాలనలో కూడ ఇంత దారుణం జరుగలేదన్నారు. రాచరికపు మనస్తత్వంతోనే ఈ అణచివేత అన్నారు. సామాజిక న్యాయాన్ని కేసీఆర్ తుంగలో తొక్కారని ఆరోపించారు. మళ్లీ అలజడి రేగితే అందులో కేసీఆర్ కాలి బూడిద అవుతారన్నారు. టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ. కోదండరాం మాట్లాడుతూ యూనివర్సిటీలను పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతున్నదన్నారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక కంపెనీలలో భూమి పుత్రులకే ఉద్యోగాలనివ్వాలన్నారు. నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలన్నారు. ఉద్యోగ, ఉపాధి కల్పన లక్ష్యంగా ఆర్థిక విధానాలు తయారు చేయాలన్నారు. యువజన సమితి యూత్ రాష్ట్ర అధ్యక్షుడు సలీం పాష అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ప్రొ. పీఎల్ విశ్వేశ్వర్ రావు, ప్రొ. హరగోపాల్, తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బైరి రమేష్, నిజ్జన రమేష్ ముదిరాజ్ విద్యార్థి జనసమితి వర్కింగ్ ప్రెసిడెంట్ సర్దార్ వినోద్‌కుమార్, విద్యార్థి జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసంపల్లి అరుణ్ కుమార్, కొత్త రవి, ఎర్ర వీరన్న, ప్రశాంత్, నరేందర్, జీవన్‌తోపాటు నిరుద్యోగ జేఏసీ నాయకులు చినగాని దయాకర్, మానవతారాయ్ పలువురు పాల్గొన్నారు.



ఓయు ఐసిఎస్ఎస్ఆర్ హాల్‌లో అభివాదం చేస్తున్న పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, చిత్రంలో ప్రొ.కోదండరాం తదితరులు





సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు నరహరి, వేణు, శ్రీనివాస్ తదితరులు

## ఎంబిసి చైర్మన్ పదవి సంచార జాతులకు ఇవ్వాలి

### రాష్ట్ర సంచార జాతుల సంక్షేమ సంఘం వినతి

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎంబిసి కార్పొరేషన్ పదవికి సంచార జాతులకు ఇవ్వాలని అలాగే సంచార జాతులకు చట్టసభల్లో రాజ్యసభ సభ్యులుగా, ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల (ఎంబిసి)సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.యస్ నరహరి అన్నారు. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నరహరి మాట్లాడుతూ సంచార జాతులకు ఇప్పటివరకు చట్టసభల్లో ఎలాంటి ప్రాతినిధ్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమజాతులకు చట్టసభల్లో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సంచార జాతులు రాష్ట్ర వ్యాప్తంగా 40లక్షలకు పైగా ఉన్నారని కేవలం ఓటుబ్యాంకు గా చూడకుండా ఆయా కులాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా 36 ఎంబిసి కులాలకు గురుకుల సీట్లలో 5శాతం రిజర్వేషన్లు ప్రకటించినందుకు సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా సంచార జాతులను పట్టించు కోలేదని సిఎం కెసిఆర్ సంచార జాతుల భవనానికి 10 ఎకరాలు, 10 కోట్లు కేటాయించారని అయితే భవన నిర్మాణ పనులు ప్రారంభించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్, యూత్ ప్రెసిడెంట్ వేణు, రాష్ట్ర నాయకులు రవీందర్,రవీంద్రనాథ్‌లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఒయు పిహెచ్‌డి ఎంట్రన్స్ పరీక్షలు

### 9,776 మంది దరఖాస్తు.. 6,656 మంది హాజరు

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఎంట్రన్స్ పరీక్షలను డిసెంబర్ 1 నుంచి 3 వరకు నిర్వహించారు. పరీక్షలకు 9776 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 6656 మంది హాజరయ్యారని ఉస్మానియా యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరక్టర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో 9 సంవత్సరాల తరువాత పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం ప్రవేశపరీక్షను నిర్వహించారు. పీహెచ్‌డీ ఎంట్రన్స్ పరీక్షలను డిసెంబర్ 1 నుంచి 3 వరకు ప్రతి రోజూ 3 సెషన్‌లలో నిర్వహించారు. రోజు పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు.. రెండో సెషన్‌ను మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 2 గంటల వరకు మూడో సెషన్‌ను సాయంత్రం 3.30 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించారు. కామర్స్‌కి(841), కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌కి(771), ఇంగ్లీష్‌కి(723) అత్యధిక మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 47 సబ్జెక్టుల్లో పీహెచ్‌డీ అడ్మిషన్లు తీసుకోనున్నారు.

## 14 నుండి హమాలీల నిరవధిక సమ్మె

### ధాన్యం కొనుగోలుపై తీవ్రప్రభావం

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14వ తేదీ నుండి హమాలీలు నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయించారు. హమాలీల సమస్యలు పరిష్కరిచాలని గతంలో పలుమార్లు రాష్ట్ర కమిషనర్‌కు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మె చేయాల్సి వస్తున్నట్లు కామారెడ్డిలో హమాలీల సంఘం ప్రకటించింది. గత జనవరి 1వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేట్లు కార్మికులకు పెంచుతామని సంబంధిత కమిషనర్ హామీ ఇచ్చినా ఇప్పటి వరకూ దాన్ని అమలు చేయకపోవడంతో తాము సమ్మెకు వెళుతున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. అలాగే ఎగుమతి, దిగుమతి రేట్లు క్వింటాలుకు 30 రూపాయలు చెల్లించడంతో పాటు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, గోదాములు నిర్మించాలని, మహిళా స్వీపర్లకు కనీస వేతనాలు 10 వేల రూపాయలు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, గోదాముల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కాగా హమాలీల సమ్మెతో కామారెడ్డి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లపై తీవ్ర ప్రభావం చూపనుంది. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం ఎగుమతి, దిగుమతులు లేక ఎక్కడివక్కడే నిలిచిపోనున్నాయి. దీంతో ధాన్యం కొనుగోలుకు ఆటంకం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది.

# జీఎస్టీతో పత్తి మార్కెట్ బంద్

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** పత్తి కొనుగోళ్లపై జీఎస్టీ బకాయిలు చెల్లించాలని అధికారులు నోటీసులు జారీ చేయడంతో తెలంగాణలోని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డులో వ్యాపారులు సమ్మె చేస్తున్నారు. రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ అధికారుల వ్యవహార కారణంగా నే పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు వ్యాపారులు ప్రకటించారు. దీంతో పత్తి కొనుగోళ్లు జరగక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. జీఎస్టీ అమలు చేయక ముందు పత్తి వ్యాపారులు కొనుగోళ్లపై 5 శాతం వ్యాట్, మరో 2 శాతం సెస్‌ను చెల్లించేవారు. 2017 జూలై 1 నుండి జీఎస్టీ అమల్లోకి రావడంతో అప్పటి నుండి రాష్ట్రంలోని పత్తితో సహా అన్ని రకాల పంటల ఉత్పత్తులపై ఒకే రకమైన అమ్మకం పన్ను అమలు చేస్తున్నారు. అయితే 2017 నవంబరు నెల నుండి కేవలం పత్తి కొనుగోళ్లపై 5 శాతం చొప్పున జీఎస్టీని విధించారు. అయితే వీటి గుర్చి తెలియని వ్యాపారులు పత్తి కొనుగోలు సమయంలో పాత పద్ధతిలోనే 5శాతం మేర జీఎస్టీని చెల్లించారు. దీన్ని గుర్తించిన వాణిజ్య పన్నుల శాఖ అధికారులు మారిన నిబంధనల ప్రకారం 5 శాతం జీఎస్టీని గతం నుండి చెల్లించాలని నోటీసులు జారీ చేయడం వివాదానికి దారితీసింది. ఈ విధంగా ఒక్క ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలోనే 30 మంది పత్తి వ్యాపారులు 30 కోట్ల రూపాయలను చెల్లించాలని నోటీసుల్లో స్పష్టం చేశారు. ఇదే విధంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పత్తి వ్యాపారులు దాదాపు 60 కోట్ల రూపాయలకు పైగా చెల్లించాలని వత్తిడి చేయడంతో ఇది తేలేంత వరకూ కొనుగోలు చేయబోమని వ్యాపారులు నిర్ణయం తీసుకున్నారు. ఫలితంగా పత్తికొనుగోలు జరగక మార్కెట్ యార్డు అధికారులు సెలవులు ప్రకటించారు. దీంతో పత్తికొనుగోలు నిలిచిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

# పంటల బీమాలో మార్పులు

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** వివిధ కారణాలతో పంటలు దెబ్బతిన నష్టపోయిన ప్రతీ రైతుకు బీమా సదుపాయం అందేలా కేంద్రం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు పరిహారం చెల్లించేందుకు దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఫసల్ బీమ యోజన పథకంలో మార్పులు చేస్తూ కేంద్రనవ్యవసాయ మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. పంటల బీమా పథకం రైతాంగానికి మరింత వెసులుబాటు కల్పించేలా చర్యలు చేపట్టింది. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులు, పరిణామాలు, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఈ మార్పులు చేయతలపెట్టింది. ఇందులో భాగంగా రైతులు ముందుగా నిర్దేశించిన ప్రీమియంను చెల్లించాల్సి ఉంటుంది. ఖరీఫ్ సీజన్‌లో పంట కోసం బీమా మొత్తంలో 2 శాతం మేర రైతులు ప్రీమియంను చెల్లించాల్సి ఉంటుంది. అలాగే రబీ సీజనులో పంటకు 1.5శాతం వరకూ ప్రీమియం చెల్లించాలి. వాణిజ్య, ఉద్యాన పంటలకు అయితే ప్రీమియంలో గరిష్టంగా 5 శాతం బీమా ప్రీమియంను చెల్లించాల్సి ఉంటుంది. అలాగే ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్ విధానంలో రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కేంద్ర వ్యవసాయ శాఖ స్పష్టంచేసింది. ఇటీవల ఒరిస్సా, మధ్యప్రదేశ్, జార్ఖండ్, హర్యానా, పంజాబ్, మహారాష్ట్ర, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో కురిసిన భారీవర్షాల వల్ల పంటలు దెబ్బతిన్నాయి. వాతావరణసంక్షోభం, మార్పులు వంటివి చోటు చేసుకోవడంతో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో మార్పులు చేసేందుకు చర్యలు చేపట్టింది.

## క్రిస్టియన్ భవన నిర్మాణానికి భూమి కేటాయించిన ప్రభుత్వం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్3:** క్రైస్తవ వర్గాలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త ప్రకటించింది. రానున్న క్రిస్మస్‌కు ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించనున్న వేడుకల సందర్భంగా క్రిస్టియన్ వర్గాల ప్రతినిధులు,అధికారులతో మంత్రి కొప్పుల ఈశ్వర్ సమీక్ష నిర్వహించారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈనెల 21 లేదా 22 తేదీల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మంత్రి కేటీఆర్ చే క్రిస్మస్‌కి ముందే ఉప్పల్ బాగయత్ పరిధిలో 2 ఎకరాల స్థలంలో క్రిస్టియన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని మంత్రి ఈశ్వర్ హామీ ఇచ్చారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఇప్పటికే జిల్లాల పరిధిలో క్రైస్తవ మహిళలకు పంపిణీ చేయనున్న దుస్తులను విడుదల చేశారు. క్రిస్మస్ శాంపిల్ కేక్‌ను కట్ చేశారు.

# నిధుల మళ్లింపు నిజమే!

## విచారణలో గుర్తించిన అధికారులు

## ఎన్నారై ఆస్పత్రిలో ముగిసిన ఇడి సోదాలు

**అమరావతి, డిసెంబరు 3, ప్రభాతవార్త :** మంగళగిరి మండలం చినకాకానిలోని ఎన్నారై హస్పటల్, దానికి అనుబంధమైన మెడికల్ కాలేజీలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) సోదాలు శనివారం మధ్యాహ్నానికి ముగిశాయి.మొత్తం 27 గంటల పాటు జరిపినసోదాల్లో పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తుంది.ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు గతంలో ఎన్నారై ఆస్పత్రిలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టినట్లు తెలుస్తుంది.దీనికి సంబంధించి ఎన్నారైఆస్పత్రి డైరెక్టర్లుగా వ్యవహరించిన పలువుర్ని ఈడి అధికారులు విచారించారు.గతంలో ట్రెజరర్‌గా పనిచేసిన అక్కినేని మణి బసవరాజు చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ నల్లి మోహన్‌లతోపాటు మరో 25మంది విచారించినట్లు సమాచారం.ఎన్నారై ఆస్పత్రి నిధులను సొంత ఖాతాలకు మళ్లించినట్లు ఆరోపణలు విని పిస్తున్నాయి. శుక్రవారం ఉదయం ఢిల్లీ నుంచి వచ్చిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్ట రేట్ 4ప్రత్యేక బృందాలుగా విడిపోయి పలు రికార్డులు పరిశీలించారు. కోవిడ్ సమయంలో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందిన 1509 మంది వివరాలు రికార్డుల్లో చేర్చలేదని,ఆస్పత్రి యాజమాన్యం నిర్వాకం వలనే కోట్ల రూపాయలు గోల్‌మాల్ జరిగినట్లు వాటిపై ఆరా తీస్తున్నట్లు సమాచారం.ఎన్నారై, మేనేజ్‌మెంట్ కోటాల్లో మెడికల్ సీట్లకు కోట్ల నిధులు వసూలు చేసినట్లు ఈడికి సమాచారం ఉన్నట్లు తెలుస్తుంది.ఈడి అధికారుల సోదాల సమయంలో ఆస్పత్రి సిబ్బంది ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.ఆస్పత్రిలోనికి ఎవర్ని రానివ్వకుండా ఈడి అధికారులు సీఆర్‌పిఎఫ్ సిబ్బందిని మోహరించారు. ఆస్పత్రి,వైద్య కళాశాల, పలువురు డైరెక్టర్ల నివాసాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు జరిపినట్లు తెలుస్తుంది.ఎన్నారై ఆస్పత్రి వైద్య కళాశాలల డైరెక్టర్ల నివాసాలు అలాగే వారికి సంబంధించిన వారి ఇళ్లలోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం, ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు మంగళగిరి రూరల్ పోలీస్టే షన్‌కు చేరుకొని గతంలో ఎన్నారై పాలకమండలి సభ్యుల వివాదాలకు సంబంధించి పోలీస్టేషన్‌లో నమోదైన కేసుల తాలూకు ఎఫ్ఐఆర్ కాపీలను స్వాధీనం చేసుకున్నారు.రెండు రోజుల పాటు ఎన్నారై జరిగిన సోదాలు మంగళగిరి ప్రాంతంలో చర్చనీయాంశంగా మారాయి.

# రైతులకు మరింత సులువుగా రుణాలు

## బ్యాంకులకు కేంద్రం సూచన

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** రైతాంగానికి మరింత సులభతరంగా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం సూచించింది. రైతుల ఆదాయాన్ని పెంచడానికి, సాగు అభివృద్ధి కోసం నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ శుక్రవారం బ్యాంకులకు విజ్ఞప్తి చేశారు. రైతుల కోసం అనేక పథకాలు ప్రారంభించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. వీటివల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల ఆదాయాన్ని పెంచడానికి కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా సులభంగా రుణాలు ఇవ్వాలని స్పష్టం చేశారు. కాగా ఆర్థిక మంత్రి ప్రభుత్వ రంగ బ్యాంకుల ముఖ్య కార్యనిర్వహణాధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. రైతు ఆదాయంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా గ్రామీణులకు సహాయం చేసేందుకు బ్యాంకు సాంకేతికతను అప్‌గ్రేడ్ చేయాలని ప్రాంతీయ బ్యాంకులకు సూచించారు. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు రైతులకు సులభంగా రుణాలు మంజూరు చేయాలని, వ్యవసాయ పెట్టుబడులకు అవసరమైన రుణాలను పంపిణీ చేయడంలో బ్యాంకులు రైతులను ఇబ్బందులకు గురి చేయరాదని స్పష్టం చేశారు. ఈ సమావేశం అనంతరం మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ మంత్రి పురుషోత్తం రూపాలా రైతులకు సస్యాగాత రుణాలు ఎలా అందచేయాలో అనేదానిపై అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే ఫిషింగ్, డెయిరీ రంగంలో నిమగ్నమైన వారికి కిసాన్ క్రెడిట్ కార్డులను జారీ చేసే విషయంపై ఆర్థిక శాఖ సహాయ మంత్రి భగవత్‌కే కరాడ్ చర్చించారు. వ్యవసాయ రుణాల్లో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పాత్రపై దృష్టిసారించాలన్నారు. ఇదికాకుండా డిజిటలైజేషన్,సాంకేతికతను మెరుగుపరచడంలో బ్యాంకులు సహాయం చేయాలని పేర్కొన్నారు.

# రాష్ట్రపతి ముర్ము నేడు విజయవాడ రాక

## పోరంకిలో ఘనంగా పౌర సన్మానం, భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం



**గన్నవరం, డిసెంబరు 3, ప్రభాతవార్త :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేడు విజయవాడ రానున్నారు. రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ముకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున విజయవాడ శివారుల్లో పౌరసన్మాన కార్యక్రమంలో ఏర్పాటు చేసారు. రాష్ట్రపతి ఆదివారం ఉదయం 7.55 గంటలకు ఢిల్లీలో వాయుసేన ప్రత్యేక విమానంలో బయలుదేరి ఉదయం 10.15గంటలకు విజయవాడ (గన్నవరం) అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. విమానాశ్రయంలో రాష్ట్రపతికి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలుకు తారు. అనంతరం 10.30గంటలకు గన్నవరం విమానాశ్రయం నుండి బయలు దేరి 11గంటలకు విజయవాడలోని రాజ్‌భవన్‌కు చేరుకుంటారు. 11.30గంటల ఇక్కడి నుండి రోడ్డుమార్గాన బయలుదేరి 11.45కి విజయవాడ నగర శివారుల్లోని పోరంకి వెళతారు. మధ్యాహ్నం 12.30గంటల వరకు సన్మాన కార్యక్రమం ఉంటుందని అధికారులు తెలిపారు. భోజనం అనంతరం మధ్యాహ్నం 1.45కు అక్కడి నుండి బయలుదేరి 2.15గంటలకు విజయవాడ విమానాశ్రయానికి చేరుకుని వాయుసేన విమా నంలో విశాఖపట్నం వెళతారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పా ట్లును ప్రభుత్వ యంత్రాంగం చేస్తుంది. కృష్ణాజిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా స్వయంగా ఈ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఉదయం విజయవాడ విమానాశ్రయంతోపాటు, రాష్ట్రపతి రాకపోకలు సాగించే రోడ్డుమార్గాలను, సన్మానం జరిగే వేదిక తదితర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు. ప్రోటోకాల్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కోవిడ్‌ప్రోటోకాల్ పాటిస్తూ టెస్టులు చేయాలని, ఫైర్‌సేఫ్టీ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్రపతి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. పౌర సన్మాన కార్యక్రమానికి వచ్చే ఆహ్వానితులు గంట ముందుగానే వేదిక వద్దకు రావాలని సూచించారు. రాష్ట్రపతి పర్యటన సాగే రహదారుల్లో గట్టిబందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. పౌర సన్మాన కార్యక్రమంలో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌తో పాటుగా సీఎం జగన్ పాల్గొంటారు.

**రాష్ట్రపతి రాక సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు**

నేడు రాష్ట్రపతి నగరానికి రానున్న సందర్భంగా ట్రాఫిక్‌ను మళ్ళించనున్నట్లు విజయవాడ సిపి క్రాంతి రాణా టాటా తెలిపారు.నేడు నగరం లోకి భారీ,గూడ్స్ వాహనాలకు అనుమతి లేదని సదరు వాహనాలను ఈ క్రింది మార్గాల్లో మళ్ళిస్తామని తెలిపారు. విశాఖ నుండి హైదరాబాద్‌ల మధ్య భారీ,మధ్యతరహా రవాణా వాహనాలను ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మళ్ళింపు: విజయవాడ వైపుకు వీటిని అనుమతించకుండా హనుమాన్‌జంక్షన్, నూజివీడు, మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం వైపుగా మళ్ళిస్తామని తెలిపారు.హైదరాబాదు నుండి విశాఖ వెళ్లే వాహనాలను విజయవాడ లోకి అనుమ తించమని, వాటిని ఇబ్రహీంపట్నం, జి.కొండూరు,మైలవరం, నూజివీడు, హను మాన్ జంక్షన్ మీదుగా మళ్లించనున్నామన్నారు.

విశాఖ నుండి చెన్నైల మధ్య భారీ,మధ్య తరహా రవాణా వాహనాల రాకపోకల **మళ్లింపులు ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు:**

విశాఖ నుండి చెన్నై వెళ్ళే వాహనాలు హనుమాన్‌జంక్షన్,అవనిగడ్డ, రేపల్లె, బాపట్ల,చీరాల,త్రోవగుంట మీదుగా వెళ్లాలని తెలిపారు. చెన్నై నుండి విశాఖల మధ్య భారీ మధ్య తరహా రవాణా వాహనాలు ఉదయం 6.30 నుండి 9 గంటల వరకు ప్రకాశం జిల్లా త్రోవగుంట వద్ద మళ్ళించి చీరాల, బాపట్ల, రేపల్లె, అవనిగడ్డ, హనుమాన్ జంక్షన్ మీదుగా మళ్ళిస్తామన్నారు. గుంటూరు నుండి విశాఖల మధ్య భారీ,మధ్య తరహా రవాణా వాహనాలను ఉదయం 6.30 నుండి 9 గంటల వరకు బుడంపాడు వద్ద నుండి పొన్నూరు, రేపల్లె, అవనిగడ్డ,హనుమాన్‌జంక్షన్ మీదుగా విశాఖకు పంపుతామని పేర్కొన్నారు. చెన్నై నుండి హైదరా బాద్‌ల మధ్య భారీ,మధ్య తరహా రవాణా వాహనాలను ఉదయం 7.30 నుండి 10.30 వరకు మేదరమెట్ల నుండి అద్దంకి,పిడుగురాళ్ల, నడికుడి, నార్కెట్‌పల్లి వైపుకు మళ్లిస్తామన్నారు. మచిలీపట్నం నుండి విజయ వాడకు వచ్చే భారీ,మధ్యతరహా వాహనాలను ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గటల వరకు కంకిపాడు వద్ద నిలువరిస్తామని,మచిలీపట్నం నుండి తాడిగడప వైపుకు భారీ,మధ్యతరహా రవాణా వాహ నాల రాకపోకలకు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు.

# రాజకీయాల్లో పరాజితుడనే

## అందుకు బాధపడటం లేదు : పవన్




**విజయవాడ, డిసెంబరు 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాల్లో పరాజిత నేతనని జెఎస్పీ నేత పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేసారు. రాజకీయాల్లో తాను ఓటమి పాలయ్యానన్నారు.ఈ విషయాన్ని చెప్పుకోవడానికి తాను ఎటువంటి సం కోచపడనన్నారు. హైదరాబాద్ శిల్ప కళావేదికలో ఏర్పాటు చేసిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్ ఆఫ్ ఇండియా సదస్సులో పవన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా "ఫేసింగ్ ది ఫ్యూచర్" అంశంపై సీఏ విద్యార్థులనుద్దేశించి ప్రసం గించారు." నా పరాజయాల గురించి నిర్భయంగా మాట్లాడుతూ పరాజ యం లోనే జయం ఉంటుంది. డబ్బున్న వాళ్లంతా గొప్పోళ్లు, పేరున్న వాళ్లంతా మహా నుభవాలు అనుకోవద్దన్నారు. ప్రతి ఒక్కరిని గుడ్డిగా నమ్మొద్దు దేవుడిని కూడా గుడ్డిగా నమ్మొద్దు,ఏదీ తప్పు, ఏదీ ఒప్పు అనేది నిర్ణయించుకోవాలన్నారు. మన వ్యక్తిగత విజయమే దేశానికి పెట్టుబడిని పవన్ కల్యాణ్‌అన్నారు. ఏఅంశాన్ని తాను నిర్మోహమాటంగా చెబుతున్నారన్నారు.విద్యార్థులతో తన అనుభవాలను పంచుకున్నా పవన్ కల్యాణ్‌ను తనను ఉద్దేశించి విద్యార్థులు సిఎం, సిఎం అంటూ నినాదాలు చేసారు. దాంతో పవన్ సిఎం, సిఎం అనే నినాదాలు సరికాదన్నారు.దీనిని నేను అంగీకరించ నన్నారు. రాజకీయాలు పరాజితుడుగా ఉన్నందుకు తానేమీ బాధపడడం లేదన్నారు.అంతేకాదు,పెయ్యూలర్ అనేది విజయానికి విజయానికి సగం అడుగు దూరంలో ఉంటుందన్నారు.గెలుపును కాదు ఓటమిని స్థయిర్యంగా తీసుకోవాలని ఆయన వ్యాఖ్యానించినప్పుడు విద్యార్థులంతా పెద్దఎత్తున కరతాళ ధ్వనులు చేసారు.ఓటమితో తాను చాలాఅంశాలపై తానుఅవగాహన పెంచుకుంటానన్నారు.

# ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితేనే జీవితానికి పరిపూర్ణత

### ప్రత్యేక శ్రద్ధ కనబరించేందుకు దివ్యాంగుల శాఖను ఏర్పాటు చేశాం

### ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్3:** ప్రపంచంలో సంపూర్ణ మానవుడు అంటూ లేడనీ,సమస్యలను అధిగమిస్తూ ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగడం ద్వారానే జీవితానికి పరిపూర్ణత చేకూరుతుందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా సిఎం కెసిఆర్ దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మన్యూనతకు లోనుకాకుండా,ఆత్మస్థైర్యంతో లక్ష్యాలను సాధించాలని దివ్యాంగులకు సిఎం పిలుపునిచ్చారు. ఆసరా అవసరమైన దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తున్నదనీ,తెలంగాణ రాష్ట్రం దివ్యాంగుల సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా నిలిచిందని సిఎం తెలిపారు. దివ్యాంగుల సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని అత్యుత్తమ రాష్ట్రంగా గుర్తించి కేంద్రం అవార్డులు అందించిన విషయాన్ని సిఎం గుర్తు చేసుకున్నారు. దివ్యాంగుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధను కనబరిచే ఉద్దేశంతో మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి దివ్యాంగుల(వికలాంగుల) శాఖను ప్రత్యేక శాఖగా స్వతంత్ర విభాగంగా ఏర్పాటు చేశామని సిఎం తెలిపారు.

ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వాలు దివ్యాంగులకు రూ.500ల పెన్షన్‌తో సరిపడితే, స్వరాష్ట్రంలో ఒక కుటుంబంలో ఎంత మంది దివ్యాంగులు ఉంటే అంతమందికి 3016 రూపాయల పెన్షన్‌ను అందిస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తున్నామని సిఎంఎ తెలిపారు. దివ్యాంగులకు డబుల్ బెడ్ రూం, దళితబంధు పథకాలతో పాటు,ఇతర పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్,ఉద్యోగ నియామకాలలో 4శాతం రిజర్వేషన్‌ను అమలు చేస్తున్నామని సిఎం తెలిపారు. పోటీ పరీక్షల కోసం సన్నద్ధమవుతున్న దివ్యాంగుల కోసం ఉచిత కోచింగ్‌తో పాటు మెటీరియల్,ఉద్యోగ సర్వీసులో ప్రత్యేక అలవెన్సులు,ఎకనామిక్ రిహాబిలిటేషన్ సెంటర్లు, దివ్యాంగుల సలహా మండలి,ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక వెబ్‌సైట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయాన్ని సిఎం తెలిపారు. దివ్యాంగులకు అవసరమైన వీల్ చైర్లు,త్రీ వీలర్ స్కూటీలు,చేతి కర్రలు మొదలైనవి సమకూరుస్తూ రోజువారి జీవితంలో వారు ఎదుర్కొనే ప్రతిబంధకాలను తొలగించే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. దివ్యాంగులకు ప్రత్యేక విద్యను అందించేందుకు ఆశ్రమ పాఠశాలలు,హాస్టళ్లు ఏర్పాటు చేయడంతో పాటు,ప్రీ మెట్రిక్,పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని సిఎం తెలిపారు. ఇలా అవకాశం ఉన్న ప్రతీ చోట వారి దివ్యాంగుల ఆత్మగ గౌరవాన్ని,ఆత్మస్థైర్యాన్ని,సాధికారతకు పెంచే దిశగా,అవసరమైన అన్ని కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నదని సిఎం తెలిపారు. రాబోయే కాలంలో దివ్యాంగుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మరెన్నో కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నదని సిఎం తెలిపారు. దివ్యాంగులను మనలో ఒకరుగా ఆదరిస్తూ, వారి సాధికారత కోసం సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ పిలుపునిచ్చారు.

# జీరో కొవిడ్ పాలసీ సడలిస్తే చైనాలో మృతులు ఎక్కువే: వెల్లడించిన పరిశోధకులు



**బీజింగ్, డిసెంబరు3:** కొవిడ్ మహమ్మారి నుంచి ప్రపంచదేశాలన్నీ దాదాపు బయటపడగా వైరస్ వెలుగు చూసిన చైనాను మాత్రం పట్టిపీడిస్తోంది. వైరస్ వ్యాప్తిని అడ్డుకోవడానికి ఆ దేశం జీరో కొవిడ్ విధానాన్ని అనుసరిస్తోంది. కఠిన లాక్‌డౌన్లను విధిస్తోంది. దీనిపై ఆ దేశ పౌరుల్లో నిరసన వ్యక్తమవుతోంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ అసంతృప్తి గళాన్ని వినిపిస్తున్నారు. దీంతో జీరో కొవిడ్ విధానాన్ని సడలించేందుకు చైనా ముందుకొచ్చినట్లు తెలుస్తోంది. అయితే పూర్తిస్థాయి ఆంక్షలు ఎత్తివేస్తే ఎదురయ్యే పరిణామాల పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. ఒకవేళ ఇప్పటికిప్పుడు ఆంక్షలను పూర్తిగా సడలిస్తే భారీ స్థాయిలో మరణాలు సంభవించే అవకాశం ఉందని పరిశోధకులు పేర్కొంటున్నారు. ప్రజల్లో హెర్డ్ ఇమ్యూనిటీ, వాక్సినేషన్ రేటు తక్కువగా ఉండడం వంటివి అందుకు కారణాలని చెబుతున్నారు. శుక్రవారం నాటికి చైనాలో 5,233 కొవిడ్ సంబంధిత మరణాలు సంభవించగా 3.31 లక్షల మందిలో కొవవిడ్ లక్షణాలు కనిపించాయి. హాంకాంగ్ తరహాలో పూర్తిగా కొవిడ్ ఆంక్షలను సడలిస్తే మెయిన్‌ల్యాండ్ చైనాలో దాదాపు 20 లక్షల మరణాలు సంభవించే అవకాశం ఉందని గ్వాంగ్జీ ప్రాంతంలో ఉన్న సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ హెడ్ జౌ జియాటంగ్ అంచనా వేశారు. గత నెలలో షాంఘై జర్నల్‌లో ప్రచురితమైన తన పరిశోధనా పత్రంలో ఈ విషయం పేర్కొన్నారు. అలాగే కొవిడ్ కేసులు 23 కోట్లకు చేరే అవకాశం ఉందని అంచనావేశారు. చైనా, అమెరికాకు చెందిన పలువురు పరిశోధకులు ఈ యేడాది మే నెలలో మరో అంచనాను వెలువరించారు. వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేయకుండా, ఆరోగ్య మౌలిక సదుపాయాలు మెరుగుపరచకుండా జీరో కొవిడ్ పాలసీ నుంచి చైనా పూర్తిగా వైదొలిగితే దాదాపు 15 లక్షల మరణాలు సంభవించే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. కొవిడ్ దశ పీక్‌కు చేరినప్పుడు ఇన్సెంటివ్ కేర్‌లకు 15 రెట్ల డిమాండ్ ఏర్పడే అవకాశం ఉందని అంచనావేశారు. వ్యాక్సినేషన్‌పై దృష్టి పెడితే మరణాల సంఖ్య తగ్గే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. జీరో కొవిడ్‌ను పూర్తిగా ఎత్తివేస్తే 13 లక్షల నుంచి 21 లక్షల మంది మరణించే అవకాశం ఉందని బ్రిటిష్ సైంటిఫిక్ ఇన్ఫర్మేషన్ అండ్ అనలిటిక్స్ కంపెనీ ఎయిర్‌ఫినిటీ పేర్కొంది. వ్యాక్సినేషన్, బూస్టర్ రేట్ తక్కువగా ఉండడం, హైబ్రిడ్ ఇమ్యూనిటీ లేకపోవడం వంటి కారణాల వల్ల భారీగా మరణాలు సంభవించే అవకాశం ఉందని తెలిపింది. హాంకాంగ్‌లో ఫిబ్రవరిలో సంభవించిన బిఏ1 వేవ్‌ను పరిగణనలోకి తీసుకుని అంచనా వేసినట్లు తెలిపింది.

## భార్‌జోడో యాత్రలో వివాదాస్పద కంప్యూటర్‌బాబా నిందితుడితో కలిసి అడుగులేస్తున్న రాహుల్: బిజెపి



**అగర్‌మాల్వా, డిసెంబరు 3:** ఏఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్‌గాంధీచేపట్టిన భారత్‌జోడోయాత్రలో వివాదాస్పద స్వీయశైలి గాడ్‌మాన్ నామ్‌దేవ్‌దాస్ త్యాగి ఆకా అనే కంప్యూటర్‌బాబా పాల్గొనడంపై బిజెపి విమర్శలతో ధ్వజమెత్తింది. ఒక నేరచరిత్రకలిగిన నిందితుడైన వ్యక్తి ఆక్రమణల కేసులో గతంలో అరెస్టు అయిన వ్యక్తిని భారత్ జోడో యాత్రలోకి ఎలా ఆహ్వానించారని బిజెపి ప్రశ్నించింది. 2020లో త్యాగిని పంచాయితీసిబ్బందిపై చేయి చేసుకున్నారన్న ఆరోపణలపై అరెస్టుచేసారు. ఇండోర్‌లోని తన ఆశ్రమంలో అక్రమ నిర్మాణం కూల్చివేతకు వెళ్లిన సిబ్బందిపై త్యాగి చేయిచేసుకున్నట్లు అప్పట్లో పోలీస్‌కేసునమోదయింది. అయితే త్యాగి శనివారం అగర్‌మాల్వా జిల్లాలో ఉదయం రాహుల్‌నిర్వహిస్తున్న యాత్రలో పాల్గొన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దిగ్విజయ్‌సింగ్, రాహుల్‌గాంధీలతో చర్చలుజరుపుతూ కంప్యూటర్‌బాబా కొద్దినిమిషాలపాటు వారితోకూడా నడిచారు. ఈ సంఘటనపై బిజెపినేత నరేంద్ర సలూజా ధ్వజమెత్తారు. సలూజా కూడా ఇటీవలే కాంగ్రెస్‌కు రాజీనామాచేసి కాషాయం పార్టీలోచేరారు. కన్హయ్యకుమార్, స్వరభాస్కర్ ఇపుడు కంప్యూటర్‌బాబా జోడో యాత్ర ఏవిధంగాజరుగుతుందో అందరూ తెలుసుకోవాలని ఆయన ట్వీట్‌చేసారు. కంప్యూటర్‌బాబా ఆక్రమణల కేసులోనిందితుడని, ఈ అభియోగాలపైనే ఆయన జైలుకు కూడా వెళ్లాడన్నారు. అలాంటి నిందితుడితోకలిసి రాహుల్ అడుగులువేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. బిజెపి విమర్శలపై కాంగ్రెస్‌కూడా ధీటుగానే స్పందించింది. కాంగ్రెస్ మాజీ మంత్రి రాజ్‌కుమార్‌పటేల్‌మాట్లాడుతూ భారత్‌జోడోయాత్రలో అనేకమంది సన్యాసులు, మఠాధిపతులు కూడా పాల్గొంటున్న అంశాన్ని గుర్తుచేసారు. దేశశ్రేయస్సు కోసం నిర్వహిస్తున్న జోడోయాత్రలోప్రతి ఒక్కరికీ పాల్గొనే అర్హత ఉందన్నారు. త్యాగి అప్పట్లో 40వేల చదరపు అడుగుల స్థలం ఆక్రమించారని, ఆస్థలం విలువ 13కోట్లు ఉంటుందని ఈ ఆక్రమణల తొలగింపునకు వెళ్లిన పంచాయతీ సిబ్బందిని త్యాగి చేయిచేసుకుని కొట్టారని బిజెపినేతలు ఆరోపించారు. ఆయన ఆశ్రమం ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని కట్టారని, జంబూది హప్సి గ్రామంలో ఈ ఆశ్రమం ఉందని, జిల్లా యంత్రాంగం ఈ కట్టడాలను తొలగించిందని బిజెపినేతలు వెల్లడించారు.

## ముంబయి,నాగ్‌పూర్‌లలో ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు ఇండోనేసియా పోకచెక్కల స్మగ్లర్ల సోదాలు

### రూ.11.5 కోట్ల విలువైన 289.57 టన్నుల పోకచెక్కల స్వాధీనం

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు లెక్కకురాని 289.57 టన్నుల పోకచెక్కలను స్వాధీనంచేసుకున్నారు. వీటి విలువ మార్కెట్ లో 11.5 కోట్లుగా ఉంటుందని అంచనా. ముంబయి, నాగ్‌పూర్‌ప్రాంతాలనుంచి వీటినిస్వాధీనంచేసుకున్నారు. మొత్తం 17వాణిజ్య, నివాసిత ప్రాంతాల్లో ఈ రెండునగరాల్లోను ఇడి అధికారులు సోదాలునిర్వహించారు. ఇండోనేసియా ప్రాంతానికి చెందిన పోకచెక్కలను స్మగ్లింగ్‌చేస్తున్నట్లు వారికి సమాచారం అందడంతో ఈసోదాలు నిర్వహించారు. ఎక్కువగా ఈ స్మగ్లింగ్ ఇండో మైన్మార్ సరిహద్దు మీదుగా వస్తోంది. సోదాల్లో ఆఫీసులు, నివాసాల్లోను, గోదాముల్లోను కూడా నిర్వహించారు. యజమాని కెవైసి వివరాలను అందించలేదు. అలాగే ఏ వర్తకులు ఇక్కడ డిపాజిట్‌చేసిందీ కూడా గోదాముల్లో వివరాలు అందించలేదు. స్టాక్ రిజిస్టర్, బిల్స్,ఇన్వాయిస్‌లు, క్వాలిటీ పత్రాలు, రవాణా ధృవపత్రాలు వంటివి ఏమీ కూడా అధికారులకు ఇవ్వలేదు. దీనితో ఇడి మొత్తం 16.5 లక్షల నగదు తోపాటు వివిధ ఆధారాలను స్వాధీనంచేసుకుంది. మరికొన్ని డిజిటల్‌పత్రాలు కూడా రాబట్టింది. సిబిఐ గత ఏడాదిమార్చి5న నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈ దర్యాప్తును చేపట్టింది. ఐపిసి 420, బోగస్‌పత్రాలు సాయంతో వ్యాపారం 471, నేరపూరిత కుట్ర 120బి కింద కేసులునమోదుచేసింది. అలాగే అవినీతినిరోధకశాఖ చట్టంపరిదిలోకూడా కేసులునమోదుచేసినట్లు తేల్చింది. నాగ్‌పూర్ కేంద్రంగా ఉన్న వ్యాపారులు వివిధ ప్రజాప్రతినిధులసాయంతో నాసిరకం పోకచెక్కలను స్మగ్లింగ్‌చేసి భారత్‌లో అమ్ముతున్నారు. దక్షిణాసియా ప్రాధాన్యతా వాణిజ్య ఒప్పందం ఉన్న దేశాలనుంచి తెస్తున్నట్లు రికార్డుల్లో చూపించి స్వేఛ్ఛా వాణిజ్యం కింద పన్నులు ఎగ్గొడుతున్నారు. ఇండోనేసియా కేంద్రంగా చేస్తున్నట్లు నకిలీ బోగస్ ధృవపత్రాలను సంపాదించి వీటికింద బిల్లులు, ఇన్వాయిస్‌లు కూడా సృష్టించి కస్టమ్స్ సుంకాలను ఎగవేస్తున్నట్లు తేలింది. డిఆర్ఐ అధికారులు కూడా గతంలోఈ అక్రమ వ్యాపారంపై నిఘా ఉంచి ఎనిమిది షోకాజ్‌నోటీసులు కూడా జారీచేసింది. ఇడి జారీచేసిన ప్రకటన ప్రకారంచూస్తే ఇదంతా ఒకపక్కాప్రణాళికతోనే ఒక సరఫరాదారుల సిండికేట్ చేస్తోందని,ఇండోనేసియా పోకచెక్కలను కమిషన్ ఏజెంట్లు, లాజిస్టిక్ ప్రతినిధులు, రవాణాదారులు,హవాలా ఆపరేటర్లు, కొనుగోలుదారులు మొత్తం ఇందులో భాగస్వాములేనని తేల్చింది. ఇండోమైన్మార్‌సరిహద్దుగుండా ఇండోనేసియా పోకలనుభారత్‌కు రప్పిస్తున్నారని, బోగస్ దేశీయ ఇన్వాయిస్‌లను రూపొందించి నాగ్‌పూర్, గోండియా జిల్లాలకు రప్పించి విక్రయిస్తున్నట్లు తేలింది.

## ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నా

### తిరుమలలో తెలంగాణ గవర్నర్ తమిళిసై సుందరరాజన్



**తిరుమల,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నానని తెలంగాణా గవర్నర్ తమిళిసై సుందరరాజన్ తెలిపారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు మంచి జరగాలని, ప్రజలు అన్ని విధాల ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్న తెలంగాణా గవర్నర్ తమిళిసై సుందరరాజన్ ఉదయం విఐపి బ్రేక్ దర్శన ప్రారంభసమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఇఓ పి.హరీంద్రనాథ్, పేష్కార్ శ్రీహరి స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి గవర్నర్‌కు శ్రీవారి తీర్థప్రసాదాలు , 2023 నూతన సంవత్సర క్యాలండర్‌లు, డైరీలు బహుకరించారు.

# జాతీయ రహదారి తుని వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## భవాని భక్తులపై దూసుకెళ్లిన కారు...ఇద్దరు మృతి

**తుని,డిసెంబరు 3 ,ప్రభాతవార్త :** తుని వద్ద 16 నెంబరు జాతీయ రహదారిపై శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.తుని పట్టణ పరిధిలోని డి.మార్టు ఎదురుగా జాతీయ రహదారిపై విజయవాడ దుర్గమ్మవారిని దర్శించేందుకు పాదయాత్ర చేస్తున్న భవాని భక్తులపై కారు దూసుకెళ్ళిన ఘటనలో ఇద్దరు భవాని భక్తులు సంఘటన స్థలంలోనే మృతి చెందగా ఇద్దరికి గాయాలయ్యాయి.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం శ్రీకాకులం జిల్లా జి.సిగడం మండలం పెనసం గ్రామానికి చెందిన నళ్ళా ఈశ్వరరావు,రవి సంతోస్, అలుగోలు మహేష్ ,పుణ్యపుగిరిలు భవాని దీక్షా మాలాధారణతో దుర్గమ్మ వారి దర్శించేందుకు విజయవాడ పాదయాత్ర చేపట్టారు.తుని వద్ద జాతీయ రహదారి మీదగా పాదయాత్ర చేస్తున్న భవాని భక్తులపైకి విశాఖ వైపు నుండి అనపర్తి మండలం కొమరాడకు కారు మితిమీరిన వేగంతోదూసుకు రావడంతో సంతోష్, ఈశ్వర రావులు అక్కడికక్కడే మృతిచెందగా, మహేష్,గిరిలు తృటిలో తప్పించుకున్నట్లు పోలీసులుతెలిపారు.మృత దేహాలను పోర్టు మార్టం నిమిత్తం తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ సన్యాసిరావు తెలిపారు.

## ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ విజయవాడ నగరశాఖ అధ్యక్షుడుగా సిహెచ్ శ్రీరామ్

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎన్‌జీవో అసోషియేషన్ విజయవాడ నగర శాఖకు అధ్యక్షులుగా స్త్రీ శిశు సంక్షేమశాఖలో పనిచేస్తున్న సిహెచ్ శ్రీరామ్ ఎన్నికయ్యారు. ఎన్‌జివో హోంలో శనివారం నగరశాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి.సహాధ్యక్షులూ వైద్యఆరోగ్యశాఖకు చెందిన బివి రమణ, కార్యదర్శిగా పంచాయతీరాజ్ శాఖకు చెందిన కె. సంపత్‌కుమాం, కార్యనిర్వాహక సమాచార శాఖకు చెందిన వివి ప్రసాద్,కోశాధికారిగా జలవనరులశాఖకు చెందిన ఎస్‌కె నాజీరుద్దీన్,.ఉపాధ్యక్షులుగా పాలిటెక్నిక్‌కు చెందిన సిహెచ్ మధుసూధనావు,వైద్య ఆరోగ్యశాఖకు చెందిన బి,రాజా చౌదరి. పశుసంవర్ధకకు చెందిన ఎస్‌కె కాశీమ్ సాహెబ్,మలేరియా విభాగానికి చెందిన సిహెచ్‌సివిఆర్ ప్రసాద్,సంయుక్త కార్యద ర్శులుగా వాణిజ్య పనుల శాఖకు చెందిన కెఆర్‌ఎస్ గణేష్,ఐటిఐకి చెందిన సిహెచ్‌రాధాకృష్ణ, పి.శ్రీనివాస్‌రావు ఎన్నికయ్యారు.

# చిరంజీవి చారిటబుల్ ట్రస్టును సందర్శించిన బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్




మెగాస్టార్ చిరంజీవి తాజా చిత్రం 'వాల్తేరు వీరయ్య' శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. ఇదిలా ఉండగా, మెగాస్టార్ మొదటి నుంచి పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి విదితమే..అత్యవసర సమయాల్లో అవసరమయ్యే రక్తం కోసం , బ్లడ్ బ్యాంకు, అలాగే కంటి చూపుకోల్పోయినవారి కోసం ఐబ్యాంక్, ఇతర పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చారిటబుల్ ట్రస్టు ఎందరికోసహాయాన్ని అందిస్తున్నాయి.. విషయానికొస్తే,. బ్రిటన్‌కుచెందిన బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారేత్ విన్ ఒవేన్ తాజాగా శనివారం చిరంజీవి ఛారిటబుల్ ట్రస్టును సందర్శించారు.. ఇక్కడ జరుగుతునన కార్యక్రమాలను తెలుసుకుని చిరంజీవిపై ప్రశంసలుకురిపించారు.. అలాగే ఈఏడాది ఇండియన్ ఫిలిం పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ పురస్కారం అందుకున్న మెగాస్టార్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# స్టైలిష్‌లుక్‌లో మెగా పవర్‌స్టార్



దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కించిన ఆర్ఆర్ఆర్ విజయంలో రామ్‌చరణ్ ఒక పిల్లర్ నిలిచారనే సంగతి తెలిసిందే.. ఈ మూవీతోనేషనల్ వైడ్‌గా ట్రెండింగ్‌లో ఉంటున్నారాయన.. తాజాగా ఎన్డీటీవి ట్రూ లెజండ్ ఫ్యూచర్ యంగ్ ఇండియా అవార్డు ను కూడ ఆయన అందుకున్నారు.. ఈ అవార్డు అందుకున్న మొదటి తెలుగు హీరో ఆయనే..తాజాగా ఈ ఈవెంట్‌కు పాల్గొనేందుకు చరణ్ ఎయిర్‌పోర్టులో కన్పించారు. మంచి స్టైలిష్ లుక్‌తో అదరగొట్టారు.. ప్రస్తుతం చరణ్ వైట్‌అండ్ వైట్ ఫొటోలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి.. కెరీర్ పరంగా చూస్తే ప్రస్తుతం రామ్ చరణ్ శంకర్ దర్శకత్వంలో సినిమా చేస్తున్నారు. ఈ మూవీ కూడ పాన్ ఇండియా వైడ్ రిలీజ్‌కానుంది.. వచ్చే ఏడాది సమ్మర్‌లో ఈమూవీ ప్రేక్షకుల ముందుకు అవకాశాలు మెండు గా ఉన్నాయని తెలుస్తోంది.. ఈ మూవీ తర్వాత బుచ్చిబాబుతో మరో క్రేజీ ప్రాజెక్టును చరణ్ చేయనున్నారు..




# ఆసక్తిరేకెత్తించిన 'టాప్ గేర్' టీజర్

ఈఏడాది వరుస సినిమాలతో తెలుగు ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తున్నారు యంగ్‌హీరో ఆది సాయికుమార్,.., విరామం లేకుండా సినిమాలు చేస్తున్న ఆయన ఇపుడు టాప్‌గేర్ అంటూ మరో యాక్షన్ థ్రిల్లర్ సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకోవటానికి సిద్ధమయ్యారు.. ఈచిత్రానికి కె.శశికాంత్ దర్శకత్వం వహిస్తుండగా, శ్రీధనలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆదిత్య మూవీస్, ఎంటం 'టైన్‌మెంట్స్ సమర్పణలో కెవి శ్రీధర్‌రెడ్డి భారీ బడ్జెట్‌తోనిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈచిత్రం ప్రమో షన్స్‌ను చేపట్టింది.. మేకర్స్ ఇప్పటికే టాప్‌గేర్ సినిమాకు సంబంధించి రిలీజ్ చేసిన అప్ డేట్స్‌తో సూపర్ స్పందనే అందుకున్నారు. టాప్ గేర్ మోషన్ పోస్టర్, ఫస్ట్‌లుక్ పోస్టర్, రిసెంట్‌గా



సిద్ శ్రీరామ్ పాడిన వెన్నెల పాట ఇలా అన్నింటిపైనా పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యిది.. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈసినిమా టీజర్‌ను విడుదల చేశారు.. హిట్ చిత్రాల దర్శకుడు మారుతి టీజర్ ను విడుదల చేశారు. టాప్‌గేర్ గేరేసి కారులో ఆది సాయికుమార్ దూసుకుపోవటం, అయన్ని వెంబడిస్తున్న పోలీసులు, మధ్యలో ఫోన్‌కాల్స్ సినిమాలోఉననవైవిధ్యానిన బయట పెడుతున్నాయి.. టీజర్‌లో విజువల్‌స మేజర్‌హైలెట్‌గా నిలిచాయి.. హర్షవర్ధన్ రామేశ్వర్ అందించిన బ్యాగ్రౌండ్ స్కోర్ ప్రధాన ఆకర్షణాగా నిలిచాయి.. చిత్రంలో ఎన్నో థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉన్నాయని టీజర్ స్పష్టం చేస్తోంది.. ఈసందర్భంగా మారుతి మాట్లాడారు.. టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు. టీజర్ చాలా బాగా కట్ చేశారని, టీజర్‌ను చూస్తుంటే ఈ సినిమా ఎంత బాగా వచ్చిందో అర్థమవుతోందని అన్నారు. ఈచిత్రంలో ఆదిసాయికుమార్ సరసన రియా సుమన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. బ్రహ్మాజీ, సత్యం రాజేష్, మైమ్ గోపీ, నర్రా, శత్రు, బెనర్జీ, చమ్మక్ చంద్ర నటిస్తున్నారు. డిసెంబర్ 30న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ఈ జనరేషన్ గీతాంజలి: సత్యదేవ్

టాలెంటెడ్ వెర్సటైల్ యాక్టర్ యంగ్ హీరో సత్యదేవ్, పాన్‌ఇండియా యాక్టర్స్ తమన్నా జంటగా నటించిన సినిమా గుర్తుందా శీతాకాలం.. కన్నడలో ప్రముఖ దర్శకుడు ,నటుటు నాగశేఖర్ ఈచిత్రంతో తెలుగులో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రానిన వేదాక్షర ఫిల్మ్స్, నాగశేఖర్ , మణికంఠ ఎంటర్‌టైన్‌మెంట్‌స బ్యానర్లపై నిర్మాతలు చింతపల్లి రామారావు, భావన రవి, నాగశేఖర్ సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈచిత్రాన్ని



చినబాబు,, ఎం. సుబ్బారెడ్డి సమర్పించగా, కాలభైరవ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రాన్ని డిసెంబర్ 9న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.. అందులో భాగంగా ట్రైలర్ లాంచ్ చేసి మీడియాతో మాట్లా డారు.. దర్శకుడు నాగశేఖర్ మాట్లాడుతూ, ఇది నా డెబ్యూ మూవీ అని,, నాకు ఈ అవకాశం కల్పించినందుకు థాంక్స్ అన్నారు. ఎక్కడికి వెళ్లినా ఈ టైటిల్ ఎలా వచ్చింది అని అడుగుతున్నారని, క్రెడిట్ గోస్‌టుహీరో సత్యదేవ్‌గారు అన్నారు. డిసెంబర్ 9న సినిమా రిలీజ్ అవు తుందని అందరూ తప్పక చూడాలని అన్నారు. హీరో సత్యదేవ్ మాట్లాడుతూ, ఈసినిమాలో నాలుగు డిఫరెంట్ లవ్‌స్టోరీస్ ఉంటాయన్నారు.. ఈసినిమాలో ఫోర్ ఫేజెస్ ఆఫ్ లైఫ్, అని సెక్షన్‌కి కనెక్ట్ అయ్యే ఒక సినిమా గుర్తుందా శీలా కాలం అన్నారు. అందరికీ ఈసినిమా కనెక్ట్ అవుతుందన్నారు. ఈ జనరేషన్‌కు ఒక గీతాంజలి లేదు.. గుర్తుందా శీతాకాలం ఈ జనరేషన్ గీతాంలి అన్నట్టు ఈసినిమాను చేశారని అన్నారు. ఈచిత్రం ఈ శీతాకాలంలో అందరికీ గుర్తుండిపోతుందన్నారు.

# 'లవ్ యూ రామ్' ఫస్ట్‌లుక్

క్లాసిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లను అందించటంతో పేరుగాంచారు దర్శకుడు కె.దశరద్.. ఆయన దర్శకత్వంలో వచ్చిన సంతోషం. సినిమా తెలుగు అత్యుత్తమ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లలో ఒకటిగా నిలిచిపోతుంది.. దశరద్ తనతొలి ప్రొడక్షన్ వెంచర్‌కు లవ్ యూ రామ్ అనే టైటిల్‌తో కథను రాశారు. ఈచిత్రానికి డివైచౌదరి దర్శకత్వం వహిస్తున్నారు. డివై చౌదరి, కె.దశరద్ కలిసి మన ఎంటర్‌టైన్‌మెంట్స్ , శ్రీచక్ర ఫిలింస్ బ్యానర్లపై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. రోహిత్ బెహల్



హీరోగా నటిస్తుండగా, అపర్ణ జనార్ధనన్ హీరోయిన్ పాత్ర పోషిస్తోంది.. శనివారం ఫస్ట్‌లుక్, సినిమా థీమ్ ను తెలిపే వీడియోను విడుదల చేయటం ద్వారా ప్రమోషన్లను ప్రారంభించారు. ఈచిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ దర్శకుడు వివి వినాయక్‌విడుదల చేశారు. థీమ్ వీడియోను తెలంగాణ ఎమ్మెల్సీ ఎల్.రమణ విడుదలచేశారు.. ఫస్ట్‌లుక్ పోస్టర్ రోహిత్, అపర్ణల కెమిస్ట్రీ బాగా ఆకట్టుకుంది.. సంప్రదాయ దుస్తుల్లో అపర్ణ చాలా అందంగా కన్పించింది.. రోహిత్ హ్యాండ్సమ్‌గా కన్పించారు. థీమ్ మ్యూజిక్, విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి.. అనంతరం వివి వినాయక్ మాట్లాడారు.. మన స్టూడియో సెట్‌చౌదరిగారు గత 20ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉనాన్రని, ఆయన తొలి సారి దర్శకత్వం వహిస్తున్న ఈసినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుం టున్నట్టు తెలిపారు. హీరోహీరోయిన్లు చక్కగా పెర్ఫార్మ్ చేశారని అన్నారు. కార్యక్రమంలో కె.దశరథ్, డివై చౌదరి, రోహిత్ బెహల్, అపర్ణజనార్ధనన్, బెనర్జీ తదితరులు మాట్లాడారు. సుధాకర్ బొర్రా , డి.నాగేశ్వరరావు సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.కె.వేద సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ పూర్తిచేసుకుని ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.

# 'కీడా కోలా' రెండో షెడ్యూల్ ప్రారంభం

యంగ్ టాలెంటెడ్ దర్శకుడు తరుణ్‌భాస్కర్ దాస్యం దర్శకత్వంలో వచ్చిన పెళ్లి చూపులు, ఈ నగరానికి ఏమైంది.. రెండూ పెద్ద విజయాలు సాధించాయి.. యూత్‌ఫుల్‌ఎంటర్‌టైనర్ సినిమాలను తీయటంలో దిట్ట అన్పించుకున తరుణ్ భాస్కర్ ఈసారి సరికొత్త క్రైమ్ కామెడీ మూవీ కోఈడా కోలా ను ప్రేక్షకుల ముందుకు తీసుకురా బోతున్నారు.. విజి సైన్మా బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా తెరకెక్కుతున్న ఈచిత్రం షూటింగ్ శర వేగంగా జరుగుతోంది.. ఇప్పటికే మొదటి షెడ్యూల్ పూర్త యింది.. శనివారం నుంచి రెండో షెడ్యూల్‌ను ప్రారంభించారు. శ్రీపాద్ నందిరాజ్, సాయికృష్ణ గద్వాల్, ఉపేంద్ర వర్మ, వివేక్ సుధాంను, కౌశిక్ నందూరి నిర్మిస్తున్న ఈచిత్రం వచ్చే ఏడాది పాన్ ఇండియా థియేట్రికల్ రిలీజ్ కానుంది.. ఈచిత్రానికి సంబంధించి నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో మేకర్స్ తెలియజేయనున్నారు.





# బాలకృష్ణ 'వీరసింహారెడ్డి' జనవరి 12న విడుదల

గాడ్ ఆఫ్ మాసస్ నటసింహనందమూరి బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ వీరసింహారెడ్డి. బాలకృష్ణ మునుపెన్నడూ లేని మాస్‌అవతార్‌లో కన్పిస్తున్న ఈచిత్రం మానస్‌లోభారీ అంచనాలను క్రియేట్ చేఇసంది. టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఫస్ట్‌సింగిల్ జైబాలయ్య యూట్యూబ్‌లో సంచలనం సృష్టించింది.. ఈచిత్రం విడుదల తేదీకి సంబంధించి బిగ్ అప్‌డేట్ అందించారు మేకర్స్.. ఈచిత్రం వచ్చేఏడాది జనవరి 12న సంక్రాంతికి ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లోబాలయ్య సీరియస్ లుక్‌లో కన్పించారు.. తన శత్రువులను హెచ్చరిస్తున్నట్టు కన్పించిన ఆయన లుక్ టెర్రిఫిక్‌గా ఉంది.. సంక్రాంతి తెలుగువారికి అతిపెద్ద పండుగ. ఇది బాలకృష్ణకు పాజిటివ్ సెంటి మెంట్. .పండుగకు విడుదలైన బాలకృష్ణ అనేక చిత్రాలు ఇండస్ట్రీ హిట్‌లుగా నిలిచాయి.. బ్లాక్‌బస్టర్లుగా నిలిచాయి.. పండుగ సెలవులు సినిమా భారీ ఓపెనింగ్స్‌ను రాబట్టటానికి అనుకూలంగా ఉండ బోతున్నాయి.. ఈచిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. దునియా విజయ్, వరలక్ష్మి శరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. స్టార్ రైటర్ సాయిమాధవ్ బుర్రా డైలాగులు అందిస్తున్నారు..

# 'లక్కీ లక్ష్మణ్' రిలీజ్‌కు రెడీ

బిగ్‌బాస్ ఫేం సయ్యద్ సోహైల్, మోక్ష హీరో హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం లక్కీ లక్ష్మణ్.. దత్తాత్రేయ మీడియా గ్యారంటీడ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై ఎఆర్ అభి దర్శకత్వంలో హరిత గోగినేని ఈసినిమాను నిర్మిస్తున్నారు. డిసెంబర్ 30న ఈచిత్రం విడుదల కానుది.. ఈ సందర్భంగా శనివారం యూనిట్ టీజర్‌ను విడుదల చేసింది.. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సోహైల్, నిర్మాత హితర గోగినేని, దర్శకుడు అభి, బిగ్‌బాస్‌ఫేమ్ మెహబూబ్, అఖిల్ సార్థక్, సన్నీ తదితరులు పాల్గొన్నారు. మల్కాపురం శివకుమార్ మాట్లాడుతూ,



నటుడిగా సోహైల్ రాణిస్తాడని భావిస్తున్నానని అన్నారు. కంటెంట్ ఉన్న ఇలాంటి చిత్రాలను ఎంకరేజ్ చేసినపుడే ఎక్కువ వైవిధ్యమైన సినిమాలు వస్తాయన్నారు. నిర్మాత హరిత గోగినేని మాట్లాడుతూ, సినిమా అనేది చిన్న బిడ్డతో సమానం అన్నారు. సినిమా కోసం ఏం చేయాలో అన్నీచేశామన్నారు. ఇక ఆడియెన్స్‌దే బాధ్యత అన్నారు.. అభికి కూడ ఇది తొలిచిత్రమన్నారు. మా అందరినీ ప్రేక్షకులు ఆదరిస్తారని భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో దేవీ ప్రసాద్, బిగ్‌బాస్ ఫేమ్ మెహబూబ్, హీరో సోహైల్, బెక్కం వేణుగోపాల్, దర్శకుడు ఎఆర్ అభి మాట్లాడారు.

# విప్లవ సేనాని వీరగుల్లమ్మ

కళింగ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై గూన అప్పారావు కస్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం విప్లవ సేవాని వీరగుల్లమ్మ.. ఆదిత్య భరద్వాజ్, మహీరా, హీరో హీరో యిన్లుగా నటించారు.. భారత స్వాంత్ర్య పోరాటంలో భాగంగా 1940 ఏప్రిల్1న జరిగిన యదార్థ సంఘటన ఆధారంగా ఈచిత్రం రూపొందింది.. ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ప్రస్తుతం సెన్సార్ పనుల్లో ఉంది.. డిసెంబర్‌మూడో వారంలో రిలీజ్ చేయటానికి ప్లాన్‌చేస్తున్నారు. ఈ సందర్భగా దర్శక, నిర్మాత గూన అప్పారావు మాట్లాడారు. శ్రీకాకుళం జిల్లాలోనిమందన ప్రాంతంలో జరిగిన జమీందారి వ్యతిరేక పోరాటం ఆధారంగా ఈచిత్రాన్ని తెరకెకి ్ంచినట్టు తెలిపారు. ఈ పోరాటాన్ని , సంఘ టనా స్థలంలోనే భారీగా చిత్రీకరించినట్టు తెలిపారు. అపుడు జరిగిన పోరాటంలో అయిదుగురు రైతులతోపాటు ఇద్దరు పోలీసులు మృతిచెందారన్నారు. మరో 15 రోజుల వ్యవధిలో తీవ్రంగా గాయ పడ్డ 25 మంది రైతులు, ఏడుగురు పోలీసులు మృతి చెందారు.. 42 మంది రైతులకు బ్రిటీష్ ప్రభుత్వం మరణశిక్ష విధించిందన్నారు.. ఈ నేపథ్యాన్ని ఎంతో సహజంగా అప్పటి నేటివిటీ మిస్‌కాకుండా చిత్రీకరించినట్టు తెలిపారు. ప్రస్తుతం ఈచిత్రానికి సంబంధించి సెన్సార్ పనులు జరుగుతున్నాయని, త్వరలో పాటలు రిలీజ్ చేసి సినిమాను డిసెంబర్‌మూడో వారంలో గ్రాండ్‌గా రిలీజ్ చేయటానికి సన్నాహాలుచేస్తున్నామన్నారు. ఎల్ వి చలం, అజపతిరాయ్, హింబాబు చౌదరి, చేపర వేణు గోపాల్, హేమసుదన్, ఎంఎస్ మూర్తి,స్టాలిన్, బమ్మిడి కృష్ణారావు తదితరులు నటిస్తున్నారు. 'వందేమాతరం' శ్రీనివాస్,చిన్నికృష్ణ సంగీతం అందిస్తున్నారు.



# మహిమాన్వితమైనది భగవద్గీత




మార్గశిర శుద్ధ ఏకాదశి ప్రతి యేటా గీతా జయంతిగా జరుపుకుంటా. ఈ రోజునే శ్రీ కృష్ణ పరమాత్మ అర్జునుడికి భగవద్గీతను బోధించాడు. అర్జునుడిని నిమిత్తమాత్రుడ్ని చేసుకుని, సమస్త మానవాళికి కృష్ణ పరమాత్మ కురుక్షేత్ర సంగ్రామంలో అర్జునుడికి చేసిన కర్తవ్య/జ్ఞానబోధే భగవర్గాత. 'తదిదం గీతా శాస్త్రం సమస్త వేదార్థ సార సంగ్రహమ్' వేదాంత సారములన్నిటి సంగ్రహమే భగవద్గీత అని అంటారు భగవద్గీత వ్యాఖ్యనంలో ఆది శంకరాచార్యులు నాలుగు 'గ' కారాలు గీత, గంగ, గాయిత్రి, గోవింద నామాలను ఎవరు ఆశ్రయిస్తారో వారికి పునర్జన్మ ఉండదు. మోక్షం ప్రాప్తిస్తుంది అని అంటారు. అంతటి మహిమాన్వితమైనది భగవద్గీత. భగవద్గీత హిందూ సంస్కృతీ, ఆర్ష సంప్రదాయాల ఊట, వ్యక్తిత్వ వికాసం అందించే గొప్ప సాధనా గ్రంథం. జీవతత్వాన్ని, జీవన తత్వాన్ని, జీవిత తత్వాన్ని అందించే సాధనం. జీవన వికాసాన్ని పెంపొందింపచేసే ఉద్గ్రంథం. అహం, మోహం, మమకారాలను దునుమాడే అగ్ని కణం. ఆత్మ విశ్వాసాన్ని, ఆత్మ సౌందర్యాన్ని, ఆత్మ గౌరవాన్ని పరిపుష్టం చేసే మహాభాష్యం భగవద్గీత. బంధాలను బంధనాలను తగ్గించే మహాద్భుత తరంగాల వాడి. మానవాళి జీవనాడి భగవద్గీత. జీవన విధాన్ని, పదాన్ని, విధానాన్ని నిర్దేశించి, జీవిత మొత్తాన్నే మార్చివేసే దివ్యయంత్రం భగవద్గీత, మన తలరాతను మార్చే మహా మంత్రం. భగవద్గీత దివ్య విధానాల ధృతి. జీవన రీతిని శాసించే మహాశృతి. సకల జీవన సందేహాలను నివృత్తిచేసేందుకు, దేవదేవుడు శ్రీ కృష్ణుడు అర్జునునికి చెప్పిన మాట. ఉపనిషత్తుల పూబాట. బోధనల ఊట. ప్రబోధాల తేట. పారమార్థికాల సొబగులు అందించే ఆధ్యాత్మిక తోట భవితకు పట్ట కట్టి, ఘనతను నిలబెట్టే సాధనా సంపత్తుల పూత, జీవితమనే యుద్ధాన జయాలు, అపజయాలు తప్పవని, అన్నిటినీ ఓర్పుతో, నేర్పుతో ఎదుర్కొన వలసిందే అనే జీవిత పాఠాన్ని చెప్పి మహా సూత్రం భగవద్గీత. ప్రజ్ఞతను నేర్పించి, దివ్యత, నవ్యత, రమ్యత సమకూర్చే ఉపదేశ సారం భగవద్గీత. మానవ జీవితాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లే మహోన్నత త్రోవ. పరమాత్మ కోసం జీవాత్మ చేయవలసిన సేవ భగవద్గీత. దివ్యత్వం అంచులకు తీసుకువెళ్ళే మహిమాన్విత నిర్దేశకత్వం. పారమార్థిక అలౌకిక ప్రబోధం భగవద్గీత. పరమార్థాన్ని, పర అర్థాన్ని బోధించే అమరత్వం. సమగ్ర జీవిత విశేషాలు అందించే వరిష్ఠ గ్రంథం భగవద్గీత. హితాన్ని పంచే పరహితాన్ని పెంచే, మత బంధత లేని మకరందపు ఊట భగవద్గీత. మహత్తుని మహత్యాన్ని అందించే వేద మంత్రాలకలబోత భగవద్గీత. అందుకే గీతమాతయ్యింది. పూజ్యనీయురాలు అయ్యింది.

- రమాప్రసాద్ ఆదిభట్ల

# అమెరికాలో చరిత్ర సృష్టించిన తెలుగుతేజం

**ప్రపంచ రాజకీయాల్లో మన వాళ్ల హవా నడు స్తోంది. అమెరికా మధ్యంతర ఎన్నికల్లో తెలుగు ఆడపడుచు చరిత్ర సృష్టించింది. మేరీల్యాండ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా గెలిచి, ఆ ఘనత సాధించిన తొలి భారత సంతతి వ్యక్తిగా కాట్రగడ్డ అరుణ మిల్లర్. నిలిచారు. రాజకీయాలంటే ఆసక్తి లేని ఈ తెలుగు తేజం.. ఈ స్థాయి వరకూ ఎలా వచ్చారో చదివేయండి.**



నేనో ఇంజినీర్‌ని, రాజకీయవేత్తను కాదు.. 2010 ఎన్నికల్లో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా అవకాశమొచ్చినప్పుడు అరుణ అభిప్రాయమది. ఈ విదది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లా వెంట్రప్రగడ. అమ్మ హేమలత. నాన్న కాట్రగడ్డ వెంకట రామారావు ఇంజినీర్. ఆయన ఉద్యోగరీత్యా వీళ్ల 1972లో అమెరికాలో స్థిరపడ్డారు. అప్పటికి తనకు ఏడేళ్ల. అరుణ మిస్సోరి యూనివర్సిటీ నుంచి సివిల్ ఇంజినీరింగ్‌లో పట్టా పొందారు. వర్జీనియా, హవాయి, కాలిఫోర్నియాల్లో రవాణా ఇంజినీర్‌గా పని చేశారు. 1990లో మేరీల్యాండ్ మాంట్ గొమెరీ కౌన్సిల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ట్రాన్స్ ఫోర్టేషన్‌కి మారారు. స్నేహితుడు దేవ్ మిల్లర్‌ని పెళ్లాడారు. మొదట్నుంచీ సామాజిక సేవపై ఆసక్తి. పాఠశాలలు, ఉపాధి, కమ్యూనిటీ కేంద్రాలు అందరికీ అందుబాటులో ఉండేలా చూశారు. వికలాంగులు, పాదచారులు, సైకిల్ నడిపేవారికి అనువుగా ఉండేలా రూపొందించిన కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందారు. పాతికేళ్ల సేవలందించి 2015లో ఉద్యోగ విరమణ చేశారు. 2000లో అమెరికా పౌరసత్వాన్ని పొందిన అరుణ ఆ ఏడాదే మొదటిసారి ఓటు వేశారు. 'ఆ క్షణాల్ని ఎప్పటికీ మర్చిపోలేను. కొంత భావోద్వేగానికీ గురయ్యా'నని చెబుతారు. అయితే తను మద్దతు తెలిపిన అభ్యర్థి ఓడిపోయారు. తర్వాతా అదే పరిస్థితి. దాన్ని తట్టుకోలేక ఆమె కార్యకర్తగా మారారు. డెమొక్రటిక్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారు. ఆమె చురుకుదనం, పేరు ప్రఖ్యాతులకు మెచ్చి 2010లో మేరీల్యాండ్‌లో డెమొక్రటిక్ పార్టీ తరపున డెలిగేట్‌గా పోటీ చేసే అవకాశమిస్తే ఆమె తిరస్కరించారు. 'నీ లక్ష్యం ప్రజాసంక్షేమం. రాజకీయ నాయకులు చేసేదీ అదే కదా' అన్న భర్త మాటలతో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. తొలి పోటీలోనే గెలిచి, మేరీల్యాండ్‌కు తొలి భారతీయ అమెరికన్ డెలిగేట్ అయ్యారు. అమెరికాలో పెరిగినా భారతీయ మూలాలను ఎప్పటికీ మరవలేదంటారు ఆమె సన్నిహితులు. మన సంస్కృతి, సంప్రదాయాలంటే ఆమెకు ఎనలేని ప్రేమ. మొదటిసారి గెలిచాక తన రాష్ట్ర గవర్నర్‌ని భారత్‌కి తీసుకొచ్చి పలు వ్యాపార విభాగాల్లో భాగస్వామ్య ఒప్పందాలు కుదిర్చారు. 2014లోనూ రెండోసారి డెలిగేట్‌గా ఎన్నికయ్యారు. రెవెన్యూ రవాణా మొదలైన కీలక కమిటీల్లో సభ్యురాలయ్యారు. అమెరికా అధ్యక్ష పదవికి పోటీచేసిన తొలి మహిళ.. హిల్లరీ క్లింటన్ బృందంలో ఈవిడా ఒకరు చీర, నుదుటిమీద ఎర్రటి బొట్టుతో ప్రపంచ దృష్టి ఆకర్షించారు అరుణ. 2018లో ప్రతినిధుల సభకు పోటీ చేసి ఓడిపోయారు. తాజా గెలుపుతో మళ్లీ సత్తా చాటారు. బైడెన్ అధ్యక్షుడిగా పోటీ చేస్తున్నప్పుడూ అరుణ చురుగ్గా ప్రచారం చేశారు. అందుకేనేమో అధ్యక్ష ఉపాధ్యక్ష పదవుల్లో ఉన్నా బైడెన్, కమలా హ్యారిస్‌లు ఆమె తరపున ప్రచారం చేశారు. చదువుకునే హక్కు, పాఠశాలలో 'లేబర్ డే', పర్యావరణ విధానాల్లో మార్పులు, విచ్చలవిడిగా ఆయుధాల లభ్యత వంటి ఎన్నింటిపైనో ఆవిడ పోరాడారు. తన కృషి ఫలితంగా కొన్ని విధానాలూ రూపొందాయి. ఈ ఎన్నికల్లో ప్రత్యర్థి రిపబ్లికన్ పార్టీ మద్దతుదారులూ ఆమెకు మద్దతివ్వడం విశేషం. 'సాధించడానికి అబ్బాయిలు అమ్మాయిలు అని తేడా ఏమీ ఉండదనే వారు నాన్న. నచ్చింది చేయమని నన్ను, చెల్లిని ప్రోత్సహించారు. ఆ తోడ్పాటే దూసుకెళ్లే మనస్తత్వాన్ని అలవరించింది. నా ముగ్గురు అమ్మాయిలకీ ఇదే చెబుతుంటా' అనే 58 ఏళ్ల అరుణని మేరీల్యాండ్ వాసులు 'ఫైర్ బ్రాండ్'గా అభివర్ణిస్తుంటారు. ❑



# యాపిల్‌తో యాంటీ ఏజింగ్..

**ఈ కాలంలో పొడారే చర్మానికి మాయిశ్చరైజింగ్** గుణాలుండే యాపిల్ మంచి ఔషధంలా పని చేస్తుంది. దీంతో వేసే లేపనాలు ముఖానికి మృదుత్వాన్ని, తేమను అందించడంతోపాటు వృద్ధాప్య ఛాయల నుంచే కాపాడతాయి. సి విటమిన్ పుష్కలంగా ఉండే యాపిల్ యాంటీ ఆక్సిడెంట్‌గా ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది. చర్మ కణాలను పరిరక్షిస్తుంది. మొటిమల మచ్చలు, చర్మం పొడారడం, త్వరిత వృద్ధాప్య ఛాయలు, ముడతలు, గీతలు వంటి సమస్యలను నియంత్రిస్తుంది. చర్మానికి అత్యంత ముఖ్యమైన కొల్లాజెన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. ఇందులోని కాపర్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మం పిహెచ్ స్థాయులను సమన్వయం చేస్తుంది. చర్మరంధ్రాలను శుభ్రపరిచి, బిగుతుగా చేసి రక్తప్రసరణను మెరుగు పరుస్తుంది. దీంతో ముఖం మెరుపులీనుతుంది.



**పెరుగుతో..** చెంచా యాపిల్ గుజ్జుకు చెంచాన్నర పెరుగు కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు రాసి, వృత్తాకారంలో మృదువుగా మర్దన చేయాలి. పావుగంట ఆగి కడిగితే చాలు. ఇందులోని లాక్టిక్ యాసిడ్ మృతకణాలను పోగొట్టి, చర్మాన్ని మృదువుగా మారుస్తుంది. యాంటీ యాక్సిడెంట్‌గా పనిచేసే విటమిన్ బి 2 చర్మకణాలను ఒత్తిడికి దూరంగా ఉంచుతుంది. పొడిబారకుండా తేమగా మారుస్తుంది. పెరుగులోని జింక్ ఎండకి చర్మం ప్రభావితం కాకుండా రక్షిస్తుంది. డి విటమిన్ లోపాన్ని తగ్గిస్తుంది.

**తేనె కలిపితే..** చెంచా చొప్పున తేనె, యాపిల్ గుజ్జు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి రాసి 20 నిమిషాలు ఆరనిచ్చి కడగాలి. వారానికి రెండు లేదా మూడుసార్లు వేసే ఈ లేపనంతో చర్మం కాంతులీనుతుంది. బి1, బి2 బి3, బి5 విటమిన్లు, కాల్షియం, కాపర్, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్, పాస్పరస్, పొటాషియం, సోడియం, జింక్ వంటి ఖనిజలవణాలు, అమినోయాసిడ్స్ వంటివన్నీ చర్మాన్నీ ఆరోగ్యంగా ఉంచుతాయి. వాతావరణ ప్రభావాల నుంచి కాపాడతాయి. అరటిపండును కలిపి.. సగం అరటిపండును గుజ్జుగా చేయాలి. దీనికి చెంచా యాపిల్ గుజ్జును కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు రాయాలి. 20 నిమిషాలు ఆరనిచ్చి, చల్లని నీటితో కడిగేయాలి. వారంలో రెండు సార్లు ఈ లేపనం వేస్తే యాంటీ ఏజింగ్ మాస్క్‌లా ఉపయోగపడుతుంది. అరటిలోని పొటాషియం చర్మానికి మాయిశ్చరైజర్‌గా మారి మృదుత్వాన్ని, తేమను అందిస్తుంది. ఎ,సి,ఇ విటమిన్లు చర్మానికి పోషకాలనిస్తాయి. ముడతలు, గీతలను దూరం చేసి వృద్ధాప్య ఛాయలను దరిచేరనివ్వవు. ❑

# పిల్లలు చేసే ఫిర్యాదులు మాన్పించాలి..



కొంత మంది పిల్లలు నోరు తెరిస్తే ఇరుగు పొరుగు వారి గురించి, బంధువుల గురించి ఉన్నవీ లేనివీ చెబుతూ ఉంటుంది. అమ్మను చూసి వెంటనే స్కూల్ నుంచి రాగానే తోబుట్టువులు, టీచర్, సహ విద్యార్థులపై చాడీలు మొదులుపెడతారు. ఈ అలవాటు బంధాలను దూరం చేస్తుందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. పిల్లల ముందు ప్రతి మాటా జాగ్రత్తగా మాట్లాడాలి. ఎదుటి వారితో ముందు ప్రేమగా మాట్లాడుతూ.. వెనక ఎప్పుడు తప్పులు వెతుకుతూ, నిందలు మోపుతూ, చెడుగా మాట్లాడకూడదు. పెద్దవాళ్లు ఇలా ఆట్లాడుతుంటే పిల్లలు కూడా అదే నేర్చుకొని అనుసరిస్తారు. ప్రతి మాటకూ ఎంత విలువ ఉంటుందో చిన్నారులకు చెప్పాలి. ఎదుటివారిని బాధించేలా, వారి మనసు నొప్పించేలా కాకుండా ప్రేమగా మాట్లాడటం నేర్పాలి. అలాకాకుండా తల్లిదండ్రులు వారి ప్రవర్తనకు భిన్నమైన పద్ధతులు చెబుతూ ఉంటే పిల్లలు వాటిని వినరు. విన్నా ఆచరించరు.


**స్నేహితులు..** ఇంట్లో మనం బానే ఉన్నా, కొందరు పిల్లలు ఇతరుల గురించి లేనిపోనివి మాట్లాడటం, చాడీలు చెప్పడం బయట నేర్చుకొని వస్తారు. చిన్నారుల మాటల్లో, వారి ప్రవర్తనలో ఇలాంటి మార్పుకనిపించి నప్పుడు వెంటనే గుర్తించాలి. అలా ఫిర్యాదులు చేయడం చెడుగా మాట్లాడటం తప్పు అని స్పష్టంగా చెప్పాలి. అలాకాక వారు చెప్పినదానికి తలూపుతూ ఉంటే అదే కొనసాగిస్తారు. ఈ అలవాటు సానుకూల ఆలోచనాధోరణిని దూరం చేస్తుంది. దాంతో ఎదుటి వారిలో తప్పులెంచడమే పనిగా పెట్టుకుంటారు.

**బంధాలు..** లోపాలను మాత్రమే వెతికే అలవాటు, బంధాలను దూరం చేస్తుందని పిల్లలకు చిన్నప్పటి నుంచి అవగాహన కలిగించాలి. అనుబంధాల్ని ఏర్పరుచుకోవడంలో మాట ఎలా వంతెనగా మారు తుందో చెప్పాలి. తోటివారితో మన ప్రవర్తన, మాట్లాడే విధానం వంటివన్నీ నియాల్లా నేర్పాలి. ఇవి వారిలో బృందంతో కలిసి పనిచేసే నైపుణ్యాలను అందిస్తాయి. అందరితో ప్రేమగా, ఆత్మీయంగా మెలిగే తత్వాన్ని నేర్పుతాయి. ❑

**చెలి చిట్కా** ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి.

# ప్రేమ పొరపాట్లను క్షమించేలా చేస్తుంది..

అంతర్వాణి



'ప్రేమ అనేక పాపములను కప్పును గనుక అన్నిటికంటె ముఖ్యముగా ఒకనియెడల ఒకడు మిక్కటమైన ప్రేమగలవారై యుండుడి' (1పేతురు 4:8). నిజమే ఒకరిపై మనకు ప్రేమ ఉన్నప్పుడు వారి లోటుపాట్లను తప్పులుగా భావించం. అంతేకాదు వాటిని కప్పిపుచ్చేందుకు కూడా ప్రయత్నిస్తాం. మన పిల్లలు ఏమైనా పొరపాట్లు, తప్పులు చేసినప్పుడు ఎవరితోనూ మన పిల్లలు ఈ తప్పులు చేశారని చెప్పలేం. అలాగే భర్త భార్యను హింసించినప్పుడు తన కన్నవారికి తప్పనిపరిస్థితుల్లో ఏవో కొన్ని మాత్రమే చెబుతుంది తప్ప, తన భర్త బలహీనతల్ని అన్ని చెప్పుకోదు. ఎందుకంటే భర్తపై భర్యకు ఉండేప్రేమ. ఎప్పటికైనా తన భర్త మారిపోతాడు అనే ఆశతో, ప్రేమతో బహిర్గతం చేయదు. తన సంసారంలో జరిగే ఒడిదుడుకుల్ని కూడా ఇతరులకు చెప్పేందుకు ఇష్టపడదు. అదే ప్రేమ లేకపోతే వారిలో లోపాలు లేకపోయినా వాటిని సృష్టించుకుని, మరీ విమర్శించేందుకు ప్రయత్నిస్తాం. అవును ప్రేమకు ఉండే బలం చాలా గొప్పది. ఈ సృష్టిలో మానవకోటి జీవిస్తున్నది అంటే ఇంకా ప్రతిప్రాణిలో ఉన్న ప్రేమ తప్ప మరొకటి కాదు. అయితే నేడు అనేక కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయి, కాపురాలు నాశనమైపోతున్నాయి. కారణం భార్యభర్తల్లో ఉండాల్సిన అవగాహన, ప్రేమ లేని తనమేనని చెప్పక తప్పదు. సరే దేవుడిని వెంబడించేవారు ఎవరైనా తన తోటివారిని ప్రేమించాల్సిందే. ఎదుటివారిలో లోపాలను, తప్పులను వేలెత్తి చూపడం మానేసి వారిని ప్రేమించాలి. ప్రేమించడం దేవుడి మనసు, ద్వేషించడం అపవాది మనసు. కాబట్టి మనం ఎవరినీ ద్వేషించకూడదు. అయితే మనల్ని అనేకులు ద్వేషించవచ్చు. ఎందుకంటే ప్రభువు నామం బట్టి మనం ఈలోకంలో ద్వేషించబడతామని ప్రభువు ముందే మనకు సెలవిచ్చాడు. ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ్యం విస్తరిస్తున్నది అంటే దేవుడు ఆయన భక్తుల్లో ఉంచిన ప్రేమను బట్టే కదా! ఇతరులపై ప్రేమ ఉన్నప్పుడే వారిగురించి మనం ప్రార్థించగలం. వారికి మేలు చేసేందుకు ముందుకు వస్తాం. మనలో సైతం ఎన్నో బలహీనతలు ఉన్నాయి. అయినా కరుణాసంపన్నుడైన దేవుడు మనల్ని ప్రేమిస్తున్నారు. మన తప్పుల్ని సరిదిద్దుతున్నాడు. మనం ఇదే ప్రేమను చూపుదాం. ప్రభువు అట్టి కృపను అనుగ్రహించుగాక..

-పి.వాణిపుష్ప

# చలిలో భిన్న రుచుల కచోరీ



## ఖస్తా కచోరీ

**కావాల్సినవి :** మైదా-రెండు కప్పులు, నెయ్యి-రెండు పెద్ద చెంచాలు. నూనె-పెద్ద చెంచా, ఉప్పు-తగినంత, నీళ్లు-సరిపడా ఫిల్లింగ్ కోసం : పెసరపప్పు-అరకప్పు, కారం -రెండు చెంచాలు, ఆమ్‌చూర్ పొడి, చాట్ మసాలా, ధనియాల పొడి-చెంచా చొప్పున, నల్లుప్పు-కొద్దిగా, నీళ్లు-తగినన్ని.

**తయారీ :** వెడల్పాటి గిన్నెలో మైదా, ఉప్పు, నెయ్యి, నూనె వేసి కలపాలి. కొన్ని కొన్ని నీళ్లు పోస్తూ చపాతీ పిండిలా కలపాలి. ఈ ముద్దను అరగంట పక్కన పెట్టాలి. గిన్నెలో పెసరపప్పు వేసి నీళ్లు పోసి రెండు గంటలు నానబెట్టాలి. ఆ తర్వాత నీళ్లు వంపేసి పప్పును బరకగా మిక్సీ పట్టుకోవాలి. పొయ్యి వెలిగించి పాన్ పెట్టి నెయ్యి వేయాలి. అది వేడయ్యాక పప్పు మిశ్రమాన్ని వేసి వేయించాలి. ఇందులో ఉప్పు, కారం, ధనియాల పొడి, నల్లుప్పు, చాట్ మసాలా, ఆమ్ చూర్ పొడి వేసి చిన్నమంటపై మరికాసేపు తడి అంతా ఇగిరి పోయే వరకు వేయిస్తూనే ఉండాలి. కాస్తంత నూనె చేరిస్తే అడుగు అంటదు. ఇలా తయారుచేసిన మిశ్రమాన్ని పక్కన పెట్టి చల్లార్చాలి. చిన్న చపాతీలా చేసి వాటి మధ్యలో పెసరపప్పు మిశ్రమాన్ని వేసి అన్ని వైపులా మూసేసి వడి తపి ్ర అదనపు పిండిని తీసేయాలి. ఇప్పుడు ఈ ముద్దను కాస్తంత వెడల్పుగా కచోరీలా చేసి కాగే నూనెలో వేసి చిన్నమంటపై రెండు వైపులా గోల్డెన్ బ్రౌన్ రంగు వచ్చేవరకు డీప్ ఫ్రై చేసుకోవాలి.

## అరటికాయ కచోరీ

**కావాల్సినవి :** అరటికాయలు- నాలుగు, మైదా- కప్పు, వాము-అరచెంచా, పచ్చిమిర్చి తురుము, జీలకర్ర ఆమ్‌చూర్ పొడి అర చెంచా చొప్పున, పసుపు-పావు చెంచా, కారం, ధనియాల పొడి-చెంచా చొప్పున, నెయ్యి - రెండు చెంచాలు, కొత్తిమీర తురుము- కొద్దిగా, ఉప్పు-తగినంత, నూనె-సరిపడా.



**తయారీ :** పొయ్యి వెలిగించి కుక్కర్ పెట్టి అందులో అరటి కాయలు వేసి, నీళ్లు పోసి మెత్తగా అలయ్యే వరకు ఉడికించాలి. వీటిని చల్లార్చి పొట్టు తీసి మెత్తగా మెద పాలి. దీంట్లో మైదా, వాము, పసుపు, కారం, దనియాల పొడి, ఉప్పు, ఆమ్‌చూర్ పొడి, నెయ్యి, పచ్చిమిర్చి కొత్తిమీర తురుము వేసి బాగా కలపాలి. ఇందులో కాసిన్ని నీళ్లు పోసూట్ట చపాతీ పిండిలా కలిపి పది నిమిషాలు పక్కన పెట్టుకోవాలి. ఈ ముద్దను చిన్న పూరీల్లా కాస్త మందంగా చేసుకోవాలి. వీటిని కాగే నూనెలో వేసి రెండు వైపులా బాగా వేయించాలి.

## బ్రెడ్ కచోరీ



**కావాల్సినవి :** బ్రెడ్ స్లైస్‌లు-నాలుగు, ఉడికించిన బఠాణాలు-అరకప్పు, కారం -అర చెంచా, ధనియాలపొడి, చాట్ మసాలా, ఆమ్‌చూర్ పొడి, జీలకర్ర పొడి-పావు చెంచా చొప్పున, ఉప్పు తగినంత, నూనె-సరిపడా.

**తయారీ :** బ్రెడ్ స్లైస్‌లను గుండ్రంగా కోసి పెట్టుకోవాలి. గిన్నెలో బఠాణీలు, కారం, ఆమ్‌చూర్ పొడి, చాట్ మసాలా, దనియాల పొడి, జీలకర్ర, కాస్తంత ఉప్పువేసి కలపాలి. స్లైస్‌ను నీటిలో ముంచి నీళ్లు పూర్తిగా బయటకు వచ్చేలా ఒత్తేయాలి. ఆ తర్వాత దీంట్లో బఠాణీల మిశ్రమం వేసి దానిపై మరో తడి బ్రెడ్‌ముక్క పెట్టి అంచులనూ మూసేయాలి. వీటిని కాగుతున్న నూనెలో వేసి రెండువైపులా ముదురు గోధుమ రంగు వచ్చేవరకు వేయించు కోవాలి.

## కీమా కచోరీ

**కావాల్సినవి :** మైదా-కప్పు, కీమా-200 గ్రా. జీలకర్ర, అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచా, కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి, చాట్ మసాలా-చెంచా చొప్పున, ఉప్పు-తగినంత, పసుపు-చిటికెడు, కొత్తిమీర-కొద్దిగా, నూనె- వేయించడానికి సరిపడా.

**తయారీ :** మైదాలో ఉప్పు, నూనె, నీళ్లు పోసి చపాతీ పిండిలా కలిపి అరగంట పక్కన పెట్టుకోవాలి. పొయ్యి వెలిగించి నూనె పోసి వేడయ్యాక జీలకర్ర అల్లంవెల్లుల్లి ముద్ద వేసి వేయించాలి. దీంట్లో కీమా, ఉప్పు, కారం, పసుపు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, చాట్ మసాలా, కొత్తిమీర తరుగు వేసి వేగనివ్వాలి. పిండి ఉండలను తీసుకుని కాస్త మందంగా పూరీల్లా వేసుకుని మధ్యలో కీమా మిశ్రమాన్ని పెట్టి లంచులు మూసేసి కచోరీల్లా చేసుకోవాలి. ఆపై వేడి నూనెలో వేసి బాగా వేయించాలి. వీటిని గ్రీన్ చట్నీతో తింటే చాలా బాగుంటాయి. ❑





## మలేసియా ఎయిర్‌లైన్స్‌పై దీపక్‌చాహర్ ఆగ్రహం

**ఢాకా:** టీమిండియా స్టార్‌పేసర్ దీపక్‌చాహర్‌కు చేదు అనుభవం ఎదురైంది. బంగ్లాతో మూడు వన్డేల సిరీస్‌కు ఎంపికైన దీపక్ చాహర్ మలేసియా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానంలో అక్కడకు చేరాడు. కానీ మలేసియా ఎయిర్‌లైన్స్‌సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా దీపక్‌చాహర్ లగేజి రాలేదు. ఆదివారం ఢాకా వేదికగా జరిగే తొలివన్డేలో బంగ్లాదేశ్‌తో టీమిండియా పోటీపడుతోంది. తన లగేజి ఇంకా రాకపోవడంతో మ్యాచ్ ఎలా ఆడాలని దీపక్ మలేసియా ఎయిర్‌లైన్స్‌ను నిలదీసాడు. విమానం దిగి 24 గంటలు గడిచినా ఇంతవరకూ లగేజి రాలేదని మండిపడ్డాడు. అత్యంత చెత్తసర్వీస్ అంటూ ట్విట్టర్ వేదికగా అసహనం వ్యక్తంచేసాడు. ముందు ఎలాంటి సమాచారంలేకుండా విమానంమార్చారు. బిజినెస్ క్లాస్‌లో ప్రయాణించినా తినడానికి ఫుడ్ ఇవ్వలేదు. గత 24 గంటలుగా నా లగేజి కోసం ఎదురుచూస్తున్నా. అసలు రేపు తొలివన్డే మ్యాచ్‌ను ఎలా ఆడాలి. అత్యంత చెత్తసర్వీస్ అని ఆగ్రహం వ్యక్తంచేస్తూ మలేసియా ఎయిర్‌లైన్స్‌కు ట్యాగ్‌చేసాడు. విమానసంస్థకూడా భారత పేసర్‌కు క్షమాపణలు చెప్పింది. మాప్రతినిధి మిమ్మల్ని స్వయంగా సంప్రదిస్తారని చెపుతూ మలేసియా ఎయిర్‌లైన్స్ క్షమాపణలు చెప్పింది. సంస్థ అంతర్గత విచారణచేపట్టింది. బాధ్యులపై చర్యలకు సిద్ధం అయింది. మలేసియా ఎయిర్‌లైన్స్‌లో ఇలాంటివి సర్వసాధారణమని ప్రజలు రోజూ ఇలాంటి బాధలు ఎదుర్కొంటారని నెటిజన్లు పోస్టులు వెల్లువెత్తాయి. సెలబ్రిటీలు ఫిర్యాదుచేస్తేనే సంస్థ స్పందిస్తుందని మండిపడ్డారు.

## ఫిఫా టోర్నీల్లో మొదటిసారి మహిళా రిఫరీలు

**దోహా:** ఫిఫా ప్రపంచకప్ పోటీల్లో తొలిసారి మహిళా రిఫరీలు పాల్గొన్న రికార్డు ఈసారి పోటీల్లో కనిపించింది. జర్మనీ, కోస్టారికా మ్యాచ్‌కు ముగ్గురు మహిళలు రిఫరీలుగా వ్యవహరించారు. పురుషులప్రపంచకప్‌మ్యాచ్‌లో ఇలా జరగడం ఇదే మొదటిసారి. స్టెఫానీ ఫ్రాపర్ట్(ఫ్రాన్స్) ఫీల్డ్ రిఫరీగాను, బ్రెజిల్‌కు చెందిన న్యూజాబ్యాక్, మెక్సికోనుంచి కరెనడియాజ్‌లు అసిస్టెంట్ రిఫరీలుగా పనిచేసారు. తర్వాత మ్యాచ్‌ల్లో రువాండానుంచి సలీమా ముకనసంగా, జపాన్‌నుంచి యోషిమి యామషిటాలు ఫీల్డ్ రిఫరీలుగా వ్యవహరించనున్నారు. 38ఏళ్ల స్టెఫానీ 2019లో లివర్‌పూల్ చెల్సీ జట్లమధ్య యూరోపియన్‌కప్ పురుషుల సూపర్‌కప్ ఫైనల్‌లో 2020లో ఛాంపియన్స్ లీగ్‌మ్యాచ్‌లో గత సీజన్‌లోఫ్రెంచ్‌కప్ ఫైనల్‌లోనూ రిఫరీగా వ్యవహరించింది.

# సిఎస్కే తదుపరి కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్!



**చెన్నై:** ఐపిఎల్ వచ్చేసీజన్లకుగాను చెన్నై సూపర్‌కింగ్స్ తదుపరి కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అవుతాడన్న అంచనాలున్నాయి. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈసీజన్‌లోనే రుతురాజ్ చెన్నై పగ్గాలుచేపట్టే ఛాన్స్ ఉంది. ప్రస్తుత కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ కెరీర్‌చివరిదశకు రావడంతో చెన్నై కొత్తసారథి ఎంపికపై కసరత్తులుచేస్తోంది. ఐపిఎల్ 2023సీజన్‌తో ధోనీ ఆటకు పూర్తిస్థాయి వీడ్కోలు పలుకుతాడని అంచనా. రెండేళ్ల క్రితమే అంతర్జాతీయ క్రికెట్‌కు దూరం అయిన ధోనీ కేవలం ఐపిఎల్ మాత్రమే ఆడుతున్నాడు. కరోనా కారణంగా గడచిన మూడుసీజన్లు సొంతమైదానాల్లో జరగలేదు. ధోనీ రిటైర్మెంట్ నిర్ణయం కూడా వాయిదా వేసాడు. ఐపిఎల్ 2022 సీజన్‌లోనే వీడ్కోలుపలికేందుకు యత్నించినా జట్టుకు సరైన సారథి లేకపోవడం సొంత అభిమానులమధ్య వీడ్కోలుపలకాలన్న ఆలోచనతో నిర్ణయాన్ని వెనక్కితీసుకున్నాడు. దోనీసూచనలతో రవీంద్రజడేజాకు గత ఐపిఎల్‌లో బాధ్యతలు అప్పగించిన చెన్నై మేనేజ్‌మెంట్ మూల్యం చెల్లించింది. ఆతని కెప్టెన్సీపై వేటువేసిన చెన్నై మళ్లీ ధోనీకే బాధ్యతలు అప్పగించింది. ధోనీ ఈ ఏడాదికిమించి ఆడలేనిపరిస్థితి ఉండటంతో ఆతని వారసుడిని ఎంపికచేసే పరిస్థితి వచ్చింది. ఐపిఎల్2021 సీజన్‌లో ఒంటిచేత్తో జట్టుకు టైటిల్ అందించిన రుతురాజ్ గైక్వాడ్‌ను సిఎస్‌కే తతుపరి కెప్టెన్‌గా ఎంపికచేయాలని భావిస్తోంది. 2021 ఐపిఎల్‌లో 635పరుగులతో ఆరెంజ్‌క్యాప్ అందుకున్న రుతురాజ్ ఐపిఎల్ 2022లోమాత్రం విఫలం అయ్యాడు. దేశవాళీ క్రికెట్‌లో ఆతడు నిలకడగా రాణించాడు. సయ్యద్‌ముస్తాక్ ఆలీట్రోఫీతోపాటు విజయ్ హజారే ట్రోఫీలోను దుమ్మురేపాడు. మహారాష్ట్ర క్రికెట్ జట్టును కెప్టెన్‌గా తొలిసారి ఫైనల్‌కు చేర్చాడు.
సౌరాష్ట్రతోజరిగిన టైటిల్‌ఫైట్‌లోనూ టీమ్ అంతా విఫలం అయినా ఒక్కడే సెంచరీతో జట్టుకు జీవంపోసాడు. ఐదు ఇన్నింగ్స్‌లో 660 పరుగులుచేసాడు. వాటిలో ఓడబుల్ సెంచరీకూడా ఉంది. అత్యధిక స్కోరు 220 నాటౌట్. తన బ్యాటింగ్‌తో మహారాష్ట్రను రుతురాజ్ ఒంటిచేత్తో ఫైనల్‌కు చేర్చాడు. అందువల్లనే సిఎస్కే కెప్టెన్సీకి రుతురాజ్‌పేరుపరిశీలనలో ఉంది. టీమ్ సిఇఓతోపాటు కోచ్‌లు కూడా రుతురాజ్‌పట్ల సుముఖంగా ఉన్నారు. ధోనీ గ్రీన్‌సిగ్నల్‌ఇస్తే ఇక కెప్టెన్సీ తదుపరికెప్టెన్‌ను ప్రకటిస్తారు. సిఎస్‌కే మాజీ బ్యాటర్ మైక్ హస్సీ కూడా అదే సరైనదన్నాడు.

## మ్యాచ్‌గెలిచినా టోర్నీనుంచి ఉరుగ్వే వెనక్కి!



**అల్‌వాక్రా:** ఫిఫా ప్రపంచకప్ టోర్నీలో రెండుసార్లు ఛాంపియన్ అయిన ఉరుగ్వేకు నిరాశకలిగింది. జట్టుకసిదీరా ఆడినా ఫలితం లేకపోయింది.గ్రూప్‌హెచ్‌లో జరిగిన చివరి లీగ్‌మ్యాచ్‌లో 2:0తో ఘనాను చిత్తుచేసింది. మరోవైపు ఇదేగ్రూప్‌లో పోర్చుగల్ దక్షిణకొరియా జట్లమధ్యపోరు ద్రాదిశగా సాగింది. కానీ ఇంజూరీ టైమ్‌లో గోల్‌కొట్టిన దక్షిణకొరియా 2:1తో పోర్చుగల్‌కు షాకిచ్చింది. దీనితో ఉరుగ్వేకు షాక్ ఇచ్చినట్లయింది. 2:0తో గెలిస్తే చాలనుకుంటే మరో గోల్ ఉరుగ్వే కొట్టాల్సి వచ్చింది. అప్పటికే మ్యాచ్ చివరిదశకు రావడంతో ఉరుగ్వే ఇంకో గోల్‌చేసేందుకు మరింత దూకుడుగా ఆడింది.
ఈక్రమంలో జట్టుకు కొన్ని గోల్స్ ఛాన్స్ వచ్చినా ప్రత్యర్థి కీపర్ లాఘవంగా అడ్డుకున్నాడు. చివరకు ఉరుగ్వే గెలిచినా గ్రూప్‌దశనుంచే వెనుదిరగడంతో జట్టు నిరాశకు లోనయింది. ఘనాతోమ్యాచ్‌లో ఉరుగ్వే ఆటగాడు డి అరస్కేటా 32 నిమిషాల్లో గోల్‌చేసి ఉరుగ్వేను గెలిపించాడు. 21వ నిమిషంలో ఘనాకు పెనాల్టీపాయింట్ లభించినా జట్టుకెప్టెన్ అయెవ్ సద్వినియోగంచేయలేకపోయాడు. ఐదునిమిషాల తర్వాత అస్కరేటా ఆరునిమిషాల వ్యవధిలో రెండు గోల్స్‌కొట్టి ఘనా కోలుకోలేకుండాచేసాడు.
ముందుగా కెప్టెన్ సువారెజ్ రీబౌండ్‌షాట్‌ను నెట్‌లోకి పంపిన అస్కరేటా కాసేపటికే సువారెజ్ పాస్‌తో మరోగోల్‌సాధించాడు. తన చివరివరల్డ్‌కప్‌లో జట్టు కనీసం నాకౌట్‌కు కూడాచేరకపోవడంతో ఉరుగ్వే స్టార్ ఆటగాడు సువారెజ్ కన్నీటిపర్యంతం అయ్యాడు. ఆరుపాయింట్లతోగ్రూప్‌హెచ్ టాపర్‌గా పోర్చుగల్ తదుపరి రౌండ్‌కు చేరింది. దక్షిణకొరియా ఉరుగ్వే చెరో నాలుగేసి పాయింట్లతో ఉన్నా ఎక్కువగోల్స్ చేసిన కొరియా జట్టు ఉరుగ్వేను వెనక్కి నెట్టి నాకౌట్‌లోకి చేరింది. ఉరుగ్వేతోపాటు ఘనా కూడా టోర్నీనుంచి నిష్క్రమించాయి.



## షమీ ఔట్, ఉమ్రాన్ ఇన్

### బంగ్లా వన్డేసిరీస్‌కు సిద్ధం అయిన టీమిండియా

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో ఆదివారంనుంచి మొదలవుతున్న సిరీస్‌కు ముందు టీమిండియాకు షాక్ తగిలింది. గాయం కారణంగా సీనియర్‌పేసర్ మహ్మద్‌షమీ సిరీస్‌కు దూరం అయ్యాడు షమీ బుజం గాయంతో ఇబ్బందిపడుతున్నట్లు బిసిసిఐ తెలిపింది. షమీ స్థానంలో భారతయువపేసర్ ఉమ్రాన్ మాలిక్‌కు జట్టులో ఛాన్స్ ఇచ్చినట్లు ట్వీట్ చేసారు. ఆస్ట్రేలియాలో జరిగిన టి20 ప్రపంచకప్ తర్వాత షమీ తిరిగి వచ్చాడు. ట్రైనింగ్‌లోనే చేతికి గాయం అయింది ఎన్‌సిఎలోఉన్న షమీ బంగ్లాదేశ్‌కు వెళ్లలేదు. షమీ గాయంపై క్లారిటీ రావాలి. షమీ వన్డేసిరీస్‌తోపాటు టెస్ట్‌సిరీస్‌కు కూడా దూరం అవుతాడని అంచనా. ఇప్పటికే బుమ్రా టీమ్‌లో లేడు. ఇపుడు షమీకూడా దూరం కావడం లోటుగా ఉంది. టీమిండియా బంగ్లాటూర్‌లో మూడు వన్డేలు రెండుటెస్టులు ఆడుతుంది. ఆదివారం తొలి వన్డే ఉదయం 12.30 గంటలకు ప్రారంభం అవుతుంది. టి20 ప్రపంచకప్ తర్వాత విశ్రాంతిలో ఉన్న కెప్టెన్ రోహిత్ వైస్‌కెప్టెన్ రాహుల్, కోహ్లీ తిరిగి టీమ్‌లోకి వచ్చారు. గాయపడిన షమీ స్థానంలో ఉమ్రాన్ మాలిక్‌ను జట్టులోకి ఎంపికచేసారు. న్యూజిలాండ్‌తో జరిగినవన్డే సిరీస్‌ద్వారా అరంగేట్రంచేసిన మాలిక్ ఆసిరీస్‌లో రెండు వన్డేలు ఆడి మూడు వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. తొలివన్డే ఆదివారం, రెండోవన్డే ఏడోతేదీ, మూడో వన్డే పదవ తేదీ జరుగుతాయి. మూడు వన్డేమ్యాచ్‌లు మధ్యాహ్నం 12.30 గంటలనుంచి ప్రారంభం అవుతాయి. 14నుంచి 18వరకూ ఛట్టోగ్రమ్ వేదికగా తొలిటెస్ట్, 22నుంచి 26వరకూ ఢాకా వేదికగా రెండోటెస్ట్ జరుగుతుంది. ఈ రెండూ కూడా ఉదయం 9.30 గంటలకు ప్రారంభం అవుతాయి. జట్టుపరంగా కెప్టెన్ రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్; శిఖర్‌ధావన్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, వికెట్‌కీపర్‌గా రిషబ్‌పంత్, ఇషాన్‌కిషన్ కీపర్‌గాను ఉంటారు. రాహుల్‌త్రిపాఠి, రజత్‌పాటిదార్, షాబాజ్ అహ్మద్, వాషింగ్టన్‌సుందర్, అక్షర్‌పటేల్, శార్దూల్‌ఠాకూర్, సిరాజ్, కుల్‌దీప్‌సేన్, దీపక్ చాహర్, ఉమ్రాన్ మాలిక్ లుంటారు.

## తటస్థవేదికకు తరలిస్తే పాక్ జట్టు పాల్గొనే ప్రశ్నేలేదు: రమీజ్ రజా




**కరాచి:** ఆసియాకప్‌ను పాకిస్థాన్‌లో కాకుండా తటస్థ వేదికకు బిసిసిఐ తన పలుకుబడితో మార్పిస్తే అక్కడకుసైతం పాక్‌జట్టు వెళ్లబోదని పాకిస్తాన్ క్రికెట్‌బోర్డు ఛైర్మన్ రమీజ్‌రజా స్పష్టంచేశాడు. అక్కడకూడా ఆసియాకప్‌టోర్నీని మేం బహిష్కరిస్తామని, పాక్‌లో కాకుండా ఎక్కడ జరిగినా మేం పాల్గొనబోమని తెలిపాడు. పాకిస్థాన్‌లోపరిస్థితులు మారిపోయాయని నిరూపించుకున్నాం. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్లు ఇక్కడ పర్యటించి వెళ్లాయి. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు పెట్టుకోడానికి రాజకీయాలు అడ్డుగా ఉన్నాయని తెలుసన్నాడు. పాకిస్థాన్ బెదిరింపులకు భయపడేదిలేదని బిసిసిఐ స్పష్టంచేస్తోంది. పాకిస్థాన్ వన్డేప్రపంచకప్ ఆడకపోతే తమకు వచ్చే నష్టం ఏమీలేదని, తాము పాకిస్థాన్‌కు మాత్రం వెళ్లేదిలేదని వెల్లడించింది. అసలు పాకిస్థాన్‌లో ఆసియాకప్ జరగదని, తటస్థ వేదికగా ఈ టోర్నీ జరుగుతుందని బిసిసిఐ కార్యదర్శి జైషా అన్నాడు.

# వాణిజ్యం

## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, డిసెంబరు 3:** బులియన్ మార్కెట్ శనివారం కళకళలాడుతోంది. మొన్నటివరకు స్థిరంగా ఉన్న పసిడి ధర మళ్లీ బౌన్స్‌బ్యాక్ అయింది. మల్టీ కమోడిటీ ఎక్ఛేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్ల బంగారం ధర 200 రూపాయలు, 24 క్యారెట్ల ధర రూ.220 మేర పెరిగింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.50,160గా నమోదవగా, 24 క్యారెట్ల ధర 10గ్రాముల ధర 54,720 రూపాయలకు చేరింది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.49,450, 24 క్యారెట్లు రూ.53,950, ఢిల్లీలో 22 క్యారెట్లు రూ.49,600, 24 క్యారెట్లు రూ.54,100లుగా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22 క్యారెట్లు రూ.49,450, 24 క్యారెట్లు రూ.53,950, బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.49,500, 24 క్యారెట్ల ధర రూ.54వేలు, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.49,450, 24 క్యారెట్ల ధర రూ.53,950గా నమోదైంది. తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.49,450, 24 క్యారెట్ల ధర రూ.53,950గా ఉంది. పుణెలో 22 క్యారెట్ల ధర రూ.49,450, 24క్యారెట్ల ధర రూ.53,950 మేర పలుకుతోంది. వడోదరలో 22 క్యారెట్ల ధర రూ.49,500, 24 క్యారెట్ల ధర రూ.54వేలు, అహ్మదాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.49,500, 24 క్యారెట్లు రూ.54వేలుగా ఉంటోంది. జైపూర్‌లో 22 క్యారెట్ల ధర రూ.49,600, 24 క్యారెట్ల ధర రూ.54,100గా పలుకుతోంది. లక్నోలో 22 క్యారెట్ల ధర రూ.49,600, 24 క్యారెట్ల ధర రూ.54,100, కోయంబత్తూరులో 22 క్యారెట్ల ధర రూ.50,160, 24 క్యారెట్ల ధర రూ.54,720గా ఉంది. మధురైలో 22 క్యారెట్ల ధర రూ.50,160, 24క్యారెట్లధర రూ.54,720గా నమోదైంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.49,450, 24 క్యారెట్ల ధర రూ.53,950 మేర నమోదైంది. పాట్నాలో 22 క్యారెట్ల ధర రూ.49,480, 24 క్యారెట్ల ధర రూ.53,980, నాగ్‌పూర్‌లో 22 క్యారెట్ల ధర రూ.49,450, 24 క్యారెట్ల ధర రూ.53,950 మేర నమోదయ్యాయి. భువనేశ్వర్‌లో 22 క్యారెట్ల ధర రూ.49,450, 24 క్యారెట్ల ధర రూ.53,950, మంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.49,500, 24 క్యారెట్ల ధర రూ.54వేలు, విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర రూ.49,450, 24 క్యారెట్ల ధర రూ.53,950నమోదయ్యాయి.



## షేర్‌చాట్ ఉద్యోగులకు షాక్

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ప్రపంచంలోని ఇతర దేశాల కంటే భారత దేశంలో ఆర్థికవృద్ధి మెరుగ్గా ఉందని చాలా మంది చెబుతున్నప్పటికీ, భారతదేశంలోని అనేక ప్రముఖ కంపెనీలు ఒకదాని తర్వాత ఒకటి తమ ఉద్యోగాలను తొలగిస్తున్నాయి. తాజాగా దేశంలోని సోషల్ నెట్‌వర్కింగ్ విభాగంలో ప్రముఖ సంస్థ షేర్‌చాట్ కొంత మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. గూగుల్, టీమ్‌సెక్ మద్దతు గల మొహల్లా టెక్ ప్రైవేట్ లిమిటెడ్‌డాట్ షేర్‌చాట్ మాతృ సంస్థ వ్యాపారాన్ని పునర్వ్యవస్థీకరించడానికి చాలా ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. ఈ ప్రకటన షేర్‌చాట్ మరియు దాని అనుబంధ బ్రాండ్‌ల మొత్తం ఉద్యోగులను దిగ్భ్రాంతికి గురి చేసింది. తన ఫాంటసీ గేమింగ్ ప్లాట్‌ఫారమ్ జీట్11ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. తద్వారా దాని 5శాతం మంది ఉద్యోగులను తొలగించింది. దీంతో దాదాపు 100 మంది ఉద్యోగులు ఉద్వాసనకు గురవుతారని, ఎక్కువగా నాన్ టెక్ ఉద్యోగులు, 11వ డివిజన్‌లోని టెక్ ఉద్యోగులందరినీ సర్చాద్, మోజ్ డివిజన్ల పరిధిలోకి చేర్చుతున్నట్లు జీత్ ప్రకటించారు. ఈ రిట్రెంచ్‌మెంట్ ద్వారా మొత్తం శ్రామిక శక్తిలో 5శాతం కంటే తక్కువ మంది మాత్రమే రిట్రెంచ్ చేయబడతారు. ఈ తొలగింపుతో, మొహల్లా టెక్ తన నిరంతర వృద్ధి మార్గంలో వేగంగా, మరింత దృఢంగా కదలగలదని పేర్కొంది. ప్రస్తుతం షేర్‌చాట్‌లో 2,200 మంది పని చేస్తున్నారు. షేర్‌చాట్‌ను 2015లో ఫరీద్ అహ్సాన్, అంకుష్ సచ్‌దేవా, భాను ప్రతాప్ సింగ్ స్థాపించారు. ప్రముఖ ఫాంటసీ గేమింగ్ ప్లాట్‌ఫారమ్ డ్రీమ్11ని తీసుకోవడానికి సంస్థ ఫిబ్రవరి 2020లో జీట్11ని ప్రారంభించింది. ఇందులో క్రికెట్, ఫుట్‌బాల్ మ్యాచ్‌లపై బెట్ కట్టొచ్చు.



## ఓయో ఉద్యోగులకు ఉద్వాసన



**బెంగళూరు, నవంబరు 3:** దేశీయ కంపెనీ జియో కీలక నిర్ణయం తీసుకుంది. టెక్నాలజీ టీమ్‌లలో 600 ఎగ్జిక్యూటివ్‌లను తొలగించనున్నట్లు పేర్కొంది. అలాగే సేల్స్ విభాగంలో 250 మంది ఎగ్జిక్యూటివ్‌లను నియమిస్తున్నట్లు కంపెనీ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఓయోలో ప్రధానంగా 3700 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వ్యాపార నిర్వహణ ఖర్చులను తగ్గించడానికి 10శాతం ఉద్యోగాలు తగ్గించాలని కంపెనీ చూస్తోంది. దానిలో భాగంగా కంపెనీ ఇంజినీరింగ్, కార్పొరేట్ విభాగంలో టీమ్‌లను తగ్గిస్తోంది. అదే సమయంలో ప్రత్యేకంగా, వినియోగ దారులకు మెరుగైన సేవలు అందించడానికి దాని మేనేజ్‌మెంట్ టీమ్‌లలో 250 మందిని కొత్తగా చేర్చుకోనుంది. గత రెండేళ్లలో ఓయో ఇలా ఉద్యోగులను తొలగించడం ఇది రెండోసారి. 2020 డిసెంబర్‌లో కంపెనీ 300 మంది ఉద్యోగులను తొలగించింది. యాప్ గేమింగ్, సోషల్ కంటెంట్ క్యూరేషన్ వంటి విభాగం కూడా టెక్నికల్ సిబ్బందిని తగ్గించనుంది. ఉద్యోగం నుంచి తొలగించిన వారికి ఇతర ప్రయోజనాలతో పాటు కొత్త ఉద్యోగం పొందడానికి సహాయం చేస్తామని ఓయో వ్యవస్థాపకుడు, గ్రూప్ సిఇఒ రితేష్ అగర్వాల్ అన్నారు. కంపెనీ ప్రస్తుతం ఐపిఒకు వెళ్లడానికి సిద్ధంగా ఉంది. ఓయో ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-సెప్టెంబర్ కాలంలో 63 కోట్ల రూపాయల నిర్వహణ లాభం ఆర్జించింది.

## యుపిఐ లావాదేవీల పరిమితి గడువు పెంపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** థర్డ్ పార్టీ యాప్ (టిపిఎ) ప్రొవైడర్లు అందించే యుపిఐ లావాదేవీలపై 30 శాతం పరిమితి గడువును పొడిగిస్తూ ఎన్‌పిసిఐ నిర్ణయం తీసుకుంది. జనవరి 1 నుంచి యుపిఐలో



మొత్తం లావాదేవీల పరిమాణం 30శాతం కంటే ఎక్కువ చేసేందుకు అనుమతించబడవని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 2020, జనవరిలో తెలిపింది. తాజాగా ప్రస్తుత వినియోగం, భవిష్యత్తులో యుపిఐ వృద్ధి, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని, వాల్యూమ్ పరిమితిని రెండేళ్ల పాటు పొడిగిస్తున్నట్లు ఎన్‌పిసిఐ ఓ ప్రకటనలో తెలిపింది. డిజిటల్ చెల్లింపుల లావాదేవీల వాటాను 2024, డిసెంబరు 31 వరకు పొడిగించబడింది. ఈ విధానం వల్ల ఫోన్‌పే, గూగుల్ పేతో సహా ఇతర ప్లాట్‌ఫాంలపై ఎక్కువ ప్రభావం ఉండనుంది. ఎన్‌పిసిఐ కొనుగోళ్లు చేస్తున్నప్పుడు సహచరుల మధ్య లేదా వ్యాపారుల వద్ద నిజ-సమయ చెల్లింపుల కోసం ఉపయోగించే యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ)ని అమలు చేస్తుంది. నవంబరు 2020లో, ఎన్‌పిసిఐ మొత్తం యుపిఐ లావాదేవీల వాల్యూమ్‌లలో 30శాతం మాత్రమే హ్యాండిల్ చేయడానికి ఒకే థర్డ్ పార్టీ యాప్‌ని పరిమితం చేయాలని ప్రకటించింది. జనవరి 1, 2021 నుంచి టోపీ అమల్లోకి రావాల్సి ఉంది. అయితే పరిమితిని మించి ఉన్న టిపిఎపిలకు దశలవారీగా నిబంధనలను పాటించడానికి రెండేళ్ల వ్యవధి ఇవ్వబడింది. కొత్త వినియోగదారులను జోడించడానికి మరియు వారికి చెల్లింపులను ప్రాసెస్ చేయడానికి టిపిఎపిలు సాధారణంగా బ్యాక్ ఎండ్‌లో ఉన్న బ్యాంకులతో టై-అప్ చేస్తాయి. అలా ఒక్కొక్క సంస్థ వాల్యూమ్ క్యాప్‌ను 30 శాతానికి పరిమితం చేయడానికి 2023 డిసెంబర్ 31 నాటి గడువును అమలు చేయాలని ఎన్‌పిసిఐ రిజర్వ్ బ్యాంకుకు ప్రతిపాదించాలని యోచిస్తున్నట్లు గత నెలలో నివేదించబడింది. ప్రస్తుతానికి వాల్యూమ్ క్యాప్ లేదని గమనించాలి. ఇది మొత్తం మార్కెట్ షేర్‌లో దాదాపు 80శాతం వాటాను గూగుల్ పే, ఫోన్ పేలు మాత్రమే కలిగి ఉంది.

## కాలర్ ఐడెంటిటీపై ట్రాయ్ విస్తృత కసరత్తు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:** మోసపూరిత, వేధింపు కాల్స్‌కు అడ్డుకట్ట వేసే దిశగా తల పెట్టిన కాలర్ ఐడెంటిటీ (సిఎన్‌పి) అంశంపై టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ చర్చాపత్రాన్ని రూపొందించింది. దీనిపై ప్రజలు డిసెంబర్ 27లోగా తమ అభిప్రాయాలు తెలపాలి. కౌంటర్ కామెంట్ల దాఖలుకు 2023 జనవరి 10 ఆఖరు తేదీ. సిఎన్‌పి అమల్లోకి వస్తే కాల్ చేసే వారి పేరు మొబైల్ ఫోన్లలో డిస్‌ప్లే అవుతుంది. తద్వారా గుర్తు తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్‌ను స్వీకరించాలా వద్దా అనే విషయంలో తగు నిర్ణయం తీసుకునేందుకు ఉపయోగపడనుంది. ప్రస్తుతం ట్రూకాలర్, భారత్ కాలర్ ఐడి అండ్ యాంటీ స్పామ్ వంటి యాప్‌లు ఈ తరహా సర్వీసులు అందిస్తున్నాయి. అయితే ఈ యాప్‌లలోని సమాచార విశ్వసనీయతపై సందేహాలు నెలకొన్నాయి. ప్రతి టెలిఫోన్ యూజరు పేరు ధృవీకరించే డేటాబేస్ టెలికం సంస్థలకు అందుబాటులో ఉంటే కచ్చితత్వాన్ని పాటించేందుకు అవకాశం ఉంటుంది. దీనిపైనే సంబంధిత వర్గాల అభిప్రాయాలను సేకరించేందుకు ట్రాయ్ చర్చాపత్రాన్ని రూపొందించింది.



## శాంసంగ్ ఉత్పత్తులకు ఇకపై 20యేళ్ల వారంటీ

**ముంబై, డిసెంబరు 3:** ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ శాంసంగ్‌కు ప్రపంచవ్యాప్తంగా భారీ మార్కెట్ ఉన్న విషయం విదితమే. సౌత్ కొరియాకు చెందిన ఈ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా మంచి బ్రాండింగ్‌ను సంపాదించుకుంది. స్మార్ట్‌ఫోన్‌లు మొదలు ఫ్రిడ్జ్‌లు, వాషింగ్ మిషీన్ల వరకు అన్ని రకాల ప్రొడక్ట్స్‌కు శాంసంగ్ పెట్టింది పేరు. ఇదిలా ఉంటే తాజాగా శాంసంగ్ కస్టమర్లను పెంచుకునే పనిలో పడింది. ఇందులో భాగంగానే తాజాగా ఒక సంచలన నిర్ణయాన్ని తీసుకుంది. అమ్మకాలు మరింత పెంచుకునే క్రమంలోనే వారంటీ కాలాన్ని పొడగిస్తూ నిర్ణయం తీసుకుంది. సాధారణంగా ఎలక్ట్రానిక్ వస్తువులపై 5 నుంచి 10 యేళ్ల వారంటీని అందిస్తారు. అయితే శాంసంగ్ వారంటీని ఏకంగా 20 యేళ్లకు పెంచింది. వాషింగ్ మెషీన్లలో ఉపయోగించే డిజిటల్ ఇన్వర్టర్ మోటారు, రిఫ్రిజిరేటర్లలో ఉపయోగించే డిజిటల్ ఇన్వర్టర్ కంప్రెసర్‌పై 20 సంవత్సరాల వారంటీని అందించ నున్నట్లు శాంసంగ్ తెలిపింది. తమ ఉత్పత్తులపై వినియోగదారుల్లో నమ్మకాన్ని పెంచడానికి, అలాగే పెరిగిపోతున్న ఇ-వ్యర్థాలను తగ్గించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పుకొచ్చారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.